# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి ...

మంగళవారం | 26 ఆగస్టు 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 306

పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం తదియ మ.12.36 వరకు, హస్త తె.5.46 వరకు వర్జ్యం మ.1.00 నుంచి 2.45 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.07 వరకు తిరిగి రా. 10.58 నుంచి 11.43 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- 329 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్, 97 పాయింట్లు లాభపడిన నిఫ్టీ
- 2.37 శాతం మేర భారీగా ఎగబాకిన నిఫ్టీ ఐటీ ఇండెక్స్
- డాలర్‌తో పోలిస్తే 87.58 వద్దకు పడిపోయిన రూపాయి విలువ

5లో

## పాకిస్థాన్-బంగ్లాదేశ్‌ల మధ్య ఆరు ఒప్పందాలు



- 13 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌లో పాక్ విదేశాంగ మంత్రి పర్యటన
- వాణిజ్య సహకారం కోసం ఉమ్మడి కార్యాచరణ బృందం ఏర్పాటు
- దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులకు వీసా రహిత ప్రయాణం

6లో

## ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే

- జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా విపక్షాలు మార్చేస్తాయి
- రాహుల్‌జీ ఆనాటి నైతికత ఏమైంది?
- మన్మోహన్ సర్కారు ఆర్డినెన్స్‌ను 2013లో ఎందుకు చింపారు?
- సొహ్రాబుద్దీన్ ఫేక్ ఎన్‌కౌంటర్ కేసులో నేనూ రాజీనామా చేసా
- రాజ్యాంగ సవరణపై విపక్షాలకు అమిత్ షా కౌంటర్



6లో

ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఏఎన్ఐకి అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా అంశంపైనా స్పందించారు.

# 2050 నాటికి బ్లూ పసిఫిక్ ఖండం

- మిషన్ లైఫ్ కోసం ఫిజి ప్రధాని రబుకాతో ప్రధాని మోడీ చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాలపై చర్చ
- ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారింపు
- ఫిజి ప్రధాని వెంట ఆరోగ్య మరియు వైద్య సేవల మంత్రి ఆంటోనియో లాలబాలు
- ఫిజి రిపబ్లిక్ ప్రభుత్వ సీనియర్ అధికారుల బృందంతో భారత అధికారులు చర్చలు



6లో

ప్రధానమంత్రి సోమవారం ఫిజి ప్రధాని సితివేని లిగమమడ రబుకాతో విస్తృాఎత చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై దృాఎష్టి సారించారు దక్షిణ పసిఫిక్ దేశ ప్రధానమంత్రిగా రబుకాకు ఇది తొలి పర్యటన. మోదీ ఆహ్వానం మేరకు, ఫిజి రిపబ్లిక్ ప్రధాన మంత్రి శ్రీ సితివేని రబుక 2025 ఆగస్టు 24 నుండి 26 వరకు భారత గణతంత్రానికి అధికారిక పర్యటన చేశారు. ప్రస్తుత హోదాలో తొలిసారి భారతదేశానికి వచ్చిన ప్రధాన మంత్రి రబుక న్యూఢిల్లీని సందర్శించారు.

## ఎక్కడ తక్కువ రేట్ ఉంటే అక్కడే కొంటాం'

చమురు కొనుగోళ్లు - భారత్ కీలక వ్యాఖ్యలు! - ట్రంప్ నిర్ణయం అసమంజసం, అన్యాయం, అహేతుకం

6లో

## నేడు పీఎంఓలో కీలక భేటీ

ట్రంప్ 50శాతం టారిఫ్‌లపై చర్చకు అవకాశం

## అమెరికాలో లాబీయింగ్‌కు భారత్ ముమ్మర యత్నాలు..!

6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## మహిళల సహకారంతో స్త్రీ శక్తి గ్రాండ్ సక్సెస్

- ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్
- స్త్రీ శక్తి బస్సులకు రెండు వైపులా బోర్డులు పెట్టండి
- ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు



2లో

మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు.

## రాష్ట్రంలో ఎరువుల కొరత ఉండదు



- రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు హామీ
- ఖరీఫ్‌లో 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అంచనా
- ప్రస్తుతం 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం
- ప్రస్తుతం అందుబాటులో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు

## 4.42 కోట్ల స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ


- 1 నుంచి 15 వరకు రేషన్ పొందవచ్చు
- ఏపీలో పండుగ వాతావరణ
- చౌక దుకాణం తనిఖీ
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల



2లో

రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ , సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ లతో కలసి పెనమలూరు నియోజకవర్గం లోని పోరంకి బిజేఆర్ నగర్ లో లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు.

## అంతా ఇంతే!




భూ లోకంలో ఆ నేరాలు ఘోరాలు చూస్తుంటే భయమైతుంది స్వామీ...

## సూపర్ సిక్స్ పట్ల ప్రజల్లో సంతృప్తి




2లో

- అభివృద్ధి - సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం
- రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీలో మంత్రి నిమ్మల రామానాయుడు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృాఎప్తి, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర జల వనరుల అభివృాఎద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.

## ఇక అక్రమార్కులకు చెక్

- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం



7లో

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ నందు జిల్లా స్థాయిలో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## వర్తక, వాణిజ్య కేంద్రంగా రామచంద్రపురం

### చాంబర్ నూతన భవనం ప్రారంభ సభలో మంత్రి సుభాష్



3లో

రామచంద్రపురం నియోజవర్గాన్ని వర్తక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహాలక్ష్మి నగర్లో సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ది రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన నిర్మాణాన్ని మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావు లు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో 27 యూనియన్లు పనిచేస్తున్నాయన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తోంది

- గత ప్రభుత్వం తుడా టవర్స్‌ని గాలికి వొదిలేసింది
- ప్రజావసరాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు
- అస్తవ్యస్త పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారు
- ఎన్జీటీ ,సుప్రీం కోర్టు అక్షింతలు వేసినా గత ప్రభుత్వంలో చలనం రాలేదు
- పురపాలక శాఖ మంత్రి నారాయణ



2లో

# మహిళల సహకారంతో స్త్రీ శక్తి గ్రాండ్ సక్సెస్

**● ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్ ● స్త్రీ శక్తి బస్సులకు రెండు వైపులా బోర్డులు పెట్టండి ● ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



అమరావతి, ఆగస్టు 25: మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురువుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు. గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని.. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సందర్భంగా సీట్ల కోసం ఇబ్బందులు.. గందరగోళం వంటి సంఘటనలు తలెత్తడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా.. ఉచిత బస్సు వెసులుబాటును మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని... అవసరమైన మేరకే ప్రయాణాలు చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేస్తారు. ప్రభుత్వం అందించే పథకాలను అందివుచ్చుకుని అభివృద్ధి చెందుతారు. అందుకే తాను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటి నుంచి మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తా. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పిస్తే.. ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం. ఒకప్పుడు బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చాం. దీని వల్ల బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుంది. అని సీఎం చెప్పారు. సహకరిస్తోన్న మహిళలకు ధన్యవాదాలు స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు చాలా చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అవసరం ఉంటేనే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అనవసర ప్రయాణాలు పెట్టుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా సరే.. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి... వారికి చేయూత అందివ్వడానికే స్త్రీ శక్తి పథకం ప్రారంభిస్తున్నామని మహిళలకు చెప్పాను. ఆ మేరకు మహిళలు కూడా సహకరిస్తున్నారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని... దానికి అనుగుణంగా వ్యవహరిస్తున్న మహిళలకు ధన్యవాదాలు. ఇప్పటి వరకు సహకరించిన విధంగానే మహిళలు భవిష్యత్తులోనూ సహకరించాలని కోరుతున్నాను. ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులు సహకరించాలి. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం లభిస్తే.. మరింత ఉత్సాహంగా పని చేస్తాం. మరింత మేలు ప్రజలకు, మహిళలకు చేకూర్చగలం. అని చంద్రబాబు వివరించారు. బోర్డులు పెట్టండి... లైవ్ ట్రాకింగ్ అమల్లోకి తీసుకురండి... స్త్రీ శక్తి పథకం కింద నడిపే బస్సులకు వెనుకా... ముందు భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తంగా 8,458 స్త్రీ శక్తి బస్సులకు బోర్డులు పెట్టాలని చెప్పారు. సీట్లకోసం పోటీ పడితే.. ఆర్టీసీ సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బందికి ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తలేదని ఆర్టీసీ ఎండీ తెలిపారు. మహిళా ప్రయాణికుల సంఖ్య ఎంత మేరకు పెరిగిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. పథకం ప్రారంభానికి ముందు 40 శాతం మహిళలు ప్రయాణిస్తే.. 60 శాతం మంది పురుషులు ప్రయాణించే వారని.. ఇప్పుడు 65 శాతం మేర మహిళలు ప్రయాణిస్తుంటే.. 35 శాతం మేర పురుషులు ప్రయాణిస్తున్నారని అధికారులు వివరించారు. అలాగే స్త్రీ బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి తెస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రెండు, మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని... ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని అధికారులు చెప్పారు. బస్సుల వేళలు తెలుసుకుని.. ఆ మేరకు తమ ప్రయాణ సమయాలను మహిళలు ఫిక్స్ చేసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్ష సందర్భంగా ఆర్టిక్యులేటెడ్ ఈ – బస్సులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ తరహా బస్సులు ప్రస్తుతమున్న సాధారణ బస్సులకు... మెట్రో రైలుకు మధ్య మిడిల్ లెవెల్ ట్రాన్స్ పోర్టు వ్యవస్థగా ఉంటాయని అధికారులు వివరించారు.

# ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ విద్యార్థులు

**● ఐఐటీ, నిట్, నీట్‌లో రాష్ట్రం నుంచి 55 మంది ఎంపిక ● సీఎం చంద్రబాబును కలిసి సంతోషాన్ని పంచుకున్న విద్యార్థులు ● వచ్చే ఏడాది నాలుగు రెట్ల ఫలితాలు రావాలని సీఎం ఆకాంక్ష ● సీట్లు పొందిన ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా రూ.లక్ష**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివి ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్‌లో విజయం సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సంతోషాన్ని ముఖ్యమంత్రితో పంచుకు న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ముఖ్య మంత్రి... మరింతగా కష్టపడి ఉన్నత చదువుల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దు కోవడంతో పాటు... రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ప్రోత్సహించండి... స్ఫూర్తినింపండి :** విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు రూపుదిద్దుకోవాలి. రాష్ట్రంలోని విద్యార్థుల్లో ప్రతిభకు కొద వలేదు. వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా ఉంది. ఇందుకు 55 మంది విద్యార్థులే నిదర్శనం. సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాదికి నాలుగు రెట్లు పెరగాలి. ఇప్పుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు తాము చదువుకున్న పూర్వ విద్యాసంస్థకు వెళ్లి అక్కడ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి. అని ముఖ్యమంత్రి విద్యార్థులతో అన్నారు.

**356 మందికి శిక్షణ... 55 మంది ఎంపిక :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ–నీట్ సెంటర్లలో వీరంతా కోచింగ్ తీసుకుని ర్యాంకులు సాధించారు. ఈ సెంటర్లలో జేఈఈ మెయిన్ అండ్ అడ్వాన్స్‌లో 176 మంది శిక్షణ పొందగా 129 మంది క్వాలిఫై అయ్యారు. నీట్‌కు 180 మంది కోచింగ్ తీసుకోగా 143 మంది క్వాలిఫై అయ్యారు. చివరగా ఐఐటీలో 12 మంది, నిట్‌లో 30 మంది, నీట్ ఎంబీబీఎస్‌లో 13 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. మొత్తం 55 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థినులు ఉండటం విశేషం. వీరు కాకుండా బీడీఎస్‌లో మరో 14 మందికి సీట్లు వచ్చే అవకాశం ఉంది. జీఎఫ్‌టీఐ, సెంట్రల్ యూనివర్సిటీల్లో 19 మందికి సీట్లు లభిస్తాయి.

**ఈ ఏడాది కొత్తగా 7 కోచింగ్ సెంటర్లు :** ఈ ఏడాది కొత్తగా మరో 7 ఐఐటీ–నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే సెంటర్లతో 1,411 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశం చివరిలో ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు, ఒక్కో విద్యార్థికి రూ.లక్ష చొప్పున చెక్ స్వయంగా అందించి వారితో విడివిడిగా ఫోటోలు దిగారు. మొత్తం 55 మంది విద్యార్థులకు రూ.55 లక్షలు ఇచ్చారు. విద్యార్థులు అంతా పేదరికం నుంచి వచ్చి ఉత్తమ ప్రతిభ చూపడంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. భుజం తట్టి ఆల్ ది బెస్ట్ చెప్పారు. సమావేశం చివరిలో బోధనా సిబ్బంది, విద్యార్థులు ముఖ్యమంత్రితో గ్రూపు ఫోటో తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.



# 4.42 కోట్ల స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

**● కార్డుల్లో అన్ని వివరాలు ఉంటాయి ● 1 నుంచి 15 వరకు రేషన్ పొందవచ్చు ● ఏపీలో పండుగ వాతావరణ ● చౌక దుకాణం తనిఖీ ● పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ , సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ లతో కలసి పెనమలూరు నియోజకవర్గం లోని పోరంకి బిజెఆర్ నగర్ లో లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం పోరంకి డీలర్ సిహెచ్ దుర్గారాణి చౌక దుకాణాన్ని తనిఖీ చేసి అందులో ఉన్న స్టాకు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొనిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పౌర సదపరాల శాఖలో అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో కొత్తగా ఒక కోటి 46 లక్షల గృహాలకు గాను 4.42 కోట్ల స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ స్మార్ట్ రైస్ కార్డు వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా పారదర్శకంగా నిత్యవసర సరుకులు పొందడంతో పాటు కార్డులో ఉన్న క్యూఆర్ కోడ్ కు స్కాన్ చేస్తే మనం తీసుకున్న నిత్యవసర సరుకుల సమాచారం ఫోన్ లోకి వస్తుందన్నారు. ఏ సమయంలో ఏ సరుకులు తీసుకున్నారో తెలుస్తుందన్నారు. నూతన సంస్కరణల వలన చౌక దుకాణం డీలర్ నుండి ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిత్యవసర సరుకులు లబ్ధిదారులకు కావలసిన సమయంలో పొందే అవకాశం వచ్చిందన్నారు. కార్డులో ఇంటి చిరునామాలు, కుటుంబ వివరాలు చేర్పులు మార్పులు సహజంగా గ్రామ వార్డు సచివాలయాల లో దరఖాస్తు చేసుకుంటే అదే రోజు వారు అప్లోడ్ చేస్తారని ఇంటిగ్రేటెడ్ డేటా అప్రోచ్ ద్వారా డేటా అంతా జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్, రాష్ట్ర స్థాయిలో పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కమిషనర్ వద్ద పొందుపరచబడి సమాచార లోపం లేకుండా చేసుకోవచ్చున్నారు ఎవరికైనా ఏమైనా ఇబ్బంది ఉంటే కార్డు పైన ఉన్న 196 కాల్ సెంటర్ నంబర్ కు ఫోన్ చేసి చెప్పవచ్చున్నారు కృష్ణాజిల్లాలో 5,17,825 క్యూ ఆర్ కోడ్ ఉన్న స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు..అందులో పెనమలూరు నియోజకవర్గంలో దాదాపు 92 వేల స్మార్ట్ రైసు కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్డులను పౌరసరఫరాల శాఖ ఉద్యోగులతో పాటు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కూడా పంపిణీ చేస్తారన్నారు.ఈ కార్డు ఒక గుర్తింపు కార్డు లాగా కూడా పనిచేస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగ రీత్యా గాని చదువు రీత్యా గాని ఎక్కడికి వెళ్ళినా అక్కడ చౌక దుకాణాల నుండి నిత్యవసర సరుకులు పొందే సౌలభ్యం కల్పించామన్నారు. పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాత కార్డుకు అనుసంధానం చేస్తూ స్మార్ట్ బియ్యం కార్డులను గుర్తింపు కార్డుల రూపంలో మన రాష్ట్రంలో తొలిసారిగా ప్రవేశపెట్టి మరీ ముఖ్యంగా తన నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ మోహన్ బాబు, ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్ ,తహసిల్దారు గోపాలకృష్ణ, తాడిగడప మునిసిపల్ కమిషనర్ నజీర్, వీఆర్వో పవన్ తదితర అధికారులు, అనధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రిజర్వాయర్లకు జలకళ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సమర్ధ నీటి నిర్వహణ సత్ఫలితాలను ఇస్తోంది. నీటి నిర్వహణపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఇరిగేషన్ అధికారులకు ఇదే విషయంపై చంద్రబాబు దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రతీ వర్షపు చుక్కనూ ఒడిసి పట్టాలన్న లక్ష్యం మేరకు ఓవైపు రిజర్వాయర్లను నింపుతూనే మరోవైపు అన్ని నదీ బేసిన్ల ఆయకట్టుకు నీరిచ్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. దానికి అనుగుణంగా ఈసారి కృష్ణా, గోదావరి, వంశధార, పెన్నా నదీ బేసిన్లలో అన్ని రిజర్వాయర్లలోనూ కలిపి ప్రస్తుతం 80 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయి. కృష్ణా నదిపై ప్రధాన ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్, వులి చింతల ప్రాజెక్టులు గత నెలలోనే నిండాయి. పైనుంచి నిరంతర వరద ప్రవాహాలు కొనసాగుతుండడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు కిందికి పంపుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాజెక్టుల నుంచి గరిష్ట మొత్తంలో నీటిని వివిధ లిఫ్టుల ద్వారా, కాలువల ద్వారా ఇతర రిజర్వాయర్లకు, చెరువులకు, పంటలకు మళ్లిస్తున్నారు. ఈ ఏడాది జులై నెలలోనే కృష్ణాకు భారీ వరద రావడంతో పెద్ద ఎత్తున నీటినికి సీమ ప్రాంతానికి తరలించి ప్రాజెక్టులు నింపుతున్నారు. ప్రస్తుతం కృష్ణా డెల్టాలోని ఆయకట్టుకు ఈ ఏడాది జూన్ 1 తేదీ నుంచి ఇప్పటి వరకూ 52 టీఎంసీల నీటిని రైతులు వినియోగించుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సమర్ధ నీటి నిర్వహణతో గతంతో పోలిస్తే ఈసారి అదనంగా 12 టీఎంసీల వినియోగం జరిగింది. గోదావరి బేసిన్ లోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ద్వారా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలను యథాతథంగా దిగువకు సముద్రంలోకి వదులుతున్నారు. గోదావరి డెల్టాలోని పంటల సాగుకు సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ 70 టీఎంసీల మేర నీటిని ఆయకట్టుకు విడుదల చేశారు. పెన్నా బేసిన్లో వెలిగోడులో 15 టీఎంసీలు, సోమశిలలో 56 టీఎంసీలు, కండలేరులో 31 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వంశధార బేసిన్లోని గొట్టా బ్యారేజీ నుంచి ఈ సీజన్లో 8 టీఎంసీల నీటిని ఆయకట్టుకు అందించింది ప్రభుత్వం. మొత్తంగా చూస్తే ఆగస్టు 24 నాటికి ప్రధాన జలాశయాల్లో 650 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

**సమర్ధ నీటి నిర్వహణ– వినియోగం**

ఈ ఏడాది ఇప్పటి వరకు కృష్ణా, గోదావరి, వంశధార బేసిన్లలో కలిపి 309 టీఎంసీల నీటిని ఆయకట్టు అవసరాలకు వినియోగించారు. సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 70 టీఎంసీలు, ప్రకాశం బ్యారేజీ నుంచి 52 టీఎంసీలు, వంశధార నుంచి 8 టీఎంసీల మేర నీటిని కాలువలకు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు, హంద్రీ నీవా, నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా ఈ సీజన్లో ఇప్పటి వరకు 156 టీఎంసీల నీటి వినియోగం జరిగింది. ఈ ఏడాది హంద్రీ–నీవా ప్రధాన కాలువ ద్వారా మల్యాల ఎత్తిపోతల నుంచి రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో ఉన్న లక్షల ఎకరాల ఆయకట్టుకూ సాగునీరు అందిస్తున్నారు. హంద్రీనీవా కాలువల వెడల్పు చేయడంతో 738 కి.మీ ప్రయాణించి కృష్ణా జలాలు చిత్తూరు జిల్లా చివరి ప్రాంతాలకు చేరుతున్నాయి. కృష్ణా జలాలు ఇప్పటికే కుప్పం బ్రాంచ్ కెనాల్ కు చేరుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు సూచనలతో ఏడాది కాలంగా చేపట్టిన సమర్ధ నీటి నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ ద్వారా పంటలకు అవసరమైన సాగునీరు సకాలంలో ఇవ్వడంతో పాటు... రానున్న కాలానికి అవసరమైన విధంగా రిజర్వాయర్లను నీటితో నింపుతున్నారు.

**ఈ సీజన్ లోనే 1969 టీఎంసీలు సముద్రం పాలు**

ఇలా సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో వరద నీటిని సద్వినియోగం చేసుకుంటున్నా... వివిధ నదీ బేసిన్ల నుంచి పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్లింది. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహాలతో మన ప్రాజెక్టులు నిండగా మిగిలిన నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా బేసిన్ల నుంచి ఈ సీజన్లో జూన్ 1 తేదీ నుంచి ఇప్పటి వరకూ 1969 టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో కలిసింది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి గోదావరి నీరు ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకూ 1483 టీఎంసీల మేర సముద్రంలోకి వెళ్లింది. ప్రకాశం బ్యారేజి నుంచి డెల్టా అవసరాల వినియోగం తర్వాత సముద్రంలోకి ఈ సీజన్లోనే 468 టీఎంసీల నీరు వెళ్లింది. అలాగే వంశధార బేసిన్లో ఈ వర్షాకాల సీజన్లో ఇప్పటికే 18 టీఎంసీలకు పైగా సముద్రంలోకి వదిలారు. ప్రస్తుతం శ్రీశైలం నుంచి 4.38 లక్షలు, సాగర్ నుంచి 3.38 లక్షలు, వులిచింతల నుంచి 2.72 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి పంట కాలువలకు 18 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పైనుంచి వరద వస్తుండడంతో 3.42 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. ఎగువ రాష్ట్రా లనుంచి వరద వచ్చిన సమయంలో మన రిజర్వాయర్లు నింపుకున్నా...పెద్ద మొత్తంలో నీరు సముద్రంలోకి పోతోంది. నదుల అనుసంధానం ద్వారా వరద నీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ముందుగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసుకుని గరిష్ట నీటి వినియోగం సాధించడం, కొత్త ప్రాజెక్టులు చేపట్టడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

# రాష్ట్రంలో ఎరువుల కొరత ఉండదు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్రంలోని రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పంటలకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఖరీఫ్ 2025 సీజన్‌లో ఎరువుల అవసరం, సరఫరా, నిల్వలు, కేంద్రం రాష్ట్రం సమన్వయం, రైతులకు ఇచ్చిన హామీలపై మంత్రి అచ్చెన్నాయుడు విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఖరీఫ్ సీజన్‌కు 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరంగా అంచనా వేయబడి, ఇప్పటి వరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరాయని తెలిపారు. అందులో యూరియా, డీఏపీ , ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ ఎరువులు కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

**బఫర్ స్టాక్ ఏర్పాటు భవిష్యత్ ప్రణాళిక**

రైతులకు ఎరువుల కొరత రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ ఉంచిందని మంత్రి తెలిపారు. గోదావరి వరదల వల్ల కొన్ని ప్రాంతాల్లో రవాణా సమస్యలు తలెత్తినప్పటికీ, రైతులకు ఎరువులు సమయానికి అందేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇంకా 79,633 మెట్రిక్ టన్నులు డిపోలలో నిల్వగా ఉండగా, అవసరమైన ప్రాంతాలకు తరలింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**కేంద్రం ,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఎరువుల పంపిణీ పంపిణీ**

ఎరువుల సరఫరాలో కేంద్రంరాష్ట్రం సమన్వయంతో 50:50 నిష్పత్తిలో పంపిణీ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నుండి ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని, మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని వివరించారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజ్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఈ విధానం వల్ల ఎరువుల నిల్వలు, అవసరాలు, పంపిణీపై రియల్ టైమ్ సమాచారం అందుతుందని చెప్పారు. జిల్లా స్థాయి అధికారులు, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ సంయుక్తంగా సమన్వయం చేసుకుంటూ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

# సూపర్ సిక్స్ పట్ల ప్రజల్లో సంతృప్తి



ఏలూరు, సూర్య బ్యూరో : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లు తహసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అధికారం ఇస్తే అభివృద్ధి వైపు నడపాలని, విధ్వంసం వైపు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ప్రజలందరూ చూస్తూనే ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన సుమారు 15 లక్షల కోట్ల అప్పులను తీర్చే లక్ష్యంగా కృషి చేస్తూనే, అప్పులకు వడ్డీలను కూడా కడుతూ ఉండటంతో ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా మంచి పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. మెగా డీఎస్సీ పేరిట 16,350 టీచర్ల పోస్టులను భర్తీ చేసుకోవడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లలో తక్కువ రేటుకే అల్పాహారం, భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుచున్నదన్నరు. రైతాంగానికిగానికి సంవత్సరానికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రూ.7 వేలు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలు బాగా చదువుకుంటేనే కుటుంబం ఆర్థికంగా ఉన్నతంగా ఉంటుందనే ఆలోచన చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.13 వేలు తల్లికి వందనం పేరిట జమ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించకోవడం జరిగిందన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తోంది



తిరుమల, మేజర్ న్యూస్ : రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తోందని వురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు, సోమవారం తిరుపతి లోని తుడా, మునిసిపల్ అధికారుల సమావేశం ఆయన మాట్లాడుతూ...సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇప్పటికే 73 లక్షల టన్నుల చెత్త తొలగించాము,ఎపిలోని ఆరు కేంద్రాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తున్నాం,అక్టోబర్ 2వతేదీలోగా ఎపిలోని 85లక్షల టన్నుల చెత్తను శుభ్రం చేస్తామని,మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకుండా కేంద్రప్రభుత్వ పథకాలను అటకెక్కించారు,అరాచక పాలనతో పారిశ్రామికవేత్తలను గత ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేసారు. ,ఎపిలోని 123 మున్సిపాలిటీలలో ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నాం మని అమృత్ స్కీం ద్వారా రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని అందిస్తామని,నిధులు లేకపోయినా అన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని,ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని విశాఖ, గుంటూరు, తిరుపతిలలో పెండింగ్ లో ఉన్న టిడిఆర్ బాండ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను పరిష్కరిస్తున్నాము, తిరుపతిని మెగాసిటీగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని ఎల్ ఆర్ ఎస్ కి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శెట్టిపల్లి భూముల సమస్య త్వరలోనే పరిష్కరించనున్నామని అన్నారు. స్కావెంజర్స్ కాలని లో అత్యాధునమైన అపార్ట్మెంట్ నిర్మించేందుకు నివాసం ఉన్న ప్రజలు సహకరించాలని పిలువు. భవిష్యత్తులో నిబంధనల మేరకే భవన నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజన్ దూరదృష్టితో కూడినదని సీఎం అపార అనుభవంతో రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు రాబోతున్నాయి ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, మునిసిపల్ కమీషన్ మౌర్య, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణా రెడ్డి, శ్యాంసుందర్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.



పుస్తకం గొప్పతనం అందులో ఉండే విషయం మీద ఆధారపడదు. అది మనకు అందించే ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది.
బంకించంద్ర ఛటర్జీ



నిన్ను చూసి చప్పట్లు కొట్టే పదివేళ్ల కన్నా నీ కన్నీరు తుడిచే ఒక్కవేలు మిన్న.
కష్టసుఖాలకు సంసిద్ధంగా ఉన్నవారే స్వేచ్ఛగా జీవించగలరు.
చిత్తరంజన్ దాస్



దేవుడు మనకు విజయాలనందివ్వడు. విజయం సాధించడానికి కావలసిన శక్తిని మాత్రమే ఇస్తాడు.
అరవింద ఘోష్

# కుప్పంలో జల సంబరం

● చంద్రబాబుతోనే సాధ్యం ● ఏడాదిలోనే కుప్పానికి కృష్ణమ్మను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే ● ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ "కుప్పం నేలను తాకుతూ బిరబిరా కృష్ణమ్మ పరుగులు పెట్టగా.. పల్లెల్లో సంతోషాలు విరబూసాయని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్. మన్నవ మోహన కృష్ణ అన్నారు. సోమవారం ఆయన గుంటూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యువకులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు కృష్ణా జలాల్లో తడిసి ముద్దయ్యారు. నెర్రెలిచ్చిన భూములు నవ్వుతున్నాయి. అన్నదాతల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తమ ఊళ్లను పలకరిస్తూ పారుతున్న కృష్ణాజలాలను కాలువల వెంట రైతులు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఎక్కడ శ్రీశైలం ప్రాజెక్టు? ఎక్కడి కుప్పం? అక్కడి నుంచి ఇక్కడికి కృష్ణమ్మని రప్పించిన అపర భగీరథుడు కుప్పం ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబునాయుడు. ఎన్నో కొండల్ని తొలిచి.. ఎన్నో లోయల్ని పూడ్చి.. దారి ఏర్పరిస్తే.. అప్పుడు కానీ కృష్ణమ్మ కుప్పం నేలని తడపలేదు. దీంతో ఇన్నేళ్లకి ఏళ్లనాటి సీమ ప్రజల కల నెరవేరినట్లైంది. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా.. ప్రాజెక్ట్ విస్తరణ, లైనింగ్ పనుల్ని ఎన్డీఏ సర్కార్ 6 నెలల్లోనే పూర్తి చేసి.. ఇన్ఫ్లో, అవుట్ఫ్లో సామర్థ్యం పెంచింది. ప్రవాహ మార్గంలో సీమజిల్లాల సాగు, తాగునీటి అవసరాలని తీరుస్తూ కుప్పం వరకు కృష్ణమ్మను తెచ్చింది సర్కార్. దీంతో శ్రీశైలం నుంచి 600 కిలోమీటర్లు ప్రయాణించిన కృష్ణమ్మ.. శరవేగంగా ముందుకు దూకుతూ కుప్పం పంట కాలువల్లోకి ప్రవేశించింది. ఈ నీళ్ల కోసం సంవత్సరాలుగా ఎదురుచూసిన కుప్పం రైతులు.. ఎట్టకేలకి వాళ్ల ఆశ తీరడంతో.. కుప్పం నేల కృష్ణమ్మ జలాలతో తడవడంతో ఆనందంగా సంబరాలు చేసుకుంటున్నారు." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. . కుప్పం నియోజకవర్గ ప్రజలు తాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకూడదని హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణమ్మ జలాలను తీసుకొచ్చిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో జగన్.. సినిమా సెట్ వేసి కృష్ణా జలాలను కుప్పానికి ఇస్తున్నామని జగన్నాటకం ఆడారని గుర్తుచేశారు. ఇక ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కుప్పానికి కృష్ణమ్మను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. రానున్న రోజుల్లో స్వర్ణ కుప్పం చేయడం ఖాయమని స్పష్టం చేశారు. సోమవారానికంతా పరమసముద్రం చెరువుకు కృష్ణా జలాలు చేరాయని, త్వరలోనే నియోజకవర్గంలోని 240 చెరువులు నిండటం ఖాయమన్నారు. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు.. పరమసముద్రం చెరువు సమీపంలో జలహారతి ఇస్తారన్నారని అన్నారు. గంగమ్మను దివి నుంచి భూవికి రప్పించింది ఆ భగీరథుడైతే... కుప్పం రైతుల కరువు తీరేలా చేస్తున్న అపర భగీరథుడు కుప్పం ముద్దబిడ్డ నారా చంద్రబాబునాయుడు అని మోహనకృష్ణ పేర్కొన్నారు.

# కలెక్టరేట్ తరలిస్తే ఉద్యమం



ఏలూరు,సూర్య బ్యూరో: భీమవరం నుంచి పశ్చిమగోదావరి జిల్లా కేంద్రాన్ని, జిల్లా కలెక్టరేట్ తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారంపై శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 124 ప్రకారం గునుపూడిలో 20 ఎకరాల భూమిపై రూ.100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిందని, కానీ ఇప్పుడు కొత్త యత్నాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు ఉండి నియోజకవర్గం పెదఅమీరంలో కలెక్టరేట్ శంకుస్థాపనకు ముఖ్యమంత్రిని ఆహ్వానించారన్న వార్తలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఇరిగేషన్ భూమిలో కలెక్టరేట్ నిర్మాణం సుప్రీం కోర్టు తీర్పులకు విరుద్ధమని స్పష్టం చేశారు.భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మౌనం వీడి ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, అలాగే నరసాపురం ఎంపీ, కేంద్ర సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కూడా భీమవరం ప్రజలకు వివరణ .

# ప్రజారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలు

● భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం ● రతన్ టాటా ఇన్నోవేషన్‌తో కలిసి పనిచేసేందుకు రెడీ ● ఏఐ, మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్-స్టాన్ ఫోర్డ్ సహకారం ● అంతర్జాతీయ బయోడిజైన్ నిపుణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం ● వైద్యారోగ్య రంగంలో పరిశోధన, శిక్షణ, స్టార్టప్‌లు, ఇంక్యుబేషన్ లో సహకారం కోసం ఎంఒయూ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైద్యారోగ్య రంగంలో వినూత్న ఆవిష్కరణల కోసం భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో అంతర్భాగంగా ఈ రీసెర్చి ఇన్నోవేషన్ కార్యకలాపాలు ఉంటాయని ఆయన అన్నారు. ఏఐ, మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసియా-పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్, అమెరికాలోని ప్రతిష్టాత్మక స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సంయుక్త భాగస్వామ్యంలో దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆరోగ్య రంగంలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా భారత్ బయో డిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో, నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయడమే లక్ష్యంగా పని చేయనుంది. అంతర్జాతీయ, స్థానిక నైపుణ్యాలను సమన్వయం చేయటం ద్వారా ప్రజారోగ్య రంగంలో బ్రెయిన్ కార్యక్రమం గణనీయమైన మార్పులను తీసుకువచ్చే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్ కు చెందిన వేర్వేరు దేశాల వైద్య నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. ఈ ప్రాజెక్టు ద్వారా మెడికల్ టెక్నాలజీ రంగంలో కొత్త స్టార్టప్ లతో పాటు పరిశోధనలు, నిపుణులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తద్వారా ఏపీ నాలెడ్జి ఎకానమీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

**మెడ్ టెక్ ఆవిష్కరణలు- పరిశోధనలు :** ఆస్ట్రేలియా, అమెరికా, ఇజ్రాయెల్, జపాన్, సింగపూర్, తైవాన్, ఐర్లాండ్ తదితర దేశాలకు చెందిన వైద్య నిపుణులు ఆయా దేశాల్లో బయోడిజైన్ కార్యకలాపాలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏఐ,మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ కలపాల, స్టాన్ఫర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్ ప్రొఫెసర్ అనురాగ్ మైరల్, ఆసియా పసిఫిక్ బయోడిజైన్ సహాధ్యక్షుడు డాక్టర్ యోనా వైస్బచ్, బయోడిజైన్ ఆస్ట్రేలియా ఛైర్ ప్రొఫెసర్ కెవిన్ ఫ్లెగర్, టోక్యో బయోడిజైన్ ప్రతినిధి యూరియోన్ కొబయాషి, తైవాన్ బయోడిజైన్ నుంచి జేమ్స్ చియెన్-హియా ట్సెంగ్, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ మార్క్ చాంగ్, మిరాయ్ మెడికల్ సహ వ్యవస్థాపకుడు కొలిన్ ఫోర్డే తదితరులు ముఖ్యమంత్రికి తమ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను వివరరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ను వైద్యారోగ్య రంగంలో ఆవిష్కరణలకు, మెడ్టెక్ పరిశోధనలకు కేంద్రంగా అభివృద్ధి చేయాలనే రోడ్మ్యాప్ పై ముఖ్యమంత్రి చర్చించారు. వైద్యారోగ్య రంగంలో పరిశోధన, శిక్షణ, సాంకేతిక బదిలీ స్టార్టప్, ఇంక్యుబేషన్ తదితర రంగాల్లో సహకారం అందించే అంశంపై గ్లోబల్ నిపుణులు - ఏపీ ప్రభుత్వం మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ప్రత్యేకించి యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా ఎయిమ్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందంతో భారత్ బయోడిజైన్ - బయోడిజైన్ ఆస్ట్రేలియాలు ఉమ్మడిగా పనిచేయనున్నాయి. వైద్యారోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, విద్యార్థులకు ప్రత్యేక కోర్సులను నిర్వహించేలా ఈ ఒప్పందం సహకరించనుంది. భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ హెల్త్ టెక్నాలజీ, డిజిల్ హెల్త్ ఇన్నోవేషన్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యక్రమం ప్రధానంగా పనిచేయనుంది. ముందస్తు విశ్లేషణల ద్వారా వ్యాధుల సంక్రమణను నియంత్రించటం, ముందస్తుగా ఆరోగ్య భద్రతా కార్యక్రమాలు, తక్కువ వ్యయంతో ఆరోగ్య సేవల్ని ప్రజలకు అందించే అంశాలపై దృష్టి సారించనుంది. ఆదే సమయంలో అంతర్జాతీయ బయో డిజైన్ ఎకోసిస్టంలను - భారత్ లో ఉన్న భాగస్వాములను అనుసంధానించటంపైనా ఈ ఒప్పందం సహకరించనుంది. ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న ఉత్తమ విధానాల్ని ఏపీలో అమలు చేయటం, బయోడిజైన్ లో శిక్షణ, పరిశోధనా రంగాల్లో అంతర్జాతీయ సహకారం, ప్రజారోగ్య రంగంలో ఆవిష్కరణల్ని, స్టార్టప్ లను ప్రోత్సహించటం లాంటి అంశాలపై దృష్టి పెట్టనుంది. దీంతో పాటు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కూడా అందించేలా సమావేశంలో చర్చించారు. వీటితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆరోగ్య సేవలు అందించే అంశంతో పాటు చౌకగా మెడ్ టెక్ పరికరాలు, వైద్యారోగ్య రంగంలో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపైనా దృష్టి పెట్టనున్నారు.

**ప్రజారోగ్యంలో డీజినెర్వ్ సెంటర్ :** ప్రజారోగ్యంలో ఇప్పటికే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య సేవలు అందించేలా కార్యక్రమాన్ని చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. చిత్తూరు జిల్లా కుప్పంలో టాటా-గేట్స్ ఫౌండేషన్ లతో కలిసి డిజినెర్వ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ఏరియా ఆస్పత్రిని అనుసంధానించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా డిజినెర్వ్ సెంటర్ సేవలు విస్తరిస్తామని తెలిపారు. ఆధునిక వైద్య సేవలతో పాటు భారతీయ సంప్రదాయ వైద్య విధానాలైన యోగా, నేచురోపతిని కూడా ప్రజారోగ్యం కోసం అనుసంధానిస్తున్నామని తెలిపారు. విశాఖలోని ఏపీ మెడ్ టెక్ జోన్ కూడా ఆధునిక వైద్య పరికరాల తయారీలో కీలకంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

ప్రస్తుత ఒప్పందంతో వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మక ఆవిష్కరణలు సాధ్యం అవుతాయని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, వైద్యారోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ తదితరులు హాజరయ్యారు.

# వర్తక, వాణిజ్య కేంద్రంగా రామచంద్రపురం

## చాంబర్ నూతన భవనం ప్రారంభ సభలో మంత్రి సుభాష్



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : రామచంద్రపురం నియోజవర్గాన్ని వర్తక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహాలక్ష్మి నగర్లో సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ది రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన నిర్మాణాన్ని మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావు లు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో 27 యూనియన్లు పనిచేస్తున్నాయన్నారు. యూనియన్ల,మంత్రి సుభాష్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవి లను కార్మికుల సమస్యలు పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పట్ల నిత్యం కృషి చేస్తున్న మంత్రి సుభాష్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాతారెడ్డి, ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు, కార్యదర్శి పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురాన్ని వర్తక, వాణిజ్య రంగాలతోపాటు అన్ని విభాగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు చేయటం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వ్యాపారస్తుల శ్రేయస్సు కోరుతూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సుమారు కోటి రూపాయలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించి చాంబర్ ఆఫ్ కామర్స్‌కు అందించిన దాత, కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డిని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. వ్యాపారంతోపాటు, కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహాలక్ష్మి నగర్లో సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ది రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన నిర్మాణాన్ని మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావు లు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో 27 యూనియన్లు పనిచేస్తున్నాయన్నారు. యూనియన్ల, కార్మికుల సమస్యలు పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పట్ల నిత్యం కృషి చేస్తున్న మంత్రి సుభాష్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవి సవా దృక్పథం కూడా కలిగి ఉండడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు జాబ్ మేళాలు, మహిళలకు, వితంతువులకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టు మిషన్ల శిక్షణ, జ్యూట్ బ్యాగ్స్ తయారీ, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, కాస్మోటిక్, గృహోపకరణాల తయారీ వంటి వృత్తి విద్య కోర్సుల్లో ఉచిత శిక్షణలు ఇస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి ఉన్నామని, నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంతోపాటు, సిఎస్ఆర్ నిధులు ద్వారా మరింత ప్రగతి సాధిస్తామన్నారు. ఇక్కడ తయారుచేసిన వస్తువులు లోకల్ గానే కొనుగోలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. దీనికి వ్యాపారస్తులంతా సహకరించాలని కోరారు. కార్మికులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావు లు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో 27 యూనియన్లు పనిచేస్తున్నాయన్నారు. యూనియన్ల, కార్మికుల సమస్యలు పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పట్ల నిత్యం కృషి చేస్తున్న మంత్రి సుభాష్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాతారెడ్డి, ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు, కార్యదర్శి పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, గౌరవ అధ్యక్షులు మూర్తి, పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


AU SMALL FINANCE BANK

## బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన

AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్)** యొక్క సాధారణ ప్రజలకు మరియు కస్టమర్లకు తెలియజేయడానికి, ఈ క్రింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుంది. ప్రస్తుతం బ్రాంచ్‌లో నిర్వహించబడుతున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. పాత, కొత్త చిరునామాతో పాటు, మార్పు అమలులోకి వచ్చే తేదీ వివరాలను అనుబంధం-A గా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించాలని/కొత్త ప్రదేశాన్ని సందర్శించాలని కోరడమైనది.
మరిన్ని సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా కింది బ్రాంచ్ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి. బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ ఈ నోటీసుతో జతచేయబడిన అనుబంధం-A లో అందించబడింది. **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్).**

"Annexure-A"

| No. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు అమలులోకి వచ్చే తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించు నెంబర్ |
|---|---|---|---|---|---|---|
| 1. | ఏలూరు -10602 | ఆంధ్ర ప్రదేశ్ | 27-09-2025 | గ్రౌండ్ ఫ్లోర్, నెం. 22బి-13-22, వార్డు-15, వెంకరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్ పెట్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534002. | 1వ అంతస్తు, డిఎస్ఆర్ కాంప్లెక్స్, డోర్ నెం. 22బి-12-7, సుసర్ల వారి వీధి, పవర్‌పెట్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534 001 | 9494709272 |



AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

**"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024** నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ | మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660001609767, చింతకుంట లక్ష్మీదేవి, చింతకుంట వెంకట రాముడు | 24-డిసెంబర్-24 | Rs. 6,00,051/- 12-డిసెంబర్-24 నాటికి ఆరు లక్షల యభై ఒక్క రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (రిజిస్ట్రేషన్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం. 4074/2021, తేదీ 08-03-2021 ప్రకారం) ఇంటి ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్ సర్వే నం. 462-2 పైకి # డాక్యుమెంట్ ఇం. నం. 74/74-A1-1 ప్రకారం హేమలత నగర్ వార్డ్ నం. 74 కల్లూర్ మండలం కర్నూలు నగరం కుమూల్ జిల్లా. Ap - 518002 కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్ కల్లూర్ రిజిస్ట్రేషన్ జిల్లా కింది వివరాలను కలిగి ఉంది మొత్తం విస్తీర్ణం 58.77 చదరపు గజాలు మరియు నిర్మాణ ప్రాంతం 529 చదరపు అడుగులు. తూర్పు వైపు 23.00 అడుగులు. పశ్చిమ వైపు 23.00 అడుగులు. ఉత్తరం వైపు 23.00 అడుగులు. సౌంత్ వైపు 23.00 అడుగులు తూర్పు: తిమ్మన్న ఇల్లు, పశ్చిమం: నాగమ్మ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇతర ఇల్లు | | | |
| (Loan A/C No.) 19660000011560, యం. సుజాత, యం చంద్రశేఖర్ రెడ్డి | 15-మే-24 | Rs. 19,47,491/- 02-మే-24 నాటికి పంతొనిమిది లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే | 22-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చిత్తూరు రెవెన్యూ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, చంద్రగిరి ఉప జిల్లా, చంద్రగిరి మండలం, మిట్టపాలెం గ్రామ పంచాయతీ నం.67 మిట్టపాలెం గ్రామ ఖాతా సర్వే నం.258,256-3 స్థలం తూర్పు-పడమర కొలతల మధ్య సరిహద్దుగా ఉంది. 18.300 మీటర్లు: ఉత్తర-దక్షిణ అడుగులు లేదా 7.320 మీటర్లుబీ 1440 చదరపు అడుగులు లేదా 160 చదరపు గజాల స్థలం పూర్తిగా ఉంది మరియు ఆ స్థలం నిర్మించబడింది RCC భవనం కొత్త తలుపు నం.1-83, పాత తలుపు నం.1-102, ఆస్తి పన్ను అసెస్మెంట్ నం.83 మిట్టపాలెం గ్రామ పంచాయతీ మరియు ఆ భవనం యొక్క అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్. తూర్పు: 5 అడుగుల వెడల్పు లేన్, పడమర: విక్రేతలు M.లక్ష్మమ్మ మరియు ఇతరులు నిలుపుకున్న స్థలం, ఉత్తరం: M.మధుసుధన రెడ్డి స్థలం, దక్షిణం: M.మోహన రెడ్డి స్థలం | | | |
| (Loan A/C No.) 23660000868395, సి మునిరాజు, యం భాగ్యమ్మ | 28-నవంబర్-24 | Rs. 7,75,661/- 13-నవంబర్-24 నాటికి ఏడు లక్షల డెబై ఐదు వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 22-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా కుప్పం మండలం కృష్ణదాసపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం వరమనూరు (వరదనూరు) రెవెన్యూ గ్రామ ఖాతాలు పై నం 32/2A— ఈ కొలతల మధ్య D నెం 5/67లో సరిహద్దుగా ఉన్న RCC ఇల్లు తూర్పు పశ్చిమం 50 అడుగులు లేదా 15.24 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 60 అడుగులు లేదా 18.29 మీటర్లు కొలత గల RCC మోల్డింగ్ హౌస్ 1015 చదరపు అడుగులు లేదా 112.77 చదరపు గజాలు కొలత గల 3000 చదరపు అడుగులు లేదా 333.33 చదరపు గజాలు RCC ఇల్లు తూర్పు: B చిన్నప్ప భూమి, పశ్చిమం: B చిన్నప్ప భూమి, ఉత్తరం: B చిన్నప్ప భూమి మరియు రోడ్డు, దక్షిణం: C మునిరాజు భూమి | | | |
| (Loan A/C No.) 23630000006029, యస్. అబ్దుల్ ఫయాజ్, షేక్ ఫర్జానా | 24-డిసెంబర్-24 | Rs. 25,80,817/- 12-డిసెంబర్-24 నాటికి ఇరవై ఐదు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 1997/2023 తేదీ. 08-02-2023 ప్రకారం) కుమూల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా కుమూల్ జిల్లా విస్తీర్ణం అన్నీ ఫ్లాట్ నం. 90/3-87-A-302 యొక్క భాగం మరియు పార్సిల్, (అసెస్మెంట్ నం. 1016090454) సైట్ నం. 103/1 103/2 లోని ఫ్లాట్ నం. లో 3వ ఫ్లోర్, 750 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యంతో 184.44 చదరపు గజాలలో 23.05 చదరపు గజాల విభజించబడని వాటాను కొలిచే ప్రకటన. స్కైలైన్ అపార్ట్‌మెంట్ వార్డ్ నం. 90 శ్రీనివాస నగర్ మణిదళపాడు గ్రామం ప్రస్తుతం కుమూల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో ఉంది. ఈ క్రింది వివరాలను కలిగి ఉంది. విస్తీర్ణం 3వ ఫ్లోర్ మొత్తం 750 చదరపు గజాలు. అడుగులు. తూర్పు: 1) ఫ్లాట్ నెం.2 -22'6 2) ఓపెన్‌టు స్కై, పశ్చిమం: 1) ఫ్లాట్ నెం. 30 -22'6 2) కారిడార్, ఉత్తరం: 1) ఫ్లాట్ నెం. 102 -45' 2) ఓపెన్‌టు స్కై, దక్షిణం: 1) రోడ్డు 2) ఓపెన్‌టు స్కై | | | |
| (Loan A/C No.) 22630000040575, తమ్మి శెట్టి భగవాన్ దాస్, తమ్మి శెట్టి ఫోయెబ్ | 28-మే-25 | Rs. 13,64,741/- 27-మే-25 నాటికి పదమూడు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్లాట్ నెం. 1-33 లో సైట్ నెం. 127/2, 128/A మరియు 128/B విస్తీర్ణంలో 146.66 చదరపు గజాలు వార్డ్ నెం. 1 S C కాలనీ లక్ష్మీపురం గ్రామం మరియు Gp మరియు కల్లూర్ మండల్ కుమూల్ మరియు జిల్లా కల్లూర్ SRO మరియు RO కర్నూలు జిల్లా కింది వివరాలను కలిగి ఉంది విస్తీర్ణం 146.66 చదరపు గజాలు వార్డ్ నెం. 1 Sc కాలనీ లక్ష్మీపురం గ్రామం కొత్త నిర్మాణ ప్రాంతం G+1 అంతస్తు G 858 1వ అంతస్తు 858 మొత్తం 1716 చదరపు అడుగులు తూర్పు: ప్లాట్ నెం. 164. 40, పడమర: ప్లాట్ నెం. 166 40, ఉత్తరం: రోడ్ 33, దక్షిణం: ప్లాట్ నెం. 168 33 లో ఇల్లు | | | |
| (Loan A/C No.) 23660000584629 & 24660000781986, కాసగాని నాగేశ్వర రావు, కాసగాని ధనలక్ష్మీ | 29-ఏప్రియల్-25 | Rs. 8,58,640/- 25-ఏప్రియల్-25 నాటికి ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల నలభై రూపాయలు మాత్రమే | 22-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గండిగూడెం గ్రామ పంచాయితీ మరియు గ్రామం T నరసాపురం మండలం ఏలూరు జిల్లా వద్ద ఉన్న R S నెం 278/3లో AC 0-05 సెంట్లు లేదా 242 చదరపు గజాల విస్తీర్ణం ఈ క్రింది సరిహద్దులలో తూర్పు: కార్యనిర్వాహక స్థలం, పశ్చిమం: కామన గరటిరాజు భూమి, ఉత్తరం: వైడ్‌పల్లి సత్యం 3, వైడ్‌పల్లి సత్యం 3 | | | |
| (Loan A/C No.) 23660002060251, నల్లమెల్లి లక్ష్మణ స్వామి, నల్లమెల్లి పావని | 8-మే-25 | Rs. 6,32,309/- 8-మే-25 నాటికి ఆరు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే | 22-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల్ జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అచ్యుతపురం గ్రామం & పంచాయతీ పరింపుడి రెవెన్యూ గ్రామం పరిధిలో 121 చదరపు గజాల స్థలం RCC భవనం బేరింగ్ D. నం. 4-39 సరిహద్దుల లోపల. సరిహద్దుల లోపల 121 చదరపు గజాల స్థలం RCC భవన బేరింగ్ డో. నం. 4-39 పాసేజ్ వే డ్రైనేజీ వే మరియు అన్ని సాధారణ మరియు సౌకర్య హక్కులతో. తూర్పు: సయ్యద్ బాబు ఇల్లు, పశ్చిమం: ఉస్సే వెంకన్న ఇల్లు, ఉత్తరం: నల్లమిల్లి ఏడుకొండలు డాబా వాటా, దక్షిణం: పంచాయతీ రోడ్డు | | | |
| (Loan A/C No.) 23660002401681, గడ్డం విజయ్, బెల్లంకొండ రమ్యశ్రీ | 31-డిసెంబర్-24 | Rs. 11,29,337/- 12-డిసెంబర్-24 నాటికి పదకొండు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ గూడూరు మండలం దివిపాలెం GP ప్రస్తుతం గూడూరు మునిసిపాలిటీ పశ్చిమ గూడూరు గ్రామం RCC & ACC హౌస్ అసెస్మెంట్ నెం. 1291 ద్వారా 20.22 అంకణం లేదా 161.776 చదరపు గజాల స్థలం సైట్ నెం. 1678. 20.22 అంకణం లేదా 161.76 చదరపు గజాల స్థలంలో 461.52 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC హౌస్ మరియు 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో ACC హౌస్, స్ట్రక్చర్లు మరియు ఫిక్చర్లు మొదలైనవి, తూర్పు: గ్రావెల్ రోడ్, పడమర: పి నాగరాజు హౌస్, ఉత్తరం: జి చిరంజీవి హౌస్, దక్షిణం: మామిడి తోట | | | |
| (Loan A/C No.) 22630000025724, దేవల్ల వెంకటేశ్వర్లు, దేవల్ల పోలమ్మ | 27-మే-25 | Rs. 9,29,961/- 26-మే-25 నాటికి తొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 21-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా రాపూర్ సబ్ రిజిస్ట్రార్ సైదాపురం మండలం అనంతమడుగు గ్రామ పంచాయతీ అనంతమడుగు గ్రామ సర్వే నెం. 40 అసెస్మెంట్ నెం. 18 ఇల్లు మరియు స్థలం 30 అంకణం లేదా 240 చదరపు గజాల స్థలంలో సరిహద్దుగా ఉంది మరియు ఆ స్థలం నిర్మించబడింది RCC భవనం 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది మరియు ఆ భవనం విద్యుత్ సేవ నెం. 3112302000613 సాధారణ పదార్థాలు మరియు ఎగ్రెస్ వే అన్ని సౌలభ్య హక్కులు మరియు ఆ భవనం దానిపై అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: తురక అంకయ్య ఇల్లు, ఉత్తరం: దేవళ్ల రత్నయ్య ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు | | | |
| (Loan A/C No.) 23660000983768, సుఖపల్లి మేఖేల్, సుఖపల్లి జయమ్మ | 15-మే-25 | Rs. 9,67,068/- 15-మే-25 నాటికి తొమ్మిది లక్షల అరవై ఏడు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ స్థిరాస్తి మొత్తం మరియు పార్సిల్ సంఖ్య మరియు సరిహద్దు: S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్టర్ ఆఫీస్, బుచ్చిరెడ్డిపాలెం మండేల్, చెల్లాయపాలెం గ్రామ పంచాయతీ, చెల్లాయపాలెం గ్రామం, సైట్ నెం. 163, ఇంటి అసెస్మెంట్ నెం. 149, సరిహద్దు: - L.P.M నెం. 1254 ఈ సరిహద్దులలో 17 అంకణం లేదా 136 చదరపు గజాల స్థలం, దానిలో 454 చదరపు అడుగులు, R.C.C. పైకప్పు గల ఇంటి థెరియన్, ఈ ఇంటికి స్థిర తలుపుల ఫ్రేమ్‌లు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సర్వీస్ నెం. 3241312000475 మొదలైనవి. అందులోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. తూర్పు: కోవూరు నారాయణరావు జంతువుల షెడ్, పడమర: ఇల్లు, నక్కా రంగయ్య స్థలం, ఉత్తరం: ఇల్లు, కోవూరు చెన్న కృష్ణమ్మ స్థలం, దక్షిణం: రోడ్డు | | | |
| (Loan A/C No.) 22660000453258, బతల మల్లికార్జున, బి అరుణ | 31-డిసెంబర్-24 | Rs. 3,80,865/- 12-డిసెంబర్-24 నాటికి మూడు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 23-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తిరుపతి జిల్లా, తొట్టంబేడు, ఉప జిల్లా, కె.వి.బి.పురం, మండలం, ఎం.ఎ.రాజులకండ్రిగ సర్వే గ్రూప్, ఎం.ఎ.రాజులకండ్రిగ గ్రామకాంతం సర్వే నం.214, ఇంటి స్థలం యొక్క అసెస్మెంట్ నం. 147 మధ్య కొలతపై సరిహద్దుబీ తూర్పు వైపు 50 అడుగులు లేదా 15.24 మీటర్లుబీ పశ్చిమ వైపు 50 అడుగులు లేదా 15.24 మీటర్లుబీ ఉత్తరం వైపు 27 అడుగులు లేదా 8.22 మీటర్లుబీ దక్షిణం వైపు 27 అడుగులు లేదా 8.22 మీటర్లుబీ 1350 చదరపు అడుగులు లేదా 150 చదరపు గజాలు లేదా 125.4 చదరపు మీటర్లు. స్థలానికి మాత్రమే పరిమితం చేయబడిన మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC (తూర్పు-పడమర 16 అడుగులు ఉత్తరం-దక్షిణం 16 అడుగులు) 256 చదరపు అడుగులు కొలతలు కలిగి ఉంది మరియు ఆ ఇంటికి అమ్యాక్స్ తలుపులు, డోర్‌ఫ్రేమ్‌లు, వాస్తువల్చిచి, బోర్, మోటార్, ప్రస్తుతం ఇంటి డోర్ నం.01, 148HI, అసెస్మెంట్ నం.147, విద్యుత్ సర్వీస్ నం.5433128000087 మరియు ఆ ఇల్లు దానిపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు. తూర్పు: రాజా వీధి, పడమర: రాజా వీధి, ఉత్తరం: భాస్కర్ ఇల్లు, దక్షిణం: ప్రేమలత ఇల్లు | | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

Finance
తేదీ : 25/08/2025 స్థలం : తెలంగాణ
సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
మంగళవారం
26 ఆగస్టు 2025
4
సంపాదకీయం
editpage@suryaa.com

# స్వదేశీ' సమయం ఆసన్నమైంది!

తేజస్వి
హైదరాబాద్

- ట్రంప్ టారిఫ్‌లు ఎదుర్కొనేందుకు ప్రత్యేక మార్గాలు వెతకాల్సిందే.
- భారతీయ ఉత్పత్తులకు డిమాండ్ ఉన్నా.. ఉద్దేశ పూర్వకంగానే పన్నుల వాయింపు
- రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ద్వైపాక్షిక వాణిజ్యం ఉపయోగకరమైనదే అయినా బెదిరింపులు
- రష్యా చమురు కొనుగోలు చేస్తున్నామన్న అక్కసు పదే పదే వెళ్లగక్కుతున్న ట్రంప్
- ఉత్పత్తి ఖర్చులను తగ్గించడం, ధరలను ప్రజలకు అందుబాటులో ఉంచడం లక్ష్యం కావాలి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్లు భారత ఎగుమతి రంగానికి గట్టి సవాలుగా మారాయి. అమెరికా భారత ఉత్పత్తులకు ఒక ప్రధాన గమ్యం. ముఖ్యంగా ఔషధాలు, రత్నాలు,ఆభరణాలు, టెక్స్ టైల్స్ , పెట్రోలియం ఉత్పత్తులు వంటి రంగాలు అమెరికా మార్కెట్లో భారత్ ఆధిపత్యం చూపుతున్నాయి. అయితే అధిక దిగుమతి సుంకాలు విధిం చడం వల్ల ఈ ఉత్పత్తులు అమెరికా వినియోగదారులకు మరింత ఖరీదు గా మారి, పోటీదారులకు అవకాశం కల్పిస్తున్నాయి. ఇదే సమయంలో, భారత్ అమెరికా నుంచి ఖనిజ ఇంధనాలు, న్యూక్లియర్ రియాక్టర్లు మరియు యంత్రాలు, విమానాలు మరియు అంతరిక్ష పరికరాలు వంటి అధునాతన సాంకేతిక వస్తువులు, శక్తి వనరులను దిగుమతి చేసుకుం టోంది. ఈ ద్వైపాక్షిక వాణిజ్యం రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఉపయోగకరమైనదే అయినా, వాణిజ్య అసమతుల్యతను తగ్గించుకోవడం భారత్కు ఒక పెద్ద అవసరం.

ఈ నేపథ్యంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యువతను ఉద్దేశిం చి,"మేడ్ ఇన్ ఇండియా వస్తువులను కొనండి, విదేశీ వస్తువులను దూరంగా పెట్టండి" అనడం కేవలం జాతీయతతో నిండిన భావోద్వేగ నినాదం కాదు. ఇది దేశ ఆర్థిక స్వావలంబన కోసం అవసరమైన వ్యూహం. ప్రపంచ వాణిజ్యంలో పోటీ పడాలంటే, దేశీయ ఉత్పత్తులు అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలకు సరిపోయేలా తయారు కావాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించడం, ధరలను ప్రజలకు అందుబాటులో ఉంచడం, ఉత్పత్తి పరిమాణాన్ని భారీ స్థాయిలో పెంచడం ఇవన్నీ ఈ లక్ష్యం కోసం తప్పనిసరి. విస్తృత స్థాయిలో ఉత్పత్తి జరిగితే, ముడి పదా ర్థాల ఖర్చు తగ్గి, తయారీ వ్యయం కూడా తగ్గుతుంది. దీని వలన "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లో పోటీగా నిలబ డగలవు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తం ఎగు మతులు 824.9 బిలియన్ డాలర్లుకి చేరి చరిత్రలోనే అత్యధిక స్థాయిని నమోదు చేశాయి. ఈ వృద్ధిలో సరుకు (మెర్చండైజ్) రంగం మరియు సేవల రంగం రెండూ సమానంగా కీలక పాత్ర పోషించాయి. అంత ర్జాతీయ మార్కెట్లలో పెరుగుతున్న డిమాండ్, ఉత్పత్తుల నాణ్యత, మరియు పోటీ ధరలతో భారత్ తన స్థానం మరింత బలపరచుకుంది. 2 023 సంవత్సరంలో భారత అగ్ర ఎగుమతులలో శుద్ధి చేసిన పెట్రోలియం ప్రధానంగా నిలిచింది, దీని విలువ సుమారు 79.5 బిలియన్ డాలర్లు. దీని తరువాత ప్యాకేజ్డ్ ఔషధాలు 21.5 బిలియన్ డాలర్లు విలువతో రెండవ స్థానంలో ఉన్నాయి. వజ్రాలు 20.4 బిలియన్ డాలర్లు, టెలిఫోన్లు 19.1 బిలియన్ డాలర్లు, మరియు ఆభరణాలు 12.8 బిలియన్ డాలర్లు విలువతో భారత్ ఎగుమతుల్లో ప్రధాన వాటా వహించాయి.మొత్తం గణాంకాలను పరిశీలిస్తే, 2023%–%24 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు 778.21 బిలియన్ డాలర్లు కాగా, 2024%–%25లో ఇది గణనీయంగా పెరిగి 824.9 బిలియన్ డాలర్లుకి చేరింది.

ముఖ్యంగా అమెరికాతో ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం మన ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రధాన స్తంభంలా ఉంది. మన దేశం నుంచి అమెరికాకు వెళ్లే ప్రధాన ఎగుమతుల్లో ఔషధాలు, రత్నాలు మరియు ఆభరణాలు, వస్త్రాలు మరియు దుస్తులు, పెట్రోలియం ఉత్పత్తులు అగ్రస్థానంలో ఉన్నాయి. ఔషధ రంగం విషయానికి వస్తే, జనరిక్ మందులు, వ్యాక్సిన్లు, ప్రాణా ధార చికిత్సలకు అవసరమైన ఔషధాలు అమెరికా మార్కెట్లో మంచి పేరు తెచ్చుకున్నాయి. తక్కువ ధర, అధిక నాణ్యత, సమయానికి సరఫరా చేయడం వల్ల భారత ఔషధ పరిశ్రమపై అమెరికా ఆసుపత్రులు, ఫార్మసీ లు విశ్వాసం చూపుతున్నాయి.

రత్నాలు మరియు ఆభరణాల విభాగం కూడా భారత్కు పెద్ద ఎగుమతి ఆదాయ వనరుగా ఉంది. ముడి వజ్రాల ప్రాసెసింగ్లో, డిజైన్లో, నైపు ణ్యంలో మన దేశం ప్రపంచానికి ఒక కేంద్రంగా నిలిచింది. వస్త్ర పరి శ్రమ కూడా అమెరికా మార్కెట్లో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. పత్తి, పట్టు, హ్యాండ్లూమ్ వస్త్రాలు, ఫ్యాషన్ దుస్తులు ఇవన్నీ "మేడ్ ఇన్ ఇండియా" ట్యాగ్తో అమెరికాలోకి చేరుతున్నాయి. పెట్రోలియం ఉత్పత్తులు కూడా ప్రాసెసింగ్ చేసిన రూపంలో భారత్ నుంచి అమెరికాకు పెద్ద మొత్తంలో ఎగుమతవుతున్నాయి.

అమెరికా నుంచి భారత్ దిగుమతి చేసుకునే వస్తువులలో ఖనిజ ఇంధ నాలు, అణు రియాక్టర్లు మరియు ఆధునిక యంత్ర పరికరాలు, విమా నాలు మరియు అంతరిక్ష పరికరాలు, విలువైన రాళ్లు ముఖ్యమైనవి. ఖనిజ ఇంధనాలు మన శక్తి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అణు రియాక్టర్లు, అధునాతన యంత్ర పరికరాలు పారి శ్రామిక రంగానికి మద్దతు ఇస్తాయి. విమానాలు, అంతరిక్ష పరికరాలు రక్షణ రంగం, పౌర విమానయానానికి బలాన్ని చేకూరుస్తాయి.

ఇంజినీరింగ్ ఉత్పత్తులు మన ఎగుమతులలో అగ్రస్థానంలో ఉండగా, యంత్ర పరికరాలు, లోహ వస్తువులు, వాహన భాగాలు, పారిశ్రామిక పరికరాలు వంటి విభిన్న వస్తువులు అమెరికా, యూరప్, మధ్యప్రాచ్యం వంటి ప్రాంతాలకు చేరుతున్నాయి. ఇటీవల ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా ఎదుగుతోంది. మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పెద్దఎత్తున ఎగుమతవుతున్నాయి. మొబైల్ తయారీ కేంద్రంగా భారత్ పేరు తెచ్చుకోవడంతో పాటు, ఎలక్ట్రానిక్ పరికరాల ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయి.వ్యవసాయ ఉత్పత్తులు బియ్యం, గోధుమ, మసాలా దినుసులు, టీ, కాఫీ, పండ్లు, కూరగా యలు, సముద్ర ఆహారాలు విదేశీ మార్కెట్లో మంచి డిమాండ్ కలిగి ఉన్నాయి. ప్రత్యేకంగా బియ్యం ఎగుమతులలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంది. పెట్రోలియం ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు, దుస్తులు మన దేశానికి బిలియన్ల డాలర్ల విదేశీ మారకాన్ని తెచ్చిపెడుతున్నాయి. భారత ఎగుమతులు ఇప్పుడు విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు దృష్టి సారిస్తున్నాయి. ఇది "మేడ్ ఇన్ ఇండియా" లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్తూ, దేశ ఆర్థికాభివృద్ధికి కొత్త ఊపు ఇస్తోంది. ఈ వాణిజ్య సంబంధాలలోని సమతుల్యతను కాపాడుకుంటూ, ఉత్పత్తుల నాణ్యత, ఖర్చు, ఉత్పత్తి పరిమాణం వంటి అంశాలలో మెరుగులు చేస్తే, భారత్ మరింత బలమైన వాణిజ్య శక్తిగా ఎదగగలదు.

దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలంటే మొదట వాటి నాణ్యతపై వినియోగదారుల విశ్వాసం పెరగాలి. అంతర్జాతీయ మార్కెట్లలో నిలబడ గల స్థాయిలో నాణ్యత సాధించకపోతే, 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు దీర్ఘకాలిక పోటీని తట్టుకోలేవు. అందుకే ఉత్పత్తి ప్రక్రియలో ఆధునిక సాంకేతికత వినియోగం, నాణ్యత నియంత్రణ, మరియు అంతర్జాతీయ ప్రమాణాలకు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్లు భారత ఎగుమతి రంగానికి గట్టి సవాలుగా మారాయి. అమెరికా భారత ఉత్పత్తులకు ఒక ప్రధాన గమ్యం. ముఖ్యంగా ఔషధాలు, రత్నాలు,ఆభరణాలు, టెక్స్ టైల్స్ , పెట్రోలియం ఉత్పత్తులు వంటి రంగాలు అమెరికా మార్కెట్లో భారత్ ఆధిపత్యం చూపుతున్నాయి. అయితే అధిక దిగుమతి సుంకాలు విధిం చడం వల్ల ఈ ఉత్పత్తులు అమెరికా వినియోగదారులకు మరింత ఖరీదు గా మారి, పోటీదారులకు అవకాశం కల్పిస్తున్నాయి. ఇదే సమయంలో, భారత్ అమెరికా నుంచి ఖనిజ ఇంధనాలు, న్యూక్లియర్ రియాక్టర్లు మరియు యంత్రాలు, విమానాలు మరియు అంతరిక్ష పరికరాలు వంటి అధునాతన సాంకేతిక వస్తువులు, శక్తి వనరులను దిగుమతి చేసుకుం టోంది. ఈ ద్వైపాక్షిక వాణిజ్యం రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఉపయోగకరమైనదే అయినా, వాణిజ్య అసమతుల్యతను తగ్గించుకోవడం భారత్కు ఒక పెద్ద అవసరం.

అనుగుణమైన తయారీ విధానాలు తప్పనిసరి.

తదుపరి కీలక అంశం ధర. అధిక ధరలు వినియోగదారులను విదేశీ వస్తువుల వైపు మళ్లిస్తాయి. కాబట్టి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి పెద్ద ఎత్తున ఉత్పత్తి (మాస్ ప్రొడక్షన్) జరగాలి. భారీ ఉత్పత్తి ద్వారా యూనిట్ ఖర్చు తగ్గి, ఉత్పత్తులు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తాయి. ఇది ముడి పదార్థాలపై డిమాండ్ పెంచి, వాటి ధరను కూడా స్థిరపరచడంలో సహాయపడుతుంది. ఈ లక్ష్యాల సాధనలో ప్రభుత్వ మరియు బ్యాంకుల మద్దతు అత్యవసరం. దేశీయ తయారీదారులకు తక్కువ వడ్డీ రుణాలు, సబ్సిడీలు, పన్ను రాయితీలు ఇవ్వడం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గించవచ్చు. అదేవిధంగా, ఎగుమతులకు ప్రోత్సాహక పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరియు లాజిస్టిక్స్ మెరుగు దల కూడా పరిశ్రమల పోటీశక్తిని పెంచుతాయి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వస్త్ర పరిశ్రమ ఒక ప్రాచీనమైన, కానీ ఇప్ప టికీ అత్యంత ప్రాముఖ్యమైన రంగం. పత్తి,పట్టు, జ్యూట్, మరియు మిక్స్ ఫ్యాబ్రిక్స్ వంటి విభిన్న వస్త్ర ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. భారతదేశం వస్త్ర ఉత్పత్తుల్లో మూడో స్థానంలో ఉండి, ముఖ్యంగా అమెరికా, యూరోపియన్ యూనియన్, మరియు మధ్య ప్రాచ్య దేశాలకు పెద్దఎత్తున ఎగుమతులు చేస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో వస్త్ర ఎగుమతుల విలువ పదుల బిలియన్ల డాలర్లకు చేరింది. అయితే, ఈ రంగంలో ఇంకా నాణ్యత పెంపు, డిజైన్లో నూతన త, మరియు ఉత్పత్తి వేగం పెంపు వంటి అంశాలు దృష్టిలో ఉంచు కోవాలి.ఔషధ పరిశ్రమ భారతదేశం యొక్క మరో బలమైన ఎగుమతి విభాగం. 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా ప్రసిద్ధి చెందిన భారత్, జనరిక్ మందుల తయారీలో ప్రపంచంలోనే అగ్రగామి. ప్యాకేజ్డ్ మెడికమెంట్స్ ఎగుమతుల విలువ 21 బిలియన్ డాలర్లకు పైగా ఉండగా, అమెరికా, యూరప్, మరియు ఆఫ్రికా ప్రధాన మార్కెట్లు. కోవిడ్ తర్వాత ఈ రంగంలో డిమాండ్ పెరిగినా, పోటీ కూడా తీవ్రంగా ఉంది. కాబట్టి పరిశోధన మరియు అభివృద్ధి పై పెట్టుబడులు పెంచి, కొత్త ఔషధాల తయారీకి ప్రాధాన్యం ఇవ్వాలి.

సముద్ర ఆహారాలు కూడా భారత ఎగుమతులలో కీలకమైనవి. రొయ్యలు, చేపలు, కంకుడులు వంటి ఉత్పత్తులు ముఖ్యంగా అమెరికా, చైనా, మరియు జపాన్ మార్కెట్లకు ఎగుమతవుతున్నాయి. సముద్ర ఆహార ఎగుమతుల విలువ బిలియన్ల డాలర్లలో ఉండి, ఆక్వాకల్చర్ సాంకేతికతలో నూతనత, హైజీన్ ప్రమాణాలు పాటించడం ద్వారా ఈ రంగం మరింత పెరుగుదల సాధించగలదు.

వ్యవసాయ ఉత్పత్తులైన బియ్యం, గోధుమలు, చక్కెర, మసాలా దినుసులు భారతదేశం నుంచి ప్రపంచానికి పంపబడే మరో ముఖ్య విభాగం. ముఖ్యంగా బాస్మతి బియ్యం ఎగుమతులు మధ్యప్రాచ్య దేశాల్లో అధిక డిమాండ్ కలిగి ఉన్నాయి. ఈ రంగంలో వృద్ధి అవకాశాలు ఉన్నప్పటికీ, వాతావరణ మార్పులు, నీటి కొరత, మరియు లాజిస్టిక్స్ సవాళ్లు ఎదురవుతున్నాయి.

ఈ ప్రధాన రంగాలు మాత్రమే కాకుండా, పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు మరియు ఆభరణాలు, యంత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు వంటి ఇతర విభాగాలు కూడా ఎగుమతుల్లో కీలక పాత్ర వహిస్తున్నాయి. వీటిలో నాణ్యత పెంపు, ఉత్పత్తి ఖర్చు తగ్గింపు, మరియు కొత్త మార్కెట్ల అన్వేషణ ద్వారా భారత్ ఎగుమతి ఆదాయాన్ని మరింత పెంచవచ్చు.

భారతదేశం ప్రపంచ వాణిజ్యంలో ఒక పెద్ద దిగుమతి మార్కెట్గా కూడా నిలుస్తుంది. 2024%–%25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం దిగుమతుల విలువ వందల బిలియన్ల డాలర్లను తాకింది. ప్రధానంగా భారత్ దిగుమతి చేసుకునే ఉత్పత్తుల్లో ఖనిజ ఇంధనాలు మరియు చమురు ఉత్పత్తులు అగ్రస్థానంలో ఉన్నాయి. ముడి చమురు, సహజ వాయువు, మరియు ఇతర పెట్రోలియం ఉత్పత్తులు దేశీయ అవసరాల కోసం అత్యవసరం. వీటి ప్రధాన సరఫరాదారులు సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, మరియు అమెరికా.న్యూక్లియర్ రియాక్టర్లు, యంత్రాలు, మరియు మెకానికల్ పరికరాలు కూడా భారత్ దిగుమతుల్లో ముఖ్యమైన వాటా కలిగి ఉన్నాయి. ఈ పరికరాలు ప్రధానంగా భారీ పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మరియు తయారీ రంగంలో వినియోగం కోసం దిగుమతి అవుతున్నాయి. వీటి ముఖ్య సరఫరా దేశాలు అమెరికా, జర్మనీ, జపాన్, మరియు దక్షిణ కొరియా.

విమానాలు, అంతరిక్ష నౌకలు మరియు వాటి భాగాలు కూడా అధిక విలువ కలిగిన దిగుమతుల విభాగం. రక్షణ అవసరాలు, వాణిజ్య విమానయాన విస్తరణ, మరియు అంతరిక్ష పరిశోధనల కోసం వీటి డిమాండ్ పెరుగుతోంది. అమెరికా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు ఈ ఉత్పత్తుల ప్రధాన సరఫరాదారులు.వజ్రాలు మరియు విలువైన రాళ్లు కూడా భారత్ దిగుమతి చేసుకుంటుంది. ఇవి ప్రధానంగా ఆభరణాల తయారీకి ఉపయోగించబడతాయి. ఆ తరువాత వీటిని ప్రాసెస్ చేసి, మెరుగుపరచి, తిరిగి ఎగుమతి చేస్తుంది. ఈ ప్రక్రియలో భారత్ ప్రపంచ ఆభరణాల పరిశ్రమలో కీలక ప్రాసెసింగ్ హబ్గా మారింది.ఈ దిగుమతులపై ఆధారపడటం వల్ల దేశం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పడుతుంది. అందువల్ల స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడం, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడం, మరియు పునరుత్పాదక ఇంధనాల వినియోగం పెంచడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం అత్యవసరం.భారతదేశం స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహంలో విజయవంతం కావాలంటే మొదట సమగ్ర ప్రణాళిక అవసరం. ఉత్పత్తి ప్రారంభ దశలోనే నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా నిర్ణయించి, ఆ ప్రమాణాలకు అనుగుణంగా తయారీ జరగాలి. దీనికి అధునాతన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు నైపుణ్యాలు కలిగిన మానవ వనరులు అత్యవసరం. ప్రతి ఉత్పత్తి అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ చేయగల స్థాయి నాణ్యతతో ఉండాలి.ఉత్పత్తి ఖర్చును తగ్గించడానికి భారీ స్థాయిలో ఉత్పత్తి చేయడం ముఖ్యం. పెద్ద ఎత్తున తయారీ జరిగితే ముడి పదార్థాల కొనుగోలు ధర తక్కువ అవుతుంది, తయారీ వ్యయం తగ్గుతుంది. ఈ విధంగా ఉత్పత్తులు తక్కువ ధరలో వినియోగదారులకు అందించవచ్చు.బ్యాంకులు మరియు ప్రభుత్వాలు తక్కువ వడ్డీ రుణాలు, సబ్సిడీలు అందించాలి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం పెరిగితే దేశీయ ఉత్పత్తి పెరుగుతుంది. అంతేకాకుండా ఎగుమతులకు పన్ను రాయితీలు, లాజిస్టిక్స్ సౌకర్యాలు కల్పించడం ద్వారా భారతీయ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లలో మరింత పోటీగా నిలుస్తాయి.మార్కెటింగ్ విషయంలో, దేశీయ ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ ఇండియా' అనే బ్రాండ్ ఇమేజ్ బలంగా నిలపాలి. యువత, వినియోగదారులు స్వదేశీ ఉత్పత్తులను ప్రాధాన్యత ఇవ్వాలనే అవగాహన కల్పించాలి. పబ్లిక్ క్యాంపెయిన్లు, డిజిటల్ మార్కెటింగ్, అంతర్జాతీయ ప్రదర్శనల ద్వారా భారత ఉత్పత్తుల గుర్తింపు పెంచాలి.

ట్రంప్ వాణిజ్య విధానాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, మరియు విదేశీ పోటీ వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్ తన స్వదేశీ ఉత్పత్తి శక్తిని పెంచితే ఆర్థికంగా మరింత బలపడగలదు. నాణ్యత, తక్కువ ధర, విస్తృత ఉత్పత్తి, ప్రభుత్వ–బ్యాంకుల మద్దతు, మరియు సమర్థవంతమైన మార్కెటింగ్ బీ ఈ ఐదు స్తంభాలపై భారతీయ ఉత్పత్తుల భవిష్యత్తు నిలబడి ఉంటుంది. ఈ దిశగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగితే, భారత్ కేవలం దిగుమతులపై ఆధారపడే దేశం కాకుండా, ప్రపంచానికి అధిక నాణ్యత గల ఉత్పత్తులు అందించే ఆర్థిక శక్తిగా మారుతుంది.

## అమెరికాతో జాగ్రత్త!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిత్వం, రాజకీయ తీరుతెన్నులు, తీసుకునే నిర్ణయాలు పరిశీలిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. ట్రంప్ వ్యక్తిగత ప్రయోజనాలు, వ్యాపార లాభాలు, వ్యక్తిగత ప్రతిష్ట దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ ప్రాధాన్యత పొందు తున్నా యి. ప్రపంచ శక్తి, ఆర్థిక బలం కలిగిన అమెరికాకు ఒక స్థిరమైన, దిశానిర్దేశం చేసే నాయకత్వం అవసరమని చాలా దేశాలు ఆశిస్తాయి. కానీ ట్రంప్ వైఖరిలో ఆ స్థిరత్వం కంటే తన స్వీయ లాభం, రాజకీయ లెక్కలు ముందుంటాయి. ఇది కేవలం అమెరికా అంతర్గత రాజకీయాలకే కాకుండా, అంతర్జాతీయ వాణిజ్యం, రక్షణ, కూటమి సంబంధాలపై కూడా ప్రభావం చూపుతుంది.భారతదేశంతో ట్రంప్ సంబంధాలు కూడా ఈ స్వార్థ దృక్పథం ప్రభావంలో ఉన్నాయి. వాణిజ్య ఒప్పందాల విషయంలో పరస్పర సహకారం, దీర్ఘకాల భాగస్వామ్యం కంటే అమెరికాలో తయారైన ఉత్పత్తులకు రక్షణ, స్వదేశీ ఉత్పత్తుల ప్రాధాన్యత పెంపు ముఖ్యమైంది. ఫలితంగా, భారతీయ ఎగుమతులపై సుంకాలు పెంచడం, వాణిజ్య సడలింపులను తగ్గించడం, ప్రత్యేక వాణిజ్య సౌకర్యాలను రద్దు చేయడం జరిగింది. ఇవి భార తీయ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వస్త్ర, ఆభరణాలు, ఔషధ రంగాలకు నేరుగా ఆర్థిక నష్టాన్ని కలిగించాయి.

అమెరికా అంతర్గత రాజకీయ లాభం కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితిని పెంచాయి. వాణిజ్య యుద్ధాలు, అనూహ్య సుంకాల విధింపు, ఒప్పందాల రద్దు వంటి చర్యలు ఇతర దేశాలకు కూడా హెచ్చరికగా మారాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక నాయకుడి స్వార్థపూరిత విధానాలు ఎంతటి ప్రభావం చూపగలవో ఇవి చాటి చెప్పాయి.

భారతదేశానికి ఈ పరిస్థితి ఒక సవాలుగా మారింది. అమెరికా వంటి ముఖ్యమైన మార్కెట్ మరియు వ్యూహాత్మక భాగస్వామితో సంబంధాలు దెబ్బతినడం వలన ఎగుమతులపై ఆధారపడ్డ రంగాలు దెబ్బతిన్నాయి. అదే సమయంలో ఇది భారతదేశానికి ఒక పాఠమైంది బీఒకే దేశంపై ఆధారపడకుండా, బహుళ మార్కెట్లలో విస్తరించడం, స్వదేశీ ఉత్పత్తుల నాణ్యత, పోటీ సామర్థ్యాన్ని పెంపొందించడం తప్పనిసరి అని. ప్రపంచానికి కూడా ఇదొక గుణపాఠం. ఒక శక్తివంతమైన దేశ నాయకుడు తన స్వార్థాన్ని జాతీయ ప్రయోజనాల కంటే ముందు పెట్టిన ప్పుడు అంతర్జాతీయ క్రమం,వాణిజ్య నియమాలు, బహుపాక్షిక ఒప్పం దాలు అస్థిరతకు గురవు తాయి. అందువల్ల అన్ని దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు, స్వావలం బన, విభిన్న భాగస్వామ్యాలు, బహుళ శక్తి కేంద్రాలపై ఆధారపడే ప్రపంచ నిర్మాణం పై దృష్టి పెట్టాలి.

భారత్–అమెరికా ఆర్థిక సంబంధాలు గతంలో అనేక దశలు దాటాయి. స్వాతంత్ర్యం తరువాత ప్రారంభమైన వాణిజ్య సంబంధాలు, 1991 ఆర్థిక సంస్కరణల తరువాత వేగంగా అభివృద్ధి చెందాయి. సమాచార సాంకేతిక, ఔషధ ఉత్పత్తులు, వస్త్ర పరిశ్రమ, ఆభరణాల తయారీ, ఇంధన రంగం వంటి అనేక విభాగాలలో భారత్ అమెరికాకు కీలక సరఫరాదారుగా మారింది. ముఖ్యంగా ఐటీ సేవలు మరియు ఔషధ పరిశ్రమలో భారత్ అందించిన సేవలు అమెరికా ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మద్దతునిచ్చాయి.

అయితే, అమెరికా రాజకీయ పరిస్థితులు మారినప్పుడల్లా ఈ సంబంధాలపై ప్రభావం పడింది. డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో "అమెరికా ఫస్ట్" విధానం కింద, అమెరికాలో ఉద్యోగాలు మరియు తయారీని రక్షించేందుకు, ఇతర దేశాల నుండి వచ్చే దిగుమతులపై అధిక సుంకాలు విధించడం ప్రారంభమైంది. భారత్ నుండి వచ్చే ఉత్పత్తులు ప్రత్యేకంగా ఉక్కు, అల్యూమినియం, వస్త్రాలు, ఆభరణాలు, ఔషధాలు ఈ విధానాల ప్రభావానికి గురయ్యాయి. ఇక భవిష్యత్తులో, భారత్ ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, వాణిజ్య భాగస్వామ్యాలను విభిన్నంగా విస్తరించుకోవాలి. అమెరికాపై ఆధారాన్ని తగ్గించడానికి, యూరప్, ఆసియా–పసిఫిక్, ఆఫ్రికా వంటి ప్రాంతాలలో కొత్త మార్కెట్లను ఏర్పరచుకోవాలి. అదేవిధంగా, ఉత్పత్తుల నాణ్యతను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పెంచడం, ఉత్పత్తి ఖర్చులను తగ్గించడం ద్వారా పోటీ సామర్థ్యాన్ని పెంచుకోవాలి.

ట్రంప్ అధ్యక్షత్వంలో అమెరికా విధానాలు కేవలం ఆర్థిక రంగానికే పరిమితం కాలేదుబీ దౌత్య, భద్రత, రక్షణ రంగాలపై కూడా దీర్ఘకాల ప్రభావం చూపించాయి. ఆయన "అమెరికా ఫస్ట్" సిద్ధాంతం అనేది, మిత్రదేశాల మధ్య నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా మారింది. ఈ విధానంతో, అమెరికా తన సంప్రదాయ మిత్రదేశాలపైనా వాణిజ్య పరిమితులు, సుంకాలు, మరియు ఒత్తిడులు పెంచింది.భారత్ విషయంలో, రక్షణ ఒప్పందాలు, సాంకేతిక సహకారం, ఇంధన సరఫరా వంటి ముఖ్య రంగాలలో అనిశ్చితి పెరిగింది. ట్రంప్ తరహా నాయకత్వం ఉన్నప్పుడు, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు స్థిరంగా ఉండకపోవచ్చు, అవి ఒక్కరాత్రిలో మారే అవకాశం ఉంటుంది. ఇది పెట్టుబడిదారుల్లో భయాన్ని కలిగించడమే కాకుండా, వ్యాపార ప్రణాళికలను కూడా దెబ్బతీస్తుంది.

ప్రపంచ స్థాయిలో, అమెరికా అంతర్జాతీయ వేదికలపై సహకారం తగ్గిస్తే, చైనా, రష్యా వంటి దేశాలు ఖాళీ అయిన ఆ స్థలాన్ని ఆక్రమించే అవకాశముంది. ఇది శక్తి సమతుల్యతను మార్చి, కొత్త భౌగోళిక రాజకీయ ఒత్తిడులను సృష్టిస్తుంది. ఈ మార్పులు, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, మరియు మధ్యప్రాచ్య ప్రాంతాల భద్రత, వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపగలవు.అందువల్ల, భారత్ మాత్రమే కాకుండా, అన్ని దేశాలు తమ వ్యూహాలను అమెరికాపై ఆధారపడకుండా రూపొందించుకోవాలి. ప్రాదేశిక వాణిజ్య ఒప్పందాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక స్వావలంబన, మరియు ప్రత్యామ్నాయ శక్తి వనరులపై పెట్టుబడులు పెట్టడం ద్వారా ఈ దీర్ఘకాల సవాళ్లను ఎదుర్కోవచ్చు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తిగత ప్రయోజనాల ఆధారంగా తీసుకునే విధానాలు భారత్కి ఎప్పుడూ స్థిరమైన మద్దతును ఇవ్వకపోవచ్చు. కాబట్టి, భారత్ తన దౌత్య వ్యూహాలను మరింత విస్తృతంగా, బహుముఖంగా అభివృద్ధి చేయాలి.మొదటగా, భారత్కి ఉన్న బహుపాక్షిక సంబంధాలు బలపడాలి. అమెరికాపై పూర్తిగా ఆధారపడకుండా, యూరోపియన్ యూనియన్, జపాన్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా దేశాలు, దక్షిణ అమెరికా మార్కెట్లతో వాణిజ్య, సాంకేతిక, రక్షణ రంగాల్లో లోతైన సంబంధాలను నిర్మించాలి. ఇది ఒకే దేశం తీసుకునే అప్రతికూల నిర్ణయాల ప్రభావాన్ని తగ్గిస్తుంది.రెండవది, ప్రాదేశిక భాగస్వామ్యాలు కీలకం. ఆసియాన్ దేశాలు, మధ్యప్రాచ్య గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్, బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక, భద్రత, మరియు మౌలిక సదుపాయాల సహకారం పెంచాలి. ఇది భారత్కి కొత్త పెట్టుబడి మార్గాలు, వాణిజ్య రవాణా మార్గాలు తెరుస్తుంది.

మూడవది, దౌత్య చర్చల్లో స్థిరమైన అజెండా ఉండాలి. ట్రంప్ లాంటి వ్యక్తిగత ప్రయోజనాలపై ఆధారపడి మారే నాయకత్వానికి ఎదురుగా, భారత్ తన ప్రయోజనాలను స్పష్టంగా, కఠినంగా చర్చలలో ఉంచాలి. దీని కోసం ఆర్థిక గణాంకాలు, సాంకేతిక ఆధారాలు, మరియు వ్యూహాత్మక విశ్లేషణలతో కూడిన బలమైన దౌత్య బృందం అవసరం.నాలుగవది, స్వావలంబన అనేది ప్రధాన లక్ష్యం కావాలి. ఇంధన, సాంకేతిక, రక్షణ రంగాల్లో దిగుమతి ఆధారాన్ని తగ్గించి, దేశీయ ఉత్పత్తి, పరిశోధన, మరియు ఆవిష్కరణలకు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలి. ఇది కేవలం ఆర్థిక రక్షణే కాకుండా, అంతర్జాతీయ రాజకీయ ఒత్తిడులపై స్వతంత్రంగా నిలబడే శక్తినిస్తుంది.చివరగా, ప్రజల చైతన్యం కూడా కీలకం. విదేశీ విధానాల ప్రభావం కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాకుండా, ప్రతి పౌరుని జీవన ప్రమాణాలపై ఉంటుంది. కాబట్టి, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, వినియోగంలో బాధ్యత, మరియు అంతర్జాతీయ పరిణామాలపై అవగాహన పెంపొందించడం అవసరం.

అమెరికా విధానాలు ఎంత మారినా, భారత ఆర్థిక వ్యూహం దీర్ఘకాలిక దృష్టితో ఉండాలి. వాణిజ్య ఒప్పందాల్లో సమతుల్యత, దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, ఎగుమతిదారులకు తక్కువ వడ్డీ రుణాలు, పన్ను రాయితీలు అందించడం ద్వారా భారత్ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానం మరింత బలపరచగలదు.ట్రంప్ లాంటి నాయకుల స్వార్థ ప్రాధాన్య విధానాలు తాత్కాలిక ఒత్తిడి తెచ్చినా, భారతదేశం దీర్ఘకాలిక ప్రణాళికలతో, విభిన్న భాగస్వామ్యాలతో, మరియు స్వావలంబన ధోరణితో భవిష్యత్తు సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలదు.

భారత్ మరియు ప్రపంచ దేశాలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి స్వప్రయోజనాలను ప్రాధాన్యం ఇచ్చే నాయకుల విధానాల వల్ల వచ్చే అనిశ్చితులను ముందుగానే అంచనా వేసుకోవాలి. వాణిజ్య ఆధారాన్ని ఒకే దేశంపైన కాకుండా విభిన్న దేశాలపై పంచుకోవడం అత్యవసరం. భారత్ ఈ దిశగా యూరోప్, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, దక్షిణాసియా వంటి ప్రాంతాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలి.

దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, నాణ్యతను మెరుగుపరచి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా భారత్ అంతర్జాతీయ మార్కెట్లో పోటీ చేయగలదు. ప్రభుత్వం తక్కువ వడ్డీ రుణాలు, పన్ను రాయితీలు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి చర్యల ద్వారా ఎగుమతిదారులను ప్రోత్సహించాలి.

ప్రపంచ దేశాలు కూడా అమెరికా విధాన మార్పుల ప్రభావాన్ని తగ్గించడానికి పరస్పర సహకారం పెంచుకోవాలి. ఉచిత వాణిజ్య ఒప్పందాలు, కరెన్సీ సహకారం, సాంకేతిక మార్పిడి వంటి అంశాలను బలపరచడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ మరింత స్థిరంగా ఉంటుంది.భారత్ విషయంలో, 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలను అమలు చేస్తూ, కొత్త మార్కెట్లు అందిపుచ్చుకోవడం, ఉన్న మార్కెట్లలో స్థానం బలపరచుకోవడం ద్వారా ఈ తరహా రాజకీయ సవాళ్లను అవకాశాలుగా మలచుకోవచ్చు.

ప్రపంచం మారుతోంది. మారుతున్న రాజకీయాలు, మారుతున్న ఆర్థిక పరిస్థితులు మనకో సవాలు అయినా, వాటినే మన అభివృద్ధి అవకాశాలుగా మార్చుకోవడం మన సామర్థ్యం. భారత్ ఈ దిశలో ముందడుగు వేసి, తన భవిష్యత్తును స్వయంగా నిర్మించుకోవాలి. ఇది కేవలం ఒక ఆర్థిక లక్ష్యం కాదుబీఇది దేశ గౌరవం, ప్రజల సమృద్ధి, మరియు భవిష్యత్తు తరాలకు ఇచ్చే బలమైన హామీ.

# నగదు లావాదేవీల ద్వారా ఆదాయపు పన్ను ఎగవేత

దేశంలో డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్నప్పటికీ, ఇంకా పెద్దమొత్తంలో నగదు లావాదేవీలు కూడా జరుగుతూనే ఉన్నాయి. చిన్న వ్యాపారాలు, రిటైల్ దుకాణాలు మరియు సేవా రంగంలో నగదు ఉపయోగం గణనీయమైన స్థాయిలో కొనసాగుతోంది.లోతుగా పరిశీలిస్తే ఈ చెల్లింపులేవీ అధికారిక రికార్డులలో నమోదు కావు. కాబట్టి, ఆదాయపు పన్ను (ఇన్కమ్ ట్యాక్స్) ఎగవేతకు దారితీస్తాయి. అయితే , 2025 లో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్ (ఇన్కమ్ ట్యాక్స్ బిల్, 2025) ఈ సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమైన సంస్కరణలను తీసుకొచ్చింది. ఇందులో పన్ను ఎగవేత నిరోధక చర్యలు మరియు సరళమైన విధానాలు ఉన్నాయి. వేతన జీవుల ఆదాయం టీడీఎస్ (ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్) ద్వారా స్వయంచాలకంగా ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తుంది. అయితే, అదేసమయంలో నగదు లావాదేవీల ద్వారా ఆదాయం సంపాదించే వారు తమ ఆదాయాన్ని దాచగలుగుతారు. ఇది పన్ను విధానంలో అసమానతను సృష్టిస్తుంది. ఇది మధ్యతరగతి వర్గంపై అన్యాయమైన భారాన్ని మోపుతుంది మరియు ఆర్థిక వ్యవస్థలో బ్లాక్ మనీని పెంచుతుంది. ఇది డబ్బు లాండరింగ్ మరియు టెర్రర్ ఫైనాన్సింగ్ వంటి ఇతర సమస్యలకు కూడా దారితీస్తుంది, ఇది అంతర్జాతీయ పన్ను పారదర్శకత నివేదికలలో భారతదేశాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.నిజానికి సెక్షన్ 269ఎస్టీ ఆదాయపు పన్ను చట్టం కింద ఒక వ్యక్తి లేదా సంస్థకు ఒకే రోజులో రూ. 2 లక్షలకు మించి నగదు స్వీకరించడం నిషేధించబడింది, మరియు ఉల్లంఘనకు లావాదేవీ మొత్తానికి సమానమైన జరిమానా విధించబడుతుంది. ఈ నిబంధన పన్ను ఎగవేత, డబ్బు లాండరింగ్ (మనీ లాండరింగ్) మరియు ఇతర అక్రమ కార్య కలాపాలను నిరోధించడానికి ఉద్దేశించబడింది. అయినప్పటికీ, 2025లో కూడా అన్ని రకాల వ్యాపారాల్లో నగదు ఉపయోగం 40%కు మించి ఉందని అంచనా. తాజా డేటా ప్రకారం, నగదు ఆధారిత రంగాల్లో, 2025లో పన్ను ఎగవేత కేసులు 15% పెరిగాయి.అంతేగాక, అధిక విలువైన నగదు డిపాజిట్లు (హై–వాల్యూ క్యాష్ డిపాజిట్స్) మరియు లావాదేవీలను విభజించడం (స్ప్లిట్టింగ్ ట్రాన్సాక్షన్స్) ద్వారా పరిమితులను ఎగవేయడం వంటి పద్ధతులు పన్ను ఎగవేతలో ఇపుడు సర్వ సాధారణ. నిరూపితం అయితే మాత్రం, ఇవి 100% జరిమానా లేదా జైలు శిక్షకు కారకం అవుతాయి.

**సంస్కరణలు::**నగదు లావాదేవీల ద్వారా పన్ను ఎగవేతను తగ్గించడానికి




ప్రభుత్వం కొత్త సంస్కరణలను అమలు చేస్తోంది. 2025 ఆదాయపు పన్ను బిల్ ద్వారా పన్ను వ్యవస్థను ఆధునికీకరించడం, అనుసరణను పెంచడం మరియు ఎగవేతను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. కీలక సూచనలు:

**1. డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం:** నగదు లావాదేవీలపై అదనపు సెస్ లేదా పన్ను విధించడం ద్వారా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించవచ్చు. 2025 జూలై 1 నుండి అమలులోకి వచ్చిన కొత్త ఆర్థిక నిబంధనలు ద్వారా డిజిటల్ చెల్లింపులపై ప్రోత్సాహకాలు అందించబడుతున్నాయి, ఇది నగదు ఉపయోగాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, యూపీఐ (యూపీఐ) మరియు ఇతర డిజిటల్ మోడ్లకు పన్ను రాయితీలు పెంచబడ్డాయి.

**2. సరళమైన పన్ను రిటర్న్ విధానం:** చిన్న వ్యాపారుల కోసం సరళమైన పన్ను రిటర్న్ ఫైలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి, నగదు లావాదేవీలను నమోదు చేయడాన్ని తప్పనిసరి చేయాలి. కొత్త బిల్ ద్వారా పన్ను ఆడిట్ ప్రక్రియను మార్చి, ఎగవేతను నిరోధించే చురుకైన చర్యలను ప్రవేశపెట్టారు, ఇందులో డిజిటల్ రికార్డింగ్ తప్పనిసరి కూడా.

**3. కఠినమైన నిఘా మరియు ప్రాసిక్యూషన్:** ఆదాయపు పన్ను విభాగం అధిక విలువైన నగదు లావాదేవీలపై కఠినమైన నిఘాను పెంచాలి, మరియు బ్యాంకు ఖాతాలతో లావాదేవీలను లింక్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలి. 2025 బిల్ ద్వారా ప్రాసిక్యూషన్ సంస్కరణలు తీసుకొచ్చి, ఉద్దేశపూర్వక వైఫల్యంపై కఠిన జరిమానాలు విధించబడ్డాయి, మరియు వ్యక్తి గత డేటా రక్షణతో సమతుల్యం చేశారు.అంతేకాకుండా, జనరల్ యాంటీ–అవాయిడెన్స్ రూల్స్ (జీఏఏఆర్)ను బలోపేతం చేసి, అనుమతి లేని ఎగవేతపై కఠిన జరిమానాలు విధించారు. పన్ను పారదర్శకత ఏషియా 2025 నివేదిక ప్రకారం, ఈ చర్యలు అక్రమ ఆర్థిక ప్రవాహాలను తగ్గిస్తాయి. అంతేగాక, డబుల్ టాక్సేషన్ అవాయిడెన్స్ అగ్రిమెంట్స్ (డీటీఏఏ)ను ఉపయోగించి పన్ను ఆదా చేయడం, మరియు పన్ను రహిత సాధనాలలో పెట్టుబడి పెట్టడం వంటివి 2025 బడ్జెట్లో ప్రోత్సహించబడ్డాయి. అలాగే, పన్ను ఎగవేతను డబ్బు లాండరింగ్ చట్టం కింద ఒక ప్రెడికేట్ అపరాధంగా చేర్చబడింది.నిజానికి, నగదు లావాదేవీల ద్వారా పన్ను ఎగవేతను తగ్గించడం ద్వారా పన్ను విధానంలో సమన్యాయం జరుగుతుంది. కొత్త బిల్ ద్వారా పన్ను సేకరణ పెరిగి, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని అంచనా. అంతేకాక పన్ను ఎగవేతను తగ్గించి, పారదర్శకతను పెంచుతుంది, మరియు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుంది. అయితే, సమర్థవంతమైన అమలు మరియు అవగాహనా కార్యక్రమాలు అవసరం.ఏదేమైనా, నగదు లావాదేవీల ద్వారా పన్ను ఎగవేత దేశ ఆర్థిక వ్యవస్థ కు ఒక ముఖ్యమైన సమస్య. కానీ 2025 సంస్కరణలు దీనిని సమర్థవంతంగా పరిష్కరించగలవు. ప్రభుత్వం, వ్యాపారులు మరియు పన్ను చెల్లించేవారు సమన్వయంతో పనిచేస్తే, భారత ఆర్థిక వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుంది.

**అశోక్ గుంటుక, 9908144099**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నేడు తులం గోల్డ్ ధర రూ. 110 తగ్గింది

### కిలో సిల్వర్ ధర రూ. 1000 పెరిగింది

మరోసారి పుత్తడి ధరలు స్వల్పంగా తగ్గాయి. నేడు తులం గోల్డ్ ధర రూ. 110 తగ్గింది. కిలో సిల్వర్ ధర రూ. 1000 పెరిగింది. హైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.10,151, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,305 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 100 తగ్గింది. దీంతో రూ.93,050 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 110 తగ్గింది. దీంతో రూ. 1,01,510 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 93,200 వద్దకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,660 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,31,000 వద్ద అమ్ముడవుతోంది. ఢిల్లీలో కిలో సిల్వర్ ధర రూ. 1,21,000 వద్ద ట్రేడ్ అవుతోంది.పుత్తడి ధరల్లో ఈ మధ్య కాలంలో సంభవించిన తీవ్ర హెచ్చుతగ్గులు వినియోగదారులకు ఊరటనివ్వగా, పెట్టుబడిదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతోపాటు రూపాయి మారకపు విలువలో జరిగిన మార్పులు, బంగారం దిగుమతులపై ప్రభావం చూపిస్తున్నాయి.



ఇదే సమయంలో ఫెస్టివల్ సీజన్ సమీపిస్తుండటంతో, పుత్తడి కొనుగోలు పై ప్రజల్లో మళ్లీ ఆసక్తి కనిపిస్తోంది. ప్రత్యేకించి దక్షిణ భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయి.ఇతర మెటల్ ధరల విషయానికొస్తే, వెండి ధరల్లో ఈరోజు భారీ పెరుగుదల కనిపించింది. ఇది ప్రధానంగా పరిశ్రమలలో వినియోగం పెరగడం, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరగడమే కాకుండా మౌలిక మదుపరులు ధరల్లో చోటుచేసుకున్న పెరుగుదల కారణంగా జరిగిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పిల్లల్లో దయ, పర్యావరణ సూత్రాలు బోధించే ఎస్.సి.పి. ప్రారంభం

### దేశవ్యాప్తంగా 17 నగరాల్లో విద్యార్థుల్లో మార్పు ఆవిష్కరణ



కార్టూన్ నెట్‌వర్క్ మరియు పోగో కలిసి 18వ ఎడిషన్ స్కూల్ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించాయి. దేశంలోని 17 నగరాల్లోని 1,400 పాఠశాలల్లో ఒక మిలియన్ మందికిపైగా విద్యార్థులను చేరుకునే లక్ష్యంతో, ఈ కార్యక్రమం పిల్లలలో దయ మరియు పర్యావరణ మార్పు వంటి విలువలను బోధించడానికి రూపుదిద్దుకుంది. చిన్నపిల్లల ఇష్టమైన పాత్రలతో ఛోటా భీమ్, లిటిల్ సింఘం, బాలరాం ద్వారా 'పోగో హీరోస్ ఆఫ్ కైండ్నెస్' థీమ్ విద్యార్థులలో ప్రేమ, అనురాగం, సహానుభూతి విలువలను ప్రోత్సహిస్తోంది.ఇదే సమయంలో, 'కార్టూన్ నెట్‌వర్క్ బైట్స్ ఆఫ్ టుమారో' థీమ్ ద్వారా పర్యావరణ సంరక్షణపై అవగాహన కలిగిస్తూ, విద్యార్థులను భవిష్యత్ మార్గదర్శకులుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని పలు ప్రముఖ బ్రాండ్లు ప్రాయోజించాయి, ఇందులో సన్‌ఫీస్ట్ యిప్పీ, యార్క్ II, డెట్టాల్, అమెజాన్ ఇండియా వంటి సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. ఆగస్టులో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వచ్చే వారాల్లో మరిన్ని నగరాల్లో చేరుతుంది, పాఠశాలల గదుల్లో ఆనందం, విలువలు మరియు స్ఫూర్తిని తీసుకెళ్తుంది.


## ఫోన్‌పే హోమ్ ఇన్సూరెన్స్ రూ.181కే ప్రారంభం

### ఇప్పుడు ఇంటిని 20+ ప్రమాదాలనుంచి కాపాడండి

ఫోన్‌పే తాజాగా హోమ్ ఇన్సూరెన్స్ సేవను ప్రారంభించింది. కేవలం రూ.181 (జీఎస్టీ సహా)తో ప్రారంభమయ్యే ఈ ప్లాన్ ద్వారా, వినియోగదారులు తమ ఇంటి నిర్మాణాన్ని మరియు లోపలి వస్తువులను రూ.10 లక్షల నుంచి రూ.12.5 కోట్ల వరకు బీమా చేయించుకోవచ్చు. ఈ పాలసీ 20కి పైగా ప్రమాదాలను ు అగ్నిప్రమాదం, వరదలు, భూకంపాలు, దొంగతనాలు వంటి వాటిని కవర్ చేస్తుంది. హోమ్ లోన్ ఉన్నవారికే కాకుండా, హోమ్ లోన్ లేకుండా ఉన్నవారూ ఈ పాలసీని పొందవచ్చు.ఈ ఇన్సూరెన్స్ సేవ పూర్తిగా డిజిటల్‌గా, ఫోన్‌పే యాప్‌లో చాలా తక్కువ టైమ్‌లో పొందొచ్చు. దరఖాస్తు ప్రక్రియలో ఎలాంటి డాక్యుమెంట్లు అవసరం లేదు మరియు ఇన్స్పెక్షన్ కూడా ఉండదు. బ్యాంకులు మరియు ఫైనాన్స్ సంస్థలు కూడా ఈ పాలసీని అంగీకరిస్తాయి. ఫోన్‌పే సీఈఓ విశాల్ గుప్తా తెలిపినట్టుగా, భారతీలోని ఇంటి కలలను కాపాడే దిశగా ఇది ముఖ్యమైన అడుగు. ఈ సేవ వినియోగదారులకు తక్కువ ధరలో, పూర్తి భద్రతను అందిస్తోంది.

## రెనాల్ట్ కిగర్: శక్తివంతమైన కొత్త రూపంతో విడుదల

### పెరుగుదల, టెక్నాలజీ, భద్రత కలిపిన స్టైలిష్ ఎస్‌యూవీ



రెనాల్ట్ ఇండియా, తన సరికొత్త కిగర్ మోడల్‌ను ఆగస్ట్ 25, 2025న విడుదల చేసింది. "రీథింక్ పెర్ఫార్మెన్స్" కాన్సెప్ట్ ఆధారంగా రూపొందించిన ఈ కొత్త కిగర్ 35కిపైగా నవీకరణలతో అందుబాటులోకి వచ్చింది. శక్తివంతమైన 100పిఎస్ టర్బో ఎంజిన్, మెరుగైన డిజైన్, నూతన సాంకేతికత, మరియు 21 ప్రమాణ భద్రతా ఫీచర్లతో పాటు, క్లాస్ లీడింగ్ ఫ్యూయల్ ఎఫిషియెన్సీని అందిస్తుంది. ఈ కారు రూ.6.29 లక్షల నుండి రూ.11.29 లక్షల మధ్య ధరల పరిధిలో విడుదలైంది. తాజా మోడల్‌లో ఓసిస్ యెలో, షాడో గ్రే వంటి రెండు కొత్త కలర్ ఆప్షన్‌లతో పాటు 7 రంగుల్లో లభ్యమవుతుంది.కిగర్ కొత్త మోడల్ టెక్నాలజీ పరంగా కూడా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. మల్టీవ్యూ కెమెరా, ఆటోమేటిక్ హెడ్‌ల్యాంప్స్, రెయిన్-సెన్సింగ్ వైపర్స్, 20.32 సెంటీమీటర్ల టచ్ స్క్రీన్ మరియు ఆర్కమీస్ 3డి సౌండ్ వంటి ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. భద్రత పరంగా 6 ఎయిర్‌బ్యాగ్స్, ఇఎస్పి, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ ఆంకరేజ్ వంటి అత్యుత్తమ రక్షణలతో కిగర్ మరింత నమ్మకాన్ని కలిగిస్తుంది. మూడు డ్రైవింగ్ మోడ్‌లు %-% ఈకో, నార్మల్, స్పోర్ట్ %-% మరియు మాన్యువల్, ఏఎంటీ, ఎక్స్-ట్రానిక్ సివిటి ట్రాన్స్మిషన్ ఎంపికలు ఈ కారు వినియోగదారులకు పూర్తి అనుకూలతను అందిస్తాయి.

## రచిత్ ప్రింట్స్ ఐపిఓ ధర ₹140 - ₹149

### సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు ఓపెన్



మీరట్ ఆధారిత రచిత్ ప్రింట్స్ లిమిటెడ్ తన ప్రాథమిక పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ)ని సెప్టెంబర్ 1, 2025న ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. బుక్ బిల్ట్ ఇష్యూ ద్వారా ₹140 నుండి ₹149 ధర శ్రేణిలో 13,08,000 ఈక్విటీ షేర్లు జారీ చేయనుంది. మొత్తం ₹19.5 కోట్ల సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న కంపెనీ, ఇందులో ₹9.5 కోట్లు పని మూలధనానికి, ₹4.4 కోట్లు ప్లాంట్ మరియు మెషినరీ కొనుగోలుకు, ₹1.32 కోట్లు రుణ చెల్లింపులకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనుంది. ఖంబట్టా సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ కాగా, మాశిత్ర సెక్యూరిటీస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తోంది.రచిత్ ప్రింట్స్ ప్రత్యేకమైన సిద్ధ పరికరాలకు అవసరమైన నేసిన మరియు ముద్రిత ఫ్యాబ్రిక్‌లను తయారు చేస్తుంది. స్లీప్‌వెల్, కుర్లాన్ వంటి ప్రముఖ బ్రాండ్లకు బిజినెస్-టు-బిజినెస్ (బి2బి) మోడల్‌లో ఉత్పత్తులను సరఫరా చేస్తుంది. ఆర్థిక సంవత్సరం 25లో కంపెనీ ₹41.70 కోట్ల ఆదాయాన్ని, ₹4.56 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ఉత్తర ప్రదేశ్‌లోని తమ యూనిట్ ద్వారా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో వ్యాపారం సాగిస్తోంది. కంపెనీకి టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ నుండి ఎమ్ఎస్ఎమ్ఈ సర్టిఫికేట్ కూడా లభించాయి.

## అమెజాన్, హెచ్‌సిఎల్ కలిసి 40 కొత్త కేంద్రాలు ప్రారంభం

### డెలివరీ పార్ట్‌నర్లకు ఉచిత వసతులతో ఆశ్రయ కేంద్రాలు



ఉత్సవ కాలానికి ముందు, అమెజాన్ ఇండియా హెచ్‌పిసిఎల్ తో కలిసి దేశవ్యాప్తంగా 40 కొత్త ఆశ్రయ కేంద్రాలను ప్రారంభించింది. ఇందులో భాగంగా, ఢిల్లీలోని రోహిణిలో జరిగిన తాజా కేంద్ర ప్రారంభోత్సవంలో లోక్‌సభ సభ్యుడు శ్రీయోగేంద్ర చందోలియా పాల్గొన్నారు. ఈ కేంద్రాల్లో ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి గదులు, త్రాగునీరు, మొబైల్ ఛార్జింగ్, శుభ్రమైన టాయిలెట్లు, ప్రాథమిక చికిత్స కిట్లు వంటి అవసరమైన సదుపాయాలను అందిస్తున్నారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా 13 నగరాల్లో మొత్తం 65 ఆశ్రయ కేంద్రాలు కొనసాగుతుండగా, 2025 చివరికి 100 కేంద్రాల లక్ష్యానికి అమెజాన్ ముందుకు సాగుతోంది.ఈ ఆశ్రయ కేంద్రాలను ఉపయోగించేందుకు అన్ని ఈ-కామర్స్ డెలివరీ పార్ట్‌నర్లు అర్హులు, కేవలం అమెజాన్ కోసం పనిచేసేవారికే కాకుండా ఇతర సంస్థల డెలివరీ బాయ్స్‌కూ ఇది ఉచితంగా అందుబాటులో ఉంటుంది. ఇది బిజీ ట్రాఫిక్, తక్కువ విశ్రాంతి, ప్రతికూల వాతావరణం వంటి సమస్యలతో ఎదురు చూసే గిగ్ వర్కర్లకు ఉపశమనం కలిగించేందుకు తీసుకున్న కీలక చర్యగా అమెజాన్ పేర్కొంది. త్వరలో వచ్చే పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, అమెజాన్ ఇప్పటికే 1.5 లక్షలకుపైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలను సృష్టించగా, వీటిలో మహిళలు, దివ్యాంగులకు కూడా ఎక్కువ ప్రాధాన్యత కల్పించింది.

## టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ ఐపిఓ: భారీ విస్తరణకు ప్రణాళిక

### ఇన్నా కంపెనీ ₹279 కోట్లు ఆదాయం నమోదు చేసింది

టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ లిమిటెడ్, ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఒక బహుళకాల విభాగాల ప్రజా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, తన ఐపిఓ కోసం సెబీకి డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ పబ్లిక్ ఇష్యూలో 95,05,000 తాజా ఈక్విటీ షేర్ల విడుదలతో పాటు, 23,76,000 షేర్లను కంపెనీ కన్స్ట్రక్షన్ విక్రయించనున్నది. మొత్తం రాబడి నుండి ₹138 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన నిధులను జనరల్ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగిస్తారు. ఖంబట్టా సెక్యూరిటీస్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి.

# ఐటీ షేర్ల అండ.. లాభాలతో ముగిసిన మార్కెట్లు

### సెన్సెక్స్ 329 పాయింట్లు, నిఫ్టీ 97 ఎగబాకింది



ముంబయి: అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో దేశీయ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25వేల మార్క్‌కు మరింత చేరువైంది.

ఈ ఉదయం 81,501 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాస్త ఒడుదొడుకులు ఎదుర్కొంది. కానీ, దిగ్గజ రంగాల షేర్లలో కొనుగోళ్ల అండతో పుంజుకున్న సూచీ.. ఒక దశలో 81,799 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మళ్లీ ఒక్కకికి గురైనప్పటికీ.. లాభాలను నిలబెట్టుకోగలిగింది. నేటి మార్కెట్ సెషన్‌లో సెన్సెక్స్ 329.05 పాయింట్ల లాభంతో 81,635.91 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 24,894-25,021 మధ్య కదలాడింది. చివరకు 97.65 పాయింట్లు పెరిగి 24,967.75 వద్ద ముగిసింది.

పండగ సేల్స్.. ఫ్లిప్‌కార్ట్‌లో కొత్తగా 2.2 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు

డాలర్‌తో రూపాయి మారకం విలువ 6 పైసలు తగ్గి 87.58 వద్ద స్థిరపడింది. సెప్టెంబరులో అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో ఐటీ రంగ సూచీ 2.3శాతం మేర రాణించింది. రియల్టీ 0.7శాతం, లోహ రంగ సూచీ 0.6శాతం మేర పెరిగాయి. ఎ

నిఫ్టీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, హిందాల్కో ఇండస్ట్రీస్ షేర్లు లాభపడ్డాయి. ఆటోలో హోమ్స్టెల్స్, నెస్లే ఇండియా, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎస్‌బీఐ లైఫ్ షేర్లు నష్టపోయాయి.

## ఐఐఎం రాయపూర్ నాయకత్వ సదస్సు భవిష్య నాయకత్వానికి దారిదీపిక

### నాయకత్వ మార్గదర్శకత్వం పై విశ్లేషణతో ముగిసిన సదస్సు



ఐఐఎం రాయపూర్ నిర్వహించిన తొమ్మిదవ నాయకత్వ సదస్సు 2025, వివిధ పరిశ్రమల సీఎక్స్‌ఓలు, విధాన నిర్ణేతలు, ఉద్యమస్తులు మరియు ఆలోచన నాయకులను ఒకే వేదికపైకి తెచ్చింది. "సీఈఓ దిక్సూచి: భవిష్య సంస్థలకు సరిహద్దులు దాటే మార్గదర్శకత్వం" అనే అంశంపై జరిగిన ఈ రెండు రోజుల సదస్సులో, సుస్థిరత, వినియోగదారుల కేంద్రీకరణ మరియు ప్రజలపట్ల దృష్టి కలిగిన నాయకత్వం అవసరమని వక్తలు పునరుద్ఘాటించారు. ప్రముఖ అతిథులుగా పాల్గొన్న టాటా హిటాచి ఎండీ సందీప్ సింగ్, పెప్సికో ఇండియా ప్రతినిధి దీపికా రాఠోర్ వంటి నాయకులు, సాంకేతికతతో పాటు మానవ విలువల సమన్వయం అవసరమని వెల్లడించారు. ఈ సదస్సులో మొత్తం ఆరు ప్యానెల్ చర్చలు జరిగాయి, వీటిలో అంతరాయాలు, జియోపాలిటిక్స్, ప్రజల-కేంద్రీకృత వ్యూహాలు, టెక్నాలజీ-మనవ సంబంధం వంటి అంశాలు చర్చించబడ్డాయి. పలువురు పరిశ్రమ ప్రముఖులు ు కృష్ణ మిశ్రా, ప్రజ్ఞాల్ కామ్రా, అశీష్ కపూర్, ప్రీతి అహూజా, సీమా ఘోష్, నికేత్ గుప్తా తదితరులు ు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సదస్సు ద్వారా ఐఐఎం రాయపూర్, పరిశ్రమ మరియు విద్యా రంగాల మధ్య అనుసంధాన వేదికగా తన స్థానాన్ని మరింత బలంగా స్థాపించుకుంది.

# ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ యూజర్లకు షాక్..

### సెప్టెంబర్ 1 నుంచి న్యూ రూల్స్



దేశంలో అత్యధికంగా వాడే క్రెడిట్ కార్డుల్లో ఒకటి ఎస్‌బీఐ కార్డ్. ఇప్పటి వరకు ఈ కార్డ్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్, బిల్లు చెల్లింపులు, టికెట్లు బుక్ చేసుకోవడం, గేమింగ్ లావాదేవీలు చేస్తే ప్రతీ రూపాయికి రివార్డ్ పాయింట్లు వచ్చేవి. ఆ పాయింట్లను మళ్లీ షాపింగ్‌కి, రుణాన్ని క్లియర్ చేసుకోవడానికి వాడుకునే సౌకర్యం ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారబోతోంది. వచ్చే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఎస్‌బీఐ కార్డ్ ఒక కొత్త నియమాన్ని అమలు చేయబోతోంది.

ఇకపై డిజిటల్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై చేసే లావాదేవీలకు, అలాగే ప్రభుత్వానికి సంబంధించిన చెల్లింపులపై ఎలాంటి రివార్డ్ పాయింట్లు ఇవ్వబడవు. అంటే, ఎవరు ఆన్‌లైన్ గేమ్స్‌కి క్రెడిట్ కొనుగోలు చేసినా, లేదా ప్రభుత్వ వెబ్‌సైట్లల్లో పన్ను బిల్లులు, ఫీజులు చెల్లించినా, ఆ మొత్తం మీద ఒక్క రూపాయి రివార్డ్ పాయింట్ కూడా లభించదు. ఇప్పటివరకు లాభంగా భావించిన ఈ రివార్డ్ పద్ధతి ఇక వినియోగదారులకు ఉపయోగపడదు.

ఈ కొత్త రూల్స్ ముఖ్యంగా లైఫ్‌స్టైల్ హోమ్ సెంటర్ ఎస్‌బీఐ కార్డ్ సెలెక్ట్, లైఫ్‌స్టైల్ హోమ్ సెంటర్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్ కలిగిన వారికి మాత్రమే వర్తిస్తాయి. అంటే ఈ మూడు కార్డ్ హోల్డర్స్‌పై నేరుగా ప్రభావం చూపబోతున్నాయి. అంతేకాదు, రివార్డ్ పాయింట్లను రిడీమ్ చేసేటప్పుడు 99 రూపాయలు ఫ్లస్ టాక్స్‌ను తప్పనిసరిగా చెల్లించాల్సిందే. ఫిజికల్ ప్రొడక్ట్స్ లేదా స్టేట్‌మెంట్ క్రెడిట్ కోసం పాయింట్లు వాడినా, ఆ ఫీజు ఎలాంటి మినహాయింపు లేకుండా వసూలవుతుంది. అలాగే, రివార్డ్ పాయింట్లను ఒక్కో కార్డ్‌కి పరిమితం అవుతాయి. ఒక కార్డ్ మీద సంపాదించిన పాయింట్లను మరొక కార్డ్‌కి ట్రాన్స్‌ఫర్ చేసుకోవడం అసలు సాధ్యం కాదు.

రుణాలను తీర్చుకోవాలంటే కనీసం 2000 పాయింట్ల మల్టిపుల్‌గా మాత్రమే ఉపయోగించాలి. అంటే 1999 పాయింట్లు ఉన్నా వాటిని వాడలేం, తప్పనిసరిగా 2000 దాకా. ఇలాంటివి ఎస్‌బీఐ మాత్రమే కాదు, ఇతర బ్యాంకులు కూడా చేస్తున్నాయి. ఇప్పటికే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ జూలై 1 నుంచి ఆన్‌లైన్ స్కిల్ బేస్డ్ గేమింగ్ లావాదేవీలకు రివార్డ్ పాయింట్లు ఇవ్వడం ఆపేసింది. దీని వలన కార్డ్ హోల్డర్స్ ఆశించే లాభాలు కాస్త తగ్గిపోతున్నాయి. మొత్తానికి, ఇకపై ఆన్‌లైన్ గేమింగ్‌కి డబ్బులు ఖర్చు చేసినా, ప్రభుత్వ బిల్లులు కార్డ్‌తో చెల్లించినా, వినియోగదారులకు ఎలాంటి రివార్డ్ పాయింట్లు రావు. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ హోల్డర్స్ తప్పక తెలుసుకోవాల్సిన మార్పు ఇదే.

# బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్

### పాలసీదారులకు షాక్-సెప్టెంబరు 1 నుంచి వారికి క్యాష్ లెస్ ట్రీట్ మెంట్ కట్!

ఇప్పుడు గడువు ముగిసిన ఒప్పందాల కింద సంవత్సరాల క్రితం అంగీకరించిన సుంకాలను మరింత తగ్గించాలని ఆస్పత్రులపై ఒత్తిడి తెచ్చిందని అనేక హాస్పిటల్స్ నుంచి ఫిర్యాదులు అందాయని వెల్లడించింది. కాగా, ఏహెచ్‌పీఐ నిర్ణయంపై బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ స్పందించింది. ఈ నిర్ణయం తమను ఆశ్చర్యపరిచిందని, కస్టమర్ల ప్రయోజనాలకు అనుగుణంగా ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి అసోసియేషన్‌తో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది.

బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పాలసీదారులకు బ్యాడ్ న్యూస్. ఈ పాలసీదారులకు నగదు రహిత చికిత్స (క్యాష్ లెస్ ట్రీట్ మెంట్) సౌకర్యాలను నిలిపివేయాలని అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏహెచ్‌పీఐ) తమ సభ్యులను కోరింది.

ఈ నిర్ణయం సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం సహజంగా, ఒత్తిడి లేని వైద్య సంరక్షణ కోసం ఆరోగ్య బీమాపై ఆధారపడే పెద్ద సంఖ్యలో కుటుంబాలను ప్రభావితం చేయనుంది.

**అసలేం జరిగిందంటే?**

దేశవ్యాప్తంగా ఉన్న ఆస్పత్రులు, ఆరోగ్య సంరక్షణ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏహెచ్‌పీఐ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. పెరుగుతున్న వైద్య ఖర్చులకు అనుగుణంగా బజాజ్ అలియాంజ్ హాస్పిటల్ రీయింబర్స్ మెంట్ రేట్లను సవరించడంలో విఫలమైందని అనేక ఆస్పత్రుల నుంచి ఏహెచ్‌పీఐ ఫిర్యాదులు అందాయి.

ఈ నేపథ్యంలో బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పాలసీదారులకు సెప్టెంబరు 1 నుంచి నగదు రహిత చికిత్స సౌకర్యాలను నిలిపివేయాలని ఏహెచ్‌పీఐ నిర్ణయం తీసుకుంది.

**స్పందించిన బీమా సంస్థ**

బజాజ్ అలియాంజ్ పెరుగుతున్న వైద్య ఖర్చులకు అనుగుణంగా ఆస్పత్రి రీయింబర్స్ మెంట్ రేట్లను సర్దుబాటు చేయలేదని ఏహెచ్‌పీఐ పేర్కొంది.

**బీమా కంపెనీకి లేఖ- అయినా నో రెస్పాన్స్**

దేశవ్యాప్తంగా ఉన్న 15,200 ఆస్పత్రులు ఏహెచ్‌పీఐ కింద ఉన్నాయి. దీని కింద పనిచేసే ఆస్పత్రులు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏకపక్ష నిర్ణయాలు, చెల్లింపుల ఆలస్యం, ప్రీ-ఆథరైజేషన్, ప్రీ-డిశ్చార్జ్ ఆమోదాలను జారీ చేయడానికి చాలా సమయం తీసుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశాయి.

ఈ క్రమంలో ఏహెచ్‌పీఐ గతంలో బజాజ్ అలియాంజ్‌కు లేఖ రాసినట్లు తెలుస్తోంది. అయితే, బీమా సంస్థ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పాలసీదారులకు నగదు రహిత చికిత్స సౌకర్యాలను నిలిపివేయాలని నిర్ణయించింది.

**భారీగా పెరుగుతున్న వైద్య ద్రవ్యోల్బణం**

పెరుగుతున్న ఖర్చులు, అధిక జీతభత్య ధరలు, వినియోగ వస్తువుల మెరుగైన వాటి కారణంగా వైద్య ద్రవ్యోల్బణం క్రమం తప్పకుండా ఏటా 7-8 శాతం హెచ్చుతగ్గులను లోనవుతుందని ఏహెచ్‌పీఐ డైరెక్టర్ జనరల్ గిరిధర్ జ్ఞానీ తెలిపారు. పాత రీయింబర్స్‌మెంట్ రేట్లతో పనిచేయడం అవరోధం కాదని, ఆ రేట్లు చాలా తక్కువని అభిప్రాయపడ్డారు.

ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఏహెచ్‌పీఐ నిర్ణయం తీసుకుంటుందని. మరోవైపు, ఈ ఏడాది ఆగస్టు 22 కేర్ హెల్త్ ఇన్సూరెన్స్‌కు కూడా ఇలాంటి హెచ్చరికనే అందజేసినట్లు ఏహెచ్‌పీఐ తెలిపింది. ఆ బీమా సంస్థ నుంచి స్పందన లేకపోతే, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ లబ్ధిదారులకు నగదు రహిత సేవలను కూడా నిలిపివేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

**పాలసీదారులకు ఇబ్బందే!**

బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పాలసీదారులకు నగదు రహిత చికిత్సను నిలిపివేస్తే రోగులకు కాస్త ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఇప్పటివరకు, పాలసీదారుడు నగదు రహిత బీమా ఉండటంతో నేరుగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందేవారు.

బీమాదారుడు నేరుగా వైద్య చికిత్స బిల్లులను చెల్లించేవాడు. ఇకపై బజాజ్ అలియాంజ్ పాలసీదారులు ముందస్తుగా వైద్యం కోసం డబ్బులు చెల్లించాలి. ఆ తర్వాత వారు రీయింబర్స్ మెంట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఇది ఒక సాధారణ మార్పులా అనిపించవచ్చు. కానీ అత్యవసర పరిస్థితుల్లో, పెద్ద మొత్తాలను తక్షణమే ఏర్పాటు చేయడం రోగుల కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తుంది.

# లోన్స్ కు లైన్ క్లియర్

### సిబిల్ స్కోర్ అవసరం లేదని కేంద్రం స్పష్టం



డబ్బులు అర్జెంటుగా అవసరమవుతున్నప్పుడు ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్ వద్ద అడుగుతాం. డబ్బు దొరక్కపోతే బ్యాంకులో లోన్ తీసుకునేందుకు రెడీ అవుతుంటాం. కానీ, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు అంత ఈజీగా లోన్స్ ఇవ్వవు. మంచి క్రెడిట్ స్కోర్ ఉంటేనే లోన్స్ మంజూరు చేస్తుంటాయి. లేదంటే లోన్ అప్లికేషన్స్ ను రిజెక్ట్ చేస్తుంటాయి. అయితే ఇదే విషయంపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది.

మొదటి సారి లోన్లు తీసుకునేవారికి మినిమమ్ సిబిల్ స్కోర్ ఉండాల్సిన అవసరం లేదని లోక్‌సభలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు.

ఆర్‌బీఐ మార్గదర్శకాలను ఉటంకిస్తూ, క్రెడిట్ స్కోర్ లేకపోయినా బ్యాంకులు రుణ దరఖాస్తులను తిరస్కరించకూడదని స్పష్టం చేశారు. కానీ, బ్యాంకులు దరఖాస్తుదారుల బ్యాక్‌గ్రౌండ్ చెకింగ్ చేయాలని సూచించారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు, ఒక్కో క్రెడిట్ రిపోర్ట్ కోసం వినియోగదారులు నుంచి రూ.100 కంటే ఎక్కువ వసూలు చేయకూడదని తెలిపారు.

ఇది ఫస్ట్ టైం లోన్ తీసుకోవాలనుకునే వ్యక్తులకు ఒక పెద్ద ఊరటగా చెప్పవచ్చు. ఇప్పటివరకు క్రెడిట్ స్కోర్ లేకపోవడం వల్ల చాలామంది వారి అవసరాలను తీర్చుకునేందుకు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు లేదా అధిక వడ్డీతో నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు) వైపు మొగ్గు చూపాల్సి వచ్చేది.

కానీ తాజాగా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చిన తర్వాత, బ్యాంకులు మరియు ఎన్‌బీఎఫ్‌సీలు వారి ఇంటర్నల్ మెంట్ మరియు బ్యాక్‌గ్రౌండ్ ఆధారంగా రుణాలను పరిశీలించవచ్చని అర్థమవుతోంది. ఇది ముఖ్యంగా విద్యార్థులు, నూతన ఉద్యోగులు, చిన్న వ్యాపార ప్రారంభించినవారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. అలాగే, సిబిల్ స్కోర్ వివరాల కోసం భారీగా డబ్బులు వసూలు చేసే ప్రైవేట్ యాప్స్, వెబ్‌సైట్ల వలన వినియోగదారులు మోసపోతున్నారు.

## రైజ్ - ఫాల్ షోతో అష్నీర్ గ్రోవర్ హోస్ట్‌గా


### విడుదలైన భారీ రియాలిటీ షో ప్రోమో.. హంగామా హమీ




అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ ఉచిత స్ట్రీమింగ్ సేవలో సెప్టెంబర్ 6 నుండి ప్రసారం కానున్న రైజ్ %అ% ఫాల్ రియాలిటీ షో ప్రోమో విడుదలైంది. 16 మంది సెలబ్రిటీలు %-% బాలీవుడ్, మ్యూజిక్, సోషల్ మీడియా, రాజకీయ, ఎంటర్‌ప్రెన్యూర్ రంగాలనుంచి వచ్చారు. అశ్నీర్ గ్రోవర్ హోస్ట్‌గా వ్యవహరించనున్న ఈ షోలో, రెండు విభిన్న ప్రపంచాలు %-% "రూలర్స్" (లగ్జరీ పెంట్‌హౌస్‌లో) మరియు "వర్కర్స్" (బేస్‌మెంట్‌లో బేసిక్ సదుపాయాలతో) మధ్య పవర్ స్ట్రగుల్ చూపించనున్నారు. అర్జున్ బిజ్లానీ, ధనశ్రీ వర్మ, కుబ్రా సైత్, కీకు శార్దా వంటి సెలబ్రిటీలు షోలో భాగం కానున్నారు.బనిజాయ్ ఏషియా నిర్మించిన ఈ షోలో రోజుకో కొత్త ట్విస్ట్, పాలిటిక్స్, హసలు, ఒత్తిళ్ల మధ్య అధికారానికి పోరు చూపించనున్నారు. 42 రోజుల పాటు ప్రతి రోజూ కొత్త ఎపిసోడ్ వస్తుంది. "16 మంది, రెండు ప్రపంచాలు, ఒక్క అధికార పోరు" అనే ట్యాగ్‌లైన్‌తో ప్రోమో షో బలాన్ని అద్భుతంగా బలిపరుస్తుంది. లక్స్ కోజీ, ఓరియంట్ ఎలక్ట్రిక్, హైయర్ వంటి బ్రాండ్లు భాగస్వాములుగా ఉన్నారు. ఎంఎక్స్ ప్లేయర్, అమెజాన్ యాప్, ఫైర్ టీవీ, మరియు ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ వేదికలపై ప్రసారం కానుంది.

## హైదరాబాద్‌లో మిన్త్రా ఎం-నౌ ప్రారంభం..

### ఇప్పుడు 30 నిమిషాల్లో ఫ్యాషన్ డెలివరీ సౌకర్యం




ఈ-కామర్స్ దిగ్గజం మిన్త్రా, వేగవంతమైన డెలివరీ సేవ 'ఎం-నౌ' ను హైదరాబాద్ నగరానికి విస్తరించింది. ఇప్పటికే బెంగళూరు, ముంబయి, ఢిల్లీ-ఎన్సీఆర్‌లో విజయవంతంగా సాగుతోన్న ఈ సేవ, హైదరాబాద్ లో ఇప్పుడు ప్రారంభమైంది. 30 నిమిషాల నుంచి మొదలయ్యే వేగవంతమైన డెలివరీ ద్వారా, వినియోగదారులు 500కు బ్రాండ్ల నుండి 8000 ట్రెండీ స్టైల్‌లను పొందవచ్చు. లీవీస్, మ్యాంగో, యుఎస్‌పిఏ, వెరో మోడా, బాటా, మేబెలిన్ వంటి బ్రాండ్లు ఇందులో భాగం. మిన్త్రా ఇప్పటికే దేశవ్యాప్తంగా 60కి పైగా దార్క్ స్టోర్‌లు ద్వారా ఈ సేవను విస్తరిస్తోంది. రాబోయే పండుగ సీజన్‌కు ముందు హైదరాబాద్‌లో ఈ విస్తరణ, నగరంలోని వేగంగా పెరుగుతున్న ఫ్యాషన్ వినియోగదారుల అవసరాన్ని ప్రతిఫలిస్తుంది. ఇటీవల మున్సిఫ్ రాఖీ పండుగ సందర్భంగా, గిఫ్టింగ్ కేటగిరీలో ఎం-నౌ 3 రెట్లు డిమాండ్, యాక్సెసరీస్ 5 రెట్లు వృద్ధి నమోదైంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం మిన్త్రా ఆర్డర్లలో నగరం వరకు 48 గంటల్లో డెలివరీ అవుతున్నాయి. ఇప్పుడు, ఎం-నౌ ద్వారా షాపింగ్‌లో వేగానికి కొత్త ప్రమాణాలు నెలకొల్పుతోంది.

## మహారాష్ట్రలో ₹320 కోట్ల విలువైన సోలార్ పంపుల ఆర్డర్


### 10.714 సోలార్ వాటర్ పంపుల కోసం ఒప్పందం



సిఆర్‌ఐ పంపులు అనుబంధ సంస్థ అయిన సిఆర్‌ఐ సోలార్, మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ నీటి సరఫరా కోసం ₹320 కోట్ల విలువైన 10,714 సోలార్ వాటర్ పంపుల (సోలార్ ఫోటోవోల్టాయిక్ వాటర్ పంపింగ్ సిస్టమ్స్ - ఎస్‌పీడబ్ల్యూపీఎస్) డిజైన్, సరఫరా, ఇన్‌స్టాలేషన్, మరియు కమిషనింగ్ కోసం ఎం.ఎస్.ఇ.డి.సి.ఎల్. (మహారాష్ట్ర రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ) నుంచి లెటర్ ఆఫ్ ఎంపానల్‌మెంట్ పొందింది. ఈ పంపుల సామర్థ్యం 3 హెచ్‌పి, 5 హెచ్‌పి, మరియు 7.5 హెచ్‌పి కాగా, ఇన్నో టెక్ ఆధారిత రిమోట్ మానిటరింగ్ సిస్టమ్ తో అమర్చబడి ఉంటాయి. 'మగెల్ త్యాలా సౌర కృషి పంప్ యోజన' కింద ఈ ప్రాజెక్టు అమలు అవుతుంది.ఈ ముందడుగు ద్వారా గ్రామీణ రైతులకు ప్రాధాన్యత కలిగిన సాగునీటి లభ్యతను మెరుగుపరచడం, పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడం మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం లక్ష్యం. సిఆర్‌ఐ ఇప్పటికే దేశవ్యాప్తంగా 1.81 లక్షల పైగా సోలార్ పంపులను విజయవంతంగా అమలు చేసి, 6,100 మిలియన్ యూనిట్ల విద్యుత్ పొదుపుతో పాటు 4.8 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల తగ్గింపును సాధించింది. 5 సంవత్సరాల వారంటీతో, మరమ్మత్తులు మరియు నిర్వహణను కూడా సంస్థ తీసుకుంటుంది.

## ఐటిసి హోటల్స్ స్టోరీ బ్రాండ్ వైనాడ్‌కి విస్తరణ

### కేరళలో తొలి స్టోరీ హోటల్ వైనాడ్‌లో ప్రారంభం



ఐటిసి హోటల్స్ లిమిటెడ్ తమ ప్రీమియం బుటిక్ బ్రాండ్ 'స్టోరీ'ను కేరళలో ప్రవేశపెడుతూ, వైనాడ్‌లోని బాణసుర సాగర్ డ్యామ్ ఒడ్డున ఉన్న వైనాడ్ సిల్వర్‌వుడ్స్' హోటల్‌ను స్టోరీ బ్రాండ్‌లోకి మార్చుకున్నట్లు ప్రకటించింది. సిల్వర్‌వుడ్స్‌తో వారిదైన %అ% రిసార్ట్‌తో ఒప్పందం కుదుర్చుకున్న ఈ హోటల్ 62 గదులతో ఉంది. పూర్తిస్థాయి పునరుద్ధరణ అనంతరం బ్రాండ్ స్టోరీగా తెరిచే అవకాశం ఉంది. ఈ ఒప్పందంతో కేరళలో స్టోరీ బ్రాండ్‌కి ఇదే తొలి ప్రాజెక్ట్ నిలిచింది. ఐటిసి హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ చద్దా ప్రకారం, కేరళ ప్రకృతి వైవిధ్యం మరియు సాంస్కృతిక వారసత్వం బ్రాండ్‌కు గొప్ప అవకాశాలను అందిస్తాయి. సిల్వర్‌క్రెస్ట్ ఎండీ జెన్నీ జాన్ మాట్లాడుతూ, ఈ హోటలును స్టోరీ బ్రాండ్‌గా తెరలేపడం గర్వకారణమని, ఇది స్థిరమైన పర్యాటకానికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఐటిసి హోటల్స్ దేశవ్యాప్తంగా 140కి పైగా హోటల్స్‌ను నిర్వహిస్తోంది.

## అందరికీ ఆరోగ్య బీమా లక్ష్యంగా హెల్త్ ఎక్స్‌ట్రా

### జెనరాలీ సెంట్రల్ బీమా కొత్త హెల్త్ ప్లాన్ ప్రారంభం

జెనరాలీ సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 'హెల్త్ బీమా లభించని వారికి ఉద్దేశంతో 'హెల్త్ ఎక్స్‌ట్రా' అనే సమగ్ర ఆరోగ్య బీమా ఉత్పత్తిని ప్రారంభించింది. ఇది ఆస్తమా, రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్యలు, షుగర్ వంటి ప్రీ-ఎగ్జిస్టింగ్ వ్యాధులకు కూడా కవరేజీని కల్పిస్తుంది. బీమా మొత్తం పది రెట్లు పెరిగేలా క్యుములేటివ్ బోనస్ బూస్టర్ లాంటి ప్రత్యేక లక్షణాలు దీనిలో భాగం కావడం విశేషం.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో జెనరాలీ తన నూతన బ్రాండింగ్ తర్వాత విడుదల చేసిన తొలి ఉత్పత్తిగా ఇది నిలిచింది. దేశవ్యాప్తంగా బ్యాంకుకి ఉన్న 4500 శాఖల ద్వారా గ్రామీణ మరియు సెమీ అర్బన్ మార్కెట్లలో దీన్ని విస్తరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ఆరోగ్య రక్షణ అందించడమే లక్ష్యంగా ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ వైపు ఇది ఒక విశిష్ట అడుగుగా నిలుస్తుంది.

## ఒడిశాలో విభోర్ స్టీల్ కొత్త ప్లాంట్ ప్రారంభం


### ఇఆర్‌డబ్ల్యూ, జిఐ పైపుల సరఫరా మొదలైంది



విభోర్ స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్ తమ కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్‌ను ఒడిశాలోని సుందర్‌గఢ్‌లో విజయవంతంగా ప్రారంభించింది. రూ. 119.83 కోట్ల పెట్టుబడితో నిర్మితమైన ఈ యూనిట్ 1.56 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఇఆర్‌డబ్ల్యూ, జిఐ పైపులు సహా క్రాష్ బారియర్లు, ట్రాన్స్‌మిషన్ టవర్లు, లైటింగ్ పోల్స్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేస్తుంది. జూలై 11న విద్యుత్ లభించడంతో వాణిజ్య ఉత్పత్తి మొదలయ్యింది.ఇటీవలే జరిగిన వృద్ధితో, కంపెనీ మొత్తం సామర్థ్యం మూడు ప్లాంట్ల ద్వారా 3.77 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. కొత్త ప్లాంట్ మార్జిన్‌లను మెరుగుపరచడమే కాకుండా, విదేశీ మార్కెట్లలోకి ప్రవేశించేందుకు కూడా దోహదపడుతుందని కంపెనీ చైర్మన్ విజయ్ కౌశిక్ తెలిపారు. కంపెనీ ఆర్థిక సంవత్సరం 25లో రూ. 996.38 కోట్ల ఆదాయం, రూ. 11.77 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. విభోర్ స్టీల్ ప్రధానంగా జిందాల్ స్టీల్ బ్రాండ్‌కి ఉత్పత్తులు తయారు చేస్తుంది.

## వికసిత్ భారత్ లక్ష్యానికి బ్యాంకింగ్ పెరుగుదల అవసరం

### నామినల్ జీడీపీ కంటే వేగంగా బ్యాంకింగ్ అభివృద్ధి




బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్, ఫిక్కీ, ఐబిఎ సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు భారత బ్యాంకింగ్ రంగం నామినల్ జీడీపీ కంటే 3%-%3.5 శాతం వేగంగా పెరగాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న వృద్ధి దశను ప్రగతిశీల నాయకత్వంగా మలచాలంటే, బ్యాంకింగ్ రంగం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ2.0), జనరేటివ్ ఏఐ సామర్థ్యాలను ఉపయోగించుకొని నూతన యుగాలకు ఎదురుపడాలని నివేదిక చెబుతోంది. అధిక విలువ ఉన్న సేవలను అందించాల్సి ఉంది.కార్పొరేట్ క్రెడిట్‌లో తిరిగి మల్లింపు, ఎంఎస్ఎంఈలు మరియు రిటైల్ లోన్‌లో డేటా ఆధారిత ఋణాల విశ్లేషణ, సైబర్-క్లైమేట్ రిస్క్‌లకు కొత్త యుటిలిటీల ఏర్పాటుతో పాటు జెనాఐ ఆధారిత కాంప్లైన్స్ ప్రాడక్టివిటీ పెంపు కీలకంగా మారుతున్నాయి. డిజిటల్ ఫ్రిక్షన్ తగ్గించడంలో, సంపూర్ణ డిజిటల్ అనుభవం కల్పించడంలో బ్యాంకులు ముఖ్యపాత్ర పోషించాలి. బ్యాంకింగ్ రంగం అభివృద్ధి చెందితేనే, భారత్ యొక్క దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించే దిశగా ముందుకుసాగుతుంది.బ్యాంకింగ్ రంగంలో మరింత సులభతరం చేస్తూ, సరళమైన, వ్యక్తిగతీకరించిన సేవలను అందించే దిశగా ప్రయాణించాల్సిన సమయం ఇది.

# 2050 నాటికి బ్లూ పసిఫిక్ ఖండం

- మిషన్ లైఫ్ కోసం ఫిజి ప్రధాని రబుకాతో ప్రధాని మోడీ చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాలపై చర్చ
- ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారింపు
- ఫిజీ ప్రధాని వెంట ఆరోగ్య మరియు వైద్య సేవల మంత్రి ఆంటోనియో లాలబాలు
- ఫిజి రిపబ్లిక్ ప్రభుత్వ సీనియర్ అధికారుల బృందంతో భారత అధికారులు చర్చలు

న్యూఢిల్లీ: : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఫిజి ప్రధాని సితివేని లిగమమడ రబుకాతో విస్తృత చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు దక్షిణ పసిఫిక్ దేశ ప్రధానమంత్రిగా రబుకాకు ఇది తొలి పర్యటన.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు, ఫిజి రిపబ్లిక్ ప్రధాన మంత్రి శ్రీ సితివేని రబుక 2025 ఆగస్టు 24 నుండి 26 వరకు భారత గణతంత్రానికి అధికారిక పర్యటన చేశారు. ప్రస్తుత హోదాలో తొలిసారి భారతదేశానికి వచ్చిన ప్రధాన మంత్రి రబుక న్యూఢిల్లీని సందర్శించారు. ఆయన భార్య, ఆరోగ్య మరియు వైద్య సేవల మంత్రి ఆంటోనియో లాలబాలుబీ మరియు ఫిజి రిపబ్లిక్ ప్రభుత్వ సీనియర్ అధికారుల బృందంతో కలిసి ఉన్నారు. రెండు దేశాలు బలమైన సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలను కలిగి ఉన్నాయి. 1879లో బ్రిటిష్ వారు భారతీయ కార్మికులను ఒప్పందం కింద ఫిజికి తీసుకెళ్లినప్పుడు ఫిజితో భారతదేశ సంబంధాలు ప్రారంభమయ్యాయి.

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజి పర్యటన ఒక సంవత్సరం తర్వాత రబుకా భారతదేశంలో పర్యటిస్తున్నారు. ప్రధానమంత్రి రబుకా పర్యటన భారత్, ఫిజీ దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న శాశ్వత సంబంధాలను నొక్కి చెబుతుంది.

ఇరు దేశాల మధ్య అన్ని రంగాలలో ద్వైపాక్షిక సంబంధాన్ని మరింత బలోపేతం చేయడానికి, దగ్గరి వ్యక్తుల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి రెండు దేశాల ఉన్న నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుందని చెబుతున్నారు.ప్రధాన మంత్రి మోదీ ప్రధాన మంత్రి రబుకను మరియు ఆయన ప్రతినిధి బృందాన్ని హృదయపూర్వకంగా స్వాగతించారు. నాయకులు ద్వైపాక్షిక విషయాల యొక్క పూర్తి స్పెక్ట్రం మరియు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై సమగ్రమైన మరియు భవిష్యత్తు దృష్టితో చర్చలు జరిపారు. సంబంధం వృద్ధి చెందడం పట్ల ఇరువురు నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు మరియు రక్షణ, ఆరోగ్యం, వ్యవసాయం, వ్యవసాయ-ప్రాసెసింగ్, వాణిజ్యం మరియు పెట్టుబడి, చిన్న మరియు మధ్యతరహా సంస్థల అభివృద్ధి, సహకార సంస్థలు, సంస్కృతి, క్రీడలు, విద్య మరియు నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో విస్తృత ఆధారిత, సమగ్రమైన మరియు భవిష్యత్తు దృష్టితో కూడిన భాగస్వామ్యాన్ని నిర్మించాలనే వారి సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

ఇటీవలి సంవత్సరాలలో ద్వైపాక్షిక మార్పిడులలో వచ్చిన ఊపును నాయకులు సంతృప్తితో గుర్తించారు, వాటిలో ఆగస్టు 2024లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము తొలిసారిగా ఫిజికి చేసిన చారిత్రాత్మక పర్యటన కూడా ఉంది. ఫిబ్రవరి 2023లో ఫిజిలోని నాడిలో 12వ ప్రపంచ హిందీ సదస్సు విజయవంతంగా నిర్వహించడాన్ని వారు గుర్తు చేసుకున్నారు, ఇది భారతదేశం మరియు ఫిజి మధ్య ఉమ్మడి భాషా మరియు సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకుంది. భారతదేశం మరియు ఫిజి మధ్య లోతైన మరియు దీర్ఘకాలిక సంబంధాన్ని మరియు బలమైన వ్యక్తుల మధ్య సంబంధాలను నాయకులు పునరుద్ఘాటించారు. 1879 మరియు 1916 మధ్య ఫిజికి వచ్చిన 60,000 మందికి పైగా భారతీయ ఒప్పంద కార్మికులు, ఫిజి యొక్క బహుళ సాంస్కృతిక గుర్తింపు, వైవిధ్యభరితమైన సమాజం మరియు ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో గిర్మితియాల సహకారాన్ని వారు గుర్తించారు. 2025 మే నెలలో జరిగిన 146వ గిర్మిట్ దినోత్సవ స్మారక కార్యక్రమంలో పాల్గొనడానికి విదేశాంగ మరియు జౌళి శాఖ సహాయ మంత్రి శ్రీ పబిత్ర మార్గెరిటా ఫిజి రిపబ్లిక్ పర్యటనను ప్రధాన మంత్రి రబుకా అభినందించారు. జూలై 2025లో జరిగిన 6వ రౌండ్ విదేశాంగ కార్యాలయ సంప్రదింపుల విజయవంతమైన సమావేశాన్ని నాయకులు గుర్తించారు, ఇది పురోగతిని సమీక్షించడానికి మరియు సహకారానికి కొత్త రంగాలను గుర్తించడానికి ఒక ముఖ్యమైన వేదికను అందించింది.

ఉగ్రవాదంపై సహకారాన్ని బలోపేతం చేయడానికి మరియు అన్ని రూపాలు మరియు వ్యక్తీకరణలలో ఉగ్రవాదాన్ని ఖండించడానికి ఇరువురు నాయకులు అంగీకరించారు. 26 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఇరువురు నాయకులు తీవ్రంగా ఖండించారుబీ ఉగ్రవాదాన్ని సున్నా సహనాన్ని పునరుద్ఘాటించారు మరియు ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలను తిరస్కరించారు. తీవ్రవాదాన్ని ఎదుర్కోవాల్సిన అవసరాన్నిబీ ఉగ్రవాదానికి ఆర్థిక సహాయం అందించడాన్ని ఎదుర్కోవడాన్నిబీ ఉగ్రవాద ప్రయోజనాల కోసం కొత్త మరియు ఉద్భవిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాల దోపిడీని నిరోధించడాన్ని మరియు ఉమ్మడి ప్రయత్నాలు మరియు సామర్థ్య నిర్మాణం ద్వారా ఉగ్రవాద నియామకం మరియు అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కోవాల్సిన అవసరాన్ని రెండు దేశాలు అంగీకరించాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి యుఎన్ మరియు ఇతర బహుపాక్షిక వేదికలలో కలిసి పనిచేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.



భారతదేశం యొక్క మిషన్ లైఫ్ మరియు బ్లూ పసిఫిక్ ఖండం కోసం 2050 వ్యూహం స్ఫూర్తితో వాతావరణ చర్య, స్థితిస్థాపకత నిర్మాణం మరియు స్థిరమైన అభివృద్ధికి నాయకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ సౌర కూటమి , విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల కూటమి మరియు గ్లోబల్ బయోఫ్యూయల్స్ అలయన్స్ లో ఫిజి సభ్యత్వాన్ని ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు. ఐఎస్ఏ లో పెరుగుతున్న సహకారాన్ని నాయకులు స్వాగతించారు, ఐఎస్ఏ తో త్రైపాక్షిక అవగాహన ఒప్పందం ద్వారా ఫిజి నేషనల్ యూనివర్శిటీలో స్టార్ -సెంటర్ను ఏర్పాటు చేయడం మరియు ఫిజిలోని ప్రాధాన్యతా రంగాలలో సౌర విస్తరణను స్కేల్ చేయడానికి దేశ భాగస్వామ్య ఫ్రేమ్వర్క్పై సంతకం చేయడం వంటివి ఇందులో ఉన్నాయి. సాంకేతిక సహాయం, సామర్థ్య నిర్మాణం మరియు ప్రపంచ వేదికలపై వాదన ద్వారా సిడిఆర్ఐ ఫ్రేమ్వర్క్లో ఫిజి జాతీయ స్థితిస్థాపకత లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి భారతదేశం యొక్క నిబద్ధతను ప్రధాన మంత్రి మోదీ పునరుద్ఘాటించారు.గ్లోబల్ బయోఫ్యూయల్స్ అలయన్స్ ఫ్రేమ్వర్క్లో స్థిరమైన ఇంధన పరిష్కారంగా బయో ఇంధనాలను ప్రోత్సహించడానికి నాయకులు తమ ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ కూటమి వ్యవస్థాపకులు మరియు క్రియాశీల సభ్యులుగా, ఇంధన భద్రతను పెంచడంలో, గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడంలో మరియు సమ్మిళిత గ్రామీణాభివృద్ధిని పెంపొందించడంలో జీవ ఇంధనాల కీలక పాత్రను ఇరుపక్షాలు నొక్కిచెప్పాయి. ఫిజిలో స్థిరమైన జీవ ఇంధన ఉత్పత్తి మరియు విస్తరణకు మద్దతుగా సామర్థ్య నిర్మాణం, సాంకేతిక సహాయం మరియు విధాన చట్రాలపై సహకారాన్ని బలోపేతం చేయడానికి కూడా వారు అంగీకరించారు.ద్వైపాక్షిక వాణిజ్యంలో స్థిరమైన వృద్ధిని నాయకులు గుర్తించారు మరియు భారతదేశం మరియు ఫిజి మధ్య వాణిజ్యం మరియు పెట్టుబడులకు గణనీయమైన ఉపయోగించబడని సామర్థ్యాన్ని గుర్తించారు. ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత ఏకీకృతం చేయడానికి, వాణిజ్య దస్త్రాలను వైవిధ్యపరచడానికి మరియు సరఫరా గొలుసుల స్థితిస్థాపకతను పెంచడానికి పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో రంగాల సహకారాన్ని మరింతగా పెంచుకోవాలనే ఉద్దేశ్యాన్ని వారు వ్యక్తం చేశారు. ఫిజి ప్రభుత్వం భారతీయ నెయ్యికి మార్కెట్ యాక్సెస్ మంజూరు చేయడాన్ని ప్రధానమంత్రి మోదీ స్వాగతించారు.



## పాకిస్థాన్-బంగ్లాదేశ్‌ల మధ్య ఆరు కీలక ఒప్పందాలు



ఢాకా :పాకిస్థాన్బం-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు మెరుగు పడుతున్నాయి. 13 ఏళ్ల తర్వాత పాక్ విదేశాంగ మంత్రి బంగ్లాదేశ్ లో పర్యటించారు. ఈ సందర్భం గానే ఇరు దేశాల మధ్య ఆరు కీలక ఒప్పందాలు కుదిరాయి. వీటిలో దౌత్యవేత్తలకు వీసా రహిత ప్రయాణం, వాణిజ్య సహకారం కోసం ఉమ్మడి కార్యాచరణ బృందం ఏర్పాటు వంటివి ఉన్నాయి. బంగ్లాదేశ్ విద్యార్థులకు పాకిస్థాన్‌లో ఉన్నత విద్య కోసం 500 స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నారు. అయితే 1971 మారణకాండకు పాకిస్థాన్ క్షమాపణ చెప్పాలని బంగ్లాదేశ్ కోరుతోంది.దశాబ్దాల పాటు ఉద్రిక్తతలు, చారిత్రక వైరుధ్యాలతో దూరంగా ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు ఇప్పుడు కొత్త దిశగా పయనిస్తున్నాయి. ఇటీవల పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ బంగ్లాదేశ్‌లో జరిపిన చారిత్రక పర్యటన ఈ రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. 13 ఏళ్ల తర్వాత పాక్ విదేశాంగ మంత్రి స్థాయిలో జరిగిన ఈ ఉన్నత స్థాయి పర్యటనలో.. ఇరు దేశాల మధ్య ఆరు కీలక ఒప్పందాలు కుదిరాయి. భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు క్షీణించిన తర్వాత నుంచి పాకిస్థాన్.. బంగ్లాతో చేతులు కలుపుతోంది. ముఖ్యంగా బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా ఆ దేశం వదిలి ఇండియాకు వచ్చి ప్రస్తుతం ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత షేక్ హసీనాను వారి దేశానికి తిరిగి పంపించమంటూ గొడవ చేస్తున్నారు. ఇలా భారత్-బంగ్లా సంబంధాలు క్షీణించగా.. పాకిస్థాన్ బంగ్లాదేశ్‌తో బంధాన్ని మరింత బలపరుచుకుంది. అందులో భాగంగానే తాజాగా ఆరు కీలక ఒప్పందాలు చేసుకుంది. అందులో మొదటిది దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులకు వీసా రహిత ప్రయాణానికి సంబంధించిన ఒప్పందం. ఇది రెండు దేశాల మధ్య రాకపోకలను సులభతరం చేయడమే కాకుండా అధికారిక స్థాయిలో పరస్పర అవగాహనను, నమ్మకాన్ని పెంచడానికి దోహదపడుతుంది.

ఈ ఒప్పందాలతో పాటు మరో ఐదు కీలకమైన ఒప్పందాలు కూడా జరిగాయి. అందులో వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని పెంపొందించేందుకు ఒక ఉమ్మడి కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇది ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేయడానికి, వాణిజ్యపరమైన అడ్డంకులను తొలగించడానికి ఒక వేదికగా పనిచేస్తుంది. అలాగే దౌత్య శిక్షణ, విద్యా సంబంధిత మార్పిడి కార్యక్రమాలకు సంబంధించి కూడా రెండు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరాయి. పాకిస్థాన్-బంగ్లాదేశ్ విదేశాంగ సేవా అకాడమీల మధ్య సహకారం, అలాగే ఇరు దేశాల వార్తా సంస్థలైన "అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్థాన్ కార్పొరేషన్", "బంగ్లాదేశ్ సాంగ్బాద్ సాంగ్స్థా"ల మధ్య సహకారం పెంపొందించుకోవాలని నిర్ణయించారు. దీని ద్వారా ప్రజలకు సమాచారాన్ని మరింత పారదర్శకంగా అందించే అవకాశం ఉంది.

## నేడు పీఎంఓలో కీలక భేటీ..!

### ట్రంప్ 50శాతం టారిఫ్లపై చర్చకు అవకాశం

దిల్లీ: రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం టారిఫ్లు అమల్లోకి రానున్నాయి. దీనికి ఒకరోజు ముందు ఆగస్టు 26న మంగళవారం ప్రధానమంత్రి కార్యాలయంలో అత్యున్నత స్థాయి సమావేశం జరగనుంది. టారిఫ్ల వల్ల భారత ఎగుమతులపై పడే ప్రభావం గురించి ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీకి ప్రధాన కార్యదర్శి ఈ సమావేశానికి నేతృత్వం వహించనున్నారు. గతంలో విధించిన 25 శాతం టారిఫ్లు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా.. అదనంగా విధించిన 25శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అత్యున్నత స్థాయి భేటీకి సిద్ధమైంది. ఇప్పటికే వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ.. దేశీయ ఎగుమతిదారులు, ఎగుమతి సమాఖ్య మండలి సభ్యులతో చర్చలు జరుపుతోంది. టారిఫ్ల ప్రభావం తీవ్రంగా ఉండే కొన్ని రంగాలకు మద్దతిచ్చేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్రం భావిస్తోంది. మరోవైపు, సుంకాల ప్రభావాన్ని తట్టుకునేలా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ను అందుబాటులోకి తేవాలని ఎగుమతిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై మంగళవారం నాటి సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.



## ఎక్కడ తక్కువ రేట్ ఉంటే అక్కడే కొంటాం'

- చముపు కొనుగోళ్లు- భారత్ కీలక వ్యాఖ్యలు!
- ట్రంప్ నిర్ణయం అసమంజసం, అన్యాయం, అహేతుకం
- రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు
- భారత్ కలిసి పనిచేసినందు వల్లే అంతర్జాతీయ ముడి చమురు మార్కెట్ నిలకడగా ఉందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : రష్యా నుంచి ముడి చమురును కొంటున్నందుకు భారత్పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన మరో 25 శాతం దిగుమతి సుంకం బుధవారం (ఆగస్టు 27) నుంచి అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో ట్రంప్కు దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చేలా రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తక్కువ రేటు ఎక్కడుంటే అక్కడే భారతీయ కంపెనీలు ముడి చమురును కొంటాయని, ఇప్పుడు అదే జరుగుతోందని, ఇకపైనా అదే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ 'టాస్' కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వినయ్ కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు.

రష్యా నుంచి ముడి చమురును కొంటున్నందుకు భారత్పై అదనంగా మరో 25 శాతం దిగుమతి సుంకాన్ని విధించాలనే అమెరికా నిర్ణయం అసమంజసం, అన్యాయం, అహేతుకమని వినయ్ కుమార్ అన్నారు. దేశంలోని 140 కోట్ల మందికిపైగా భారతీయులకు ఇంధన భద్రతను కల్పించడంపైనే భారత్ ప్రధాన ఫోకస్ ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. భారత్పై అమెరికా 50 శాతం దిగుమతి సుంకాలను విధించిన నేపథ్యంలో, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం భారత సర్కారు అవసరమైన చర్యలను మొదలు పెట్టిందన్నారు. రష్యా సహా పలు దేశాలతో భారత్ కలిసి పనిచేసినందు వల్లే అంతర్జాతీయ ముడి చమురు మార్కెట్ ఇప్పటికీ నిలకడగా ఉందని వినయ్ కుమార్ గుర్తు చేశారు.రష్యా, భారత్ ద్వైపాక్షిక సంబంధాలు అనేవి ఇరుదేశాల ఉమ్మడి ప్రయోజనాలతో ముడిపడి ఉన్నాయని వినయ్ కుమార్ తెలిపారు. వాణిజ్యం (ఎగుమతి, దిగుమతులు) అనేది కమర్షియల్ అంశాల ప్రాతిపదికన జరుగుతుందని, ఆ లెక్కన చౌకగా లభించే చోటు నుంచే భారతీయ కంపెనీలు ముడిచమురును కొంటాయన్నారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో పాటు పలు ఐరోపా దేశాలు నేటికీ రష్యాతో వాణిజ్యాన్ని కంటిన్యూ చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

**భారత్, రష్యా లావాదేవీలు సొంత కరెన్సీల్లోనే**

'రష్యా నుంచి భారత్కు సాఫీగా ముడి చమురు అందుతోంది. ఇప్పుడు చెల్లింపు సంబంధిత అవాంతరాలు కూడా ఏమీ లేవు. ఎందుకంటే భారత్, రష్యాలు తమతమ దేశాల కరెన్సీల్లోనే లావాదేవీలు జరుపుతున్నాయి. రాబోయే రోజుల్లో రష్యాకు ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు, ఆటోమొబైల్స్, వాహనాల విడిభాగాలు, వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్పత్తులు, నిర్మాణరంగ మెటీరియల్, ఐటీ ఉత్పత్తులు, ఫోన్లను ఎగుమతి చేసే అంశంపై భారత్ ఫోకస్ పెట్టింది. చాలాపెద్ద కంపెనీలు ఇప్పుడు భారత్లోనే ఇవన్నీ తయారు చేస్తున్నాయి. ఇకపైనా మరిన్ని కంపెనీలను దేశంలోకి ఆహ్వానిస్తాం. గత కొన్నేళ్లలో భారత్-రష్యా వాణిజ్యం గణనీయంగా పెరిగింది. అయితే అందుబాటులో ఉన్న మార్కెట్ సామర్థ్యం కంటే అది చాలా తక్కువ. ముడి చమురు కొనుగోలుతో పాటు రష్యాకు ఎగుమతులపైనా భారత్ ఫోకస్ ఉంటుంది' అని రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్ చెప్పారు.

**ఎస్ జైశంకర్ బాటలోనే రష్యాలోని భారత రాయబారి**

గత శనివారం రోజు భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు. భారత్పై అమెరికా ఏకపక్షంగా విధించిన దిగుమతి సుంకాలను ఆయన తప్పుపట్టారు. దేశంలోని రైతులు, చిన్న వ్యాపారుల ప్రయోజనాలను భారత ప్రభుత్వం రక్షించి తీరుతుందన్నారు. దేశ ప్రయోజనాల పరిరక్షణ విషయంలో రాజీపడేది లేదన్నారు. తమ పెట్రోలియం ఉత్పత్తులను కొనమని భారత్ ఎవరినీ ఒత్తిడి చేయదని, ఇష్టం ఉన్నవారు కొనొచ్చని, ఇష్టం లేనివారు కొనకపోయినా ఇబ్బంది లేదని తేల్చి చెప్పారు. భారత్లోని రిఫైనరీల్లో తయారయ్యే పెట్రోలియం ఉత్పత్తులను ప్రస్తుతం ఐరోపా దేశాలు, అమెరికా కూడా కొంటున్నాయని తెలిపారు.

### అమెరికాలో లాబీయింగ్‌కు

## భారత్ ముమ్మర యత్నాలు..!

న్యూఢిల్లీ: అమెరికా విధించిన అదనపు సుంకాలు అమల్లోకి రావడానికి కొన్ని రోజుల ముందే భారత్ లాబీయింగ్ యత్నాలను ముమ్మరం చేసింది. ఈక్రమంలో అక్కడి ప్రభుత్వంతో వ్యూహాత్మక అంశాల్లో కమ్యూనికేషన్లు నిర్వహించడం, సోషల్ మీడియా, మీడియా రిలేషన్స్, డిజిటల్ ఆడిట్ వంటి వాటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక సంస్థను నియమించుకొంది. ఫారెన్ ఏజెంట్ రిజిస్ట్రేషన్ ఫైలింగ్ ప్రకారం.. భారత దౌత్య కార్యాలయం నెలకు 75,000 డాలర్లు చెల్లించేలా మూడు నెలలకు మెర్క్యురీ పబ్లిక్ అఫైర్స్ సంస్థతో ఒప్పందం చేసుకొంది. ఇది ఆగస్టు 15 నుంచి అమల్లోకి వచ్చింది.మెర్క్యురీ సంస్థ మాజీ రిపబ్లికన్ సెనెటర్ డేవిడ్ విట్టర్, 2020 ట్రంప్ ట్రాన్సిషన్ బృందం కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా చేసిన బ్రయాన్‌తో కలిసి భారత్ కోసం పనిచేస్తుంది. న్యూయార్క్ రాష్ట్రానికి సెనెటర్‌గా ఎన్నికైన తొలి ఇండో-అమెరికన్ కెవిన్ థామస్ సాయం చేయనున్నారు. ప్రస్తుతం ట్రంప్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ విలిస్‌కు మెర్క్యురీ సంస్థతో సంబంధాలున్నాయి. 2024 వరకు ఆమె ఈ సంస్థ కోసం రిజిస్టర్డ్ లాబీయిస్ట్‌గా పనిచేశారు. ఆ తర్వాత శ్వేతసౌధంలో బాధ్యతలు చేపట్టారు. బ్రయాన్ గతంలో ట్రంప్ ప్రచార బృందంలో, జేడీవాన్స్ సెనెట్‌కు పోటీ చేసినప్పుడు పనిచేశారు.

# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే


- జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా విపక్షాలు మార్చేస్తాయి
- రాహుల్జీ ఆనాటి నైతికత ఏమైంది?
- మన్మోహన్ సర్కారు ఆర్డినెన్సు 2013లో ఎందుకు చింపారు?
- సొహ్రాబుద్దీన్ ఫేక్ ఎన్కౌంటర్ కేసులో నేనూ రాజీనామా చేసా
- మూడు ఎన్నికల్లో ఓటమితో కాంగ్రెస్ లో నిరాశ
- ప్రజల్లో భ్రమలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది
- 'రాజ్యాంగ సవరణ'పై విపక్షాలకు అమిత్ షా కౌంటర్

దిల్లీ: ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ 'ఏఎన్ఐ'కి అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన?డ్ రాజీనామా అంశం పైనా స్పందించారు."విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదు" అని అమిత్ షా అన్నారు.

**వాదోపవాదాల్లేకుంటే చట్టసభలు జీవంలేని రాతి భవనాలే :** "ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళ్తే ఆయనైనా రాజీనామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా?" అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రుల వంటి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉండేవారు తీవ్ర నేరాభియోగాలతో 30 రోజులకు మించి జైలులో ఉంటే పదవి నుంచి తప్పించేలా రాజ్యాంగ సవరణ చేయాలని భావించడం తప్పా అని ఆయన నిలదీశారు. తమ ప్రభుత్వానికి మూడింట రెండోవంతు మెజారిటీ ఉందా లేదా అనేది బిల్లుపై ఉభయ సభల్లో ఓటింగ్ జరిగాక తెలుస్తుందన్నారు. దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో తమ సీఎంలే ఉన్నారని, రాజ్యాంగ 130వ సవరణ బిల్లు -2025 అందరిలాగే తమ సీఎంలకూ, ప్రధానమంత్రికీ వర్తిస్తుందని కేంద్ర హోంమంత్రి చెప్పారు.తీవ్ర నేరాభియోగాలతో అరెస్టయ్యే సీఎంలు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలనే నిబంధన రాజ్యాంగ 130వ సవరణ బిల్లు -2025లో ఉందని అమిత్ షా తెలిపారు. ఒకవేళ వారిపై నమోదైంది ఫేక్ కేసే అయితే వెంటనే హైకోర్టు, సుప్రీంకోర్టు నుంచి బెయిల్ తెచ్చుకుంటారని అమిత్షా తెలిపారు. ఒకవేళ బెయిల్ రాకుంటే, పదవి నుంచి తప్పుకోవాల్సి ఉంటుందన్నారు. బెయిల్ వచ్చాక ప్రజాప్రతినిధి మళ్లీ తన పదవిని పొందొచ్చని పేర్కొన్నారు. సెషన్స్ కోర్టు తీర్పుతో రెండేళ్లకుపైగా జైలుశిక్ష పడే ప్రజాప్రతినిధులు వెంటనే పదవిని కోల్పోతారనే నిబంధన కాంగ్రెస్ హయాంలో అమలైందని కేంద్ర హోంమంత్రి తెలిపారు. అలాంటప్పుడు తాము మొత్తం పార్లమెంటు సభ్యత్వాన్ని ఎందుకు కోల్పోవాలని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ 130వ సవరణ బిల్లు -2025ను తేవడం వెనుక ఎన్డీఏ సర్కారుకు ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. దేశంలో సుపరిపాలనను అందించే వ్యవస్థను ఎన్డీఏ సర్కారు కోరుకుంటోందన్నారు.

సొహ్రాబుద్దీన్ ఫేక్ ఎన్కౌంటర్ కేసుపై షా కీలక వ్యాఖ్యలు

'సొహ్రాబుద్దీన్ షేక్ ఫేక్ ఎన్కౌంటర్ కేసులో నాకు సీబీఐ సమన్లు జారీచేసిన మరుసటి రోజే మంత్రి పదవికి రాజీనామా చేశాను. ఆ తర్వాతే నన్ను అరెస్టు చేశారు. కేసును కోర్టు కొట్టివేసే వరకు నేను ఎలాంటి రాజ్యాంగబద్ధ పదవులను చేపట్టలేదు. రాజకీయ దురుద్దేశంతోనే నాపై ఆ కేసును పెట్టించారని విచారణలో తేలింది. నేను అమాయకుడిని అని వెల్లడైంది. బెయిల్ వచ్చిన వెంటనే నేను పదవులను చేపట్టలేదు. నాపై నమోదైన అభియోగాలన్నీ న్యాయస్థానంలో కొట్టివేతకు గురైన తర్వాతే హోంమంత్రి పదవిని చేపట్టాను. ఇలాంటి విషయాల్లో విపక్ష పార్టీలు నాకు నైతిక విలువలను బోధించడం ఏమిటి ?' అని అమిత్షా పేర్కొన్నారు.



**నైతికత గురించి నాకు చెప్పొద్దు..** 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. "రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుంది" అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. దోషులుగా తేలే ఎంపీలు, ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా ఉండటంతో ఆ ఆర్డినెన్సును తదుపరిగా యూపీఏ సర్కారు ఉపసంహరించుకుందని అమిత్ షా అన్నారు. 'రాహుల్ జీ ఆనాటి మీ నైతికత ఏమైంది ? బహుశా మూడు వరుస ఎన్నికల్లో ఎదురైన పరాభవం వల్లే మీరు నైతికతను పక్కన పెట్టి ఉండొచ్చు. రాజకీయ ప్రయోజనం కోసమే రాజ్యాంగ 130వ సవరణ బిల్లు -2025ను పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నారు' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతికత అనేది సూర్య,చంద్రుల్లా స్థిరంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు.

**ధన?డ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు** ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ రాజీనామా అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. "ధన?డ్జీ రాజ్యాంగ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలంలో ఎన్నో మంచి పనులు చేశారు. వ్యక్తిగత అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదు" అని అమిత్ షా స్పష్టం చేశారు.

త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక గురించి ప్రస్తావిస్తూ.. "రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఎన్నుకున్నాం. ఇప్పుడు ఉపరాష్ట్రపతి దక్షిణాది నుంచి ఉండాలని అనుకున్నాం. దీనికి, తమిళనాడు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు. వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నిరాశలో కూరుకుపోయిందని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. అందుకే హస్తం పార్టీ ప్రజల్లో భ్రమలను సృష్టిస్తోందని మండిపడ్డారు. ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా పలు ముఖ్యమైన విషయాలను పంచుకున్నారు.

**పార్లమెంట్లోకి సీఐఎస్ఎఫ్ బలగాలపై రిప్లై** మరోవైపు, పార్లమెంట్లో తాము నిరసన తెలియజేస్తున్నప్పుడు తమను అణిచివేయడానికి అక్కడికి సీఐఎస్ఎఫ్ బలగాలు వచ్చాయని విపక్షాలు చేసిన ఆరోపణలపై అమిత్ షా స్పందించారు. అది చట్టబద్ధమైన విపక్షాల నిరసనను అణచివేయడానికి చేసిన ప్రయత్నం కాదని వివరించారు. "ముందుగా దయచేసి ఈ ఒక్క విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోండి. పార్లమెంటు లోపల భద్రతగా ఎవరూ ఉండాలనే నిర్ణయించే అధికారం స్పీకర్కు ఉంటుంది. గతంలో అక్కడ దిల్లీ పోలీసులు ఉండేవారు. ఇప్పుడు సీఐఎస్ఎఫ్ బలగాలు ఉంటున్నాయి. సభా భద్రతా పరిధిలోకి వచ్చిన వెంటనే, వారిని సీఐఎస్ఎఫ్, దిల్లీ పోలీసు సిబ్బందిగా పరిగణించరు. మార్షల్స్గా పరిగణిస్తారు. వారు స్పీకర్ ఆదేశాల మేరకు పనిచేస్తారు. స్పీకర్ ఆదేశించినప్పుడు మాత్రమే మార్షల్స్ సభలోకి ప్రవేశిస్తారు" అని అమిత్ షా స్పష్టం చేశారు.



అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే!

అరుణా అసఫ్ అలీ



మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్లే!

తాంతియా తోపే



మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తివంతులే అవుతారు.

నానా సాహెబ్

# డిఎస్సీ అభ్యర్థులు.. అపోహలకు పోయి న్యాయపరమైన చిక్కులు తెచ్చుకోవద్దు

- ఎలాంటి అక్రమాలు జరగలేదు
- వైసీపీ తప్పు దోవ పట్టించే ప్రయత్నాలు
- 15 రోజుల్లో నియామకపు పత్రాలు
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రస్తుతం డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందుతున్న వారు ఎవరి చెప్పుడు మాటలు వినాల్సిన పనిలేదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సూచించారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెగా డీఎస్సీ నిర్వహించింది. బాధ్యతాయుతంగా అధికారం చేపట్టగానే సీఎం చంద్రబాబు డీఎస్సీ ఫైల్ పై సంతకం చేశారు. ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులు పూర్తి చేస్తోంది. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తుంటే జగన్ ఆయన వందిమాగాదులు వారిని తప్పుదోవ పట్టిస్తున్నారు, బులుగు మీడియా.. నిరుద్యోగుల్లో గందరగోళం సృష్టిస్తోంది. కూలంకుశంగా పరిశీలించి ఆప్షన్ లు పెట్టుకోవాలని దరఖాస్తులు పూర్తిచేసేటప్పుడే తెలిపారు. ఈ విషయం నోటీఫికేషన్ లోనే స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అర్హత సాధించినవారు, ఉద్యోగాలు పొందిన వారిని వైసీపీ తప్పుదోవ పట్టిస్తోంది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతున్న సమయంలో వారిలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. 15రోజుల్లో వారికి నియామక పత్రాలు అందజేసే సమయంలో ఇలాంటివాటికి తెరలేపడం సరికాదు. ఎవరెవరు ఏ పాఠశాలల్లో పనిచేయాలో స్థలాలు కూడా కేటాయించడం జరుగుతోంది. అందరూ ఆనందంగా ఉన్న సమయంలో ఇలాంటివి పనికిరాదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించడం జగన్ కు, సాక్షి పత్రికకు కంటకంగా మారింది. డిఎస్సీలో నో ఆప్షన్, పరీక్షకు ముందే పోస్టుల ప్రాధాన్యతలను ఆయా ఉద్యోగస్థులు ఎంపిక చేసుకున్నారు. మళ్లీ ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని ఉద్యోగాలు పొందినవారిలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికి ప్రజలకిచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉద్యోగ అకాశాలు కల్పిస్తోంది. ప్రస్తుతం ఉద్యోగాలు పొందుతున్న నిరుద్యోగులు ఈ విషయాన్ని గమనించాలి. గతంలో జగన్ 23 వేల పోస్టులు భర్తీ చేస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం 16,347 పోస్టులు భర్తీ చేయడం జరుగుతోంది. దరఖాస్తు చేసుకొనే సమయంలోనే ఎస్జీటీ కావాలా? లేక స్కూల్ అసిస్టెంట్ పోస్టా, ఉర్దూ పోస్టా, ఎది కావాలని ప్రశ్నిస్తూ ఆప్షన్లు పెట్టారు. ఇప్పుడు గందరగోళం సృష్టిస్తున్నారు. మంచిగా జరుగుతున్న ఈ తీరును తప్పుడు ట్రాక్ లోకి తీసుకెళ్లడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. అనేక అనుమానాలను తెరమీదికి తెస్తున్నారు. చెప్పుడు మాటలు వినద్దు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో అందరూ పాల్గొని రాష్ట్ర విద్యాభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలి. ఏడెనిమిదేళ్లుగా రాష్ట్రంలో డీఎస్సీ జరగలేదు. నిరుద్యోగులు వారి స్వప్నాన్ని సాకారం చేసుకుంటున్న సమయంలో బ్లూ మీడియా లో వచ్చిందనో, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు మాట్లాడారనో ఎలాంటి అనుమానాలకు, ఆందోళనలకు గురి కావద్దు. ఆ రోజు ఏ ఆప్షన్ పెట్టుకున్నారో, ఆ ఆప్షన్ తోనే ముందుకెళ్లండి. గతంలో సర్వీస్ కమిషన్ ఉద్యోగాలు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయి. 1998, 2008 డిఎస్సీలకు సంబంధించినవారు నేటికి కూడా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఇలా న్యాయసంబంధమైన చిక్కుల్లో పడొద్దు. అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు అన్నట్లుగా వైసీపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు, ప్రస్తుతం ఇస్తున్న 16,347 ఉద్యోగాలకు అడ్డుపడుతున్నారు. వైసీపీవారు దీన్ని సమర్థించాలి, ఉద్యోగాలు పొందుతున్నవారిని ఆశీర్వదించండి, వారికి అండగా నిలవండి. మంచినీళ్లల్లో బురద జల్లే కార్యక్రమం మానుకోవాలి.

అనేకమందికి వయసు పెరిగింది. వారికి ప్రభుత్వం సడలింపునిచ్చింది. జులై 1వ తేదినాటికి గరిష్ట వయోపరిమితి 44గా పెట్టింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు వయో పరిమితి 49 సంవత్సరాలు, దివ్యాంగ అభ్యర్థులకు 54 ఏళ్లుగా నిర్ణయించి, ఈ డిఎస్సీ నిర్వహించింది. దీంతో చంద్రబాబునాయుడు, లోకేష్ గార్లు అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపారు. జగన్ 4సంవత్సరాల 9 నెలలు కుంభకర్ణుడిలా నిద్రపోయారు. జగన్ రాష్ట్రంలో 23 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని చెప్పారు. 4సంవత్సరాల 9 నెలలకు అనగా ఎన్నికలు రెండు నెలలు ఉన్నాయనగం కుంభకర్ణ నిద్ర వీడి డిఎస్సీ వదిలారు. దాన్ని కూడా పూర్తి చేయలేని దద్దమ్మ జగన్.

టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్య రెండు మెగా డిఎస్సీలు నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సమగ్ర శిక్షలో దాదాపు 720 నాన్ టీచింగ్ పోస్టులు ఇటీవల భర్తీ చేసింది. గిరిజన ప్రాంతాల్లో 90 ఎస్టీ లకు కొత్తగా ఉపాధ్యాయులను నియమించింది. 700 కోయభారతి టీచర్ పోస్టులను కూడా భర్తీ చేసింది. గెస్ట్ ఫ్యాకల్టీలుగా జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 700 మంది సిబ్బంది సేవలను పునరుద్ధరించింది. కేవలం 10 వేల తో పనిచేస్తున్నవారికి 27 వేల జీతాన్ని పెంచింది. కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని వారికి అండగా నిలిచింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఉపాధ్యాయులను అనేక అవమానపాలు చేసింది. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు వారు కేవలం పాఠ్యాంశాలపైనే దృష్టి పెట్టేందుకు అనేక చర్యలు చేపట్టడం జరిగింది. అనేక యాప్ లతో ఇబ్బంది పడే ఉపాధ్యాయులకు ఒకే ఒక యాప్ ను తెచ్చింది. అనేక విశ్విద్యాలయాల్లో సంస్కరణలు డిగ్రీ, ఇంజనీర్ కళాశాలల్లో సంస్కరణలు తీసుకొచ్చేందుకు నారా లోకేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోంది. పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగింది. ప్రైవేటు విద్యా సంస్థల్లో కూడా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో యాజమాన్యలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను కూడా గంటల తరబడి ఆయా సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. దేశంలోనే విద్యా రంగాన్ని అగ్రగామిగా నిలిపేందుకు లోకేష్ ప్రయత్నం చేస్తున్నారు.

వైసీపీ నాయకులు, బ్లూ మీడియా రాష్ట్రంలో పాఠశాలలు మూతపడుతున్నాయని, విద్యా వ్యవస్థ భ్రష్టుపట్టిపోతోందని దుష్ప్రచారం చేస్తున్నాయి. రకరకాల అవాకులు, చవాకులు పేలుస్తున్నారు. వారందరకీ సవాల్ విసురుతున్నాను. 2019-24లో విద్యా వ్యవస్థ బాగుందా ఈ 15 నెలల కాలంలో విద్యా వ్యవస్థ బాగుందా జనాలు చెప్పాలి. కూటమి ప్రభుత్వ కాలంలోనే విద్యా వ్యవస్థ గాడిలో పడింది. యూనివర్శిటీలలో వైస్ ఛాన్సలర్ల నియామకంలో వైసీపీ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడింది. కూటమి ప్రభుత్వం విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామక విషయంలో నిష్ణాతులైన, రాజకీయాలతో సంబంధం లేనివారిని ఉప కులపతులుగా నియమిస్తోంది. యూనివర్శిటలను ప్రక్షాళన చేస్తున్నాం. వైసీపీ హయాంలో వారి బంధువులు, వారి పార్టీ అనుచరులైన ప్రసాద్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సుందరవెల్లిలను వీసీలుగా నియమించారు. అనర్హులను విశ్వవిద్యాయల వైస్ ఛాన్సలర్లుగా నియమించి విద్యా వ్యవస్థనే భ్రష్టుపట్టించారు. అలాంటివాటికి అవకాశం లేకుండా విజ్ఞులైనవారిని వీసీలుగా నియమించి విద్యావ్యవస్థకు పెద్దపీట వేశాం. ఈ విషయాల్లో వైసీపీ నాయకులు అవకాకులు చవాకులు పేల్చడం తగదు. వైసీపీలాగ లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుని ఉపాధ్యాయులకు బదిలీ ఆర్డర్లు ఇవ్వలేదు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు.

# స్వయం సహాయక సంఘాల బలోపేతం

**ఆదిశగా పలు ఒప్పందాలు చేసుకున్న మెప్మా**

**మెప్మా మిషన్ డైరెక్టర్ సమక్షంలో ఒప్పందాలు**



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ స్వయం సహాయక సంఘ మహిళలు వారి కుటుంబాలను బలోపేతం చేసుకోవడానికి, మెప్మా. మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భారత్ సమక్షంలో సోమవారం అనేక సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు .ఒప్పందం ప్రకారం వేగవంతమైన, సురక్షితమైన, నమ్మదగిన డిజిటల్ లావాదేవీలను సులభతరం గా భాగస్వామ్యం చేయవచ్చని తెలిపారు..దీనికి సంబంధించి కొన్ని ప్రత్యేక అంశాలపై దృష్టి సారించారు యూపీఐ, క్యూఆర్ కోడ్, వాలెట్ చెల్లింపుల సమగ్ర వినియోగం చేయవచ్చన్నారు రియల్ టైమ్ లావాదేవీలపై సమాచారం నివేదికల అందుబాటు లో ఉంటాయన్నారు పేటీఎం బిజినెస్ యాప్ ద్వారా సులభమైన ఆన్బోర్డింగ్ చేయటంతో పాటు. వినియోగదారులకు మెరుగైన కలిగించవచ్చన్నారు. కార్యకలాపాలలో కూడా సమర్థవంతంగా ఉంటాయి. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ తో ఎం ఓ యు ఐ ఐ టి బి, ఎంపిక చేసిన మహిళల ద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటా వ్యక్తిగత వ్యాపార ఛానెల్ ఔట్లెట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం బ్యాంకింగ్ సేవలకు సులభమైన ప్రాధాన్యత కల్పించడం, ఉపాధి అవకాశాలు సృష్టించడం, సమగ్ర ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.దళిత్ బహుజన్ రిసోర్స్ సెంటర్ తో ఎం ఓ యుకుదుర్చుకున్నారు.ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్లోని 8 పట్టణ జిల్లాల్లో రాగ్-పికర్స్ హెయిర్-పికర్స్ సామాజిక-ఆర్థికాభివృద్ధిపై కేంద్రీకృతమైంది. వీరిని గుర్తించారు, నైపుణ్యాలు పెంపొందించి, స్థిరమైన జీవనోపాధులను కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.నిర్మాణ్ సంస్థతో ఎంవోయూ చేసుకున్నారు.ఈ ఒప్పందం పట్టణ ఎస్ జి హెచ్ మహిళల ఆర్థిక శక్తివంతీకరణకు కట్టుబడి ఉంది. ఎస్ జి హెచ్ మహిళల నైపుణ్యాలను పెంపొందించేందుకు సాంకేతిక సహకారం అందించడం, మార్కెట్ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది., సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించడం దీని లక్ష్యంగా చెప్పారు..వాగన్స్ స్కిల్ ఫౌండేషన్తో ఎం ఓ యు, హెచ్డిఎఫ్సి సెక్యూరిటీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాక్షరత డిజిటల్ విద్యా కార్యక్రమాన్ని ఈ ఒప్పందం ద్వారా అమలు చేయనుంది. దీని ద్వారా రాష్ట్రంలోని 5 లక్షల ఎస్ హెచ్ జి మహిళలు ,ఇతర అర్హులైన వర్గాలు ప్రయోజనం పొందుతారు.

# నకిలీ పురుగు మందుల రాజధానిగా గుంటూరు ..!

- నకిలీల లీలలు ఇలా..
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- నంద్యాల నుంచి బళ్లారి వరకు విస్తరిస్తున్న గుంటూరు నకిలీ మందులు
- వ్యవసాయ శాఖ కను సన్నల్లోనే జరుగుతోందా..?
- అధికారుల పాపం రైతులకు శాపం
- నకిలీ మందులు విస్తరిస్తుంది ఇలా..



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ .వ్యవసాయక జిల్లాగా పేరుగాంచిన గుంటూరు జిల్లాలో నకిలీ, డూప్లికేట్ పురుగుమందుల వ్యాపారం రాజ్యమేలుతుంది. ప్రతి ఏటా నకిలీ ఇప్పుడు మందులు, బయోస్ టిమ్యులేట్లను పెద్ద ఎత్తున విజిలెన్స్ అధికారులు పట్టుకున్నా వ్యవసాయ శాఖ అధికారులు నీరుగార్చేస్తున్నారనే. విమర్శ ఉంది.ప్రతి ఏటా జిల్లాలో నకిలీ పురుగు మందులు గుట్టలు గుట్టలుగా గుంటూరు లో. తయారవుతున్నా వ్యవసాయ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొంతమంది అధికారులు నకిలీలతో చేతులు కలిపి కేసుల నుండి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు చేసి పట్టుకుని కేసులు నమోదు చేస్తు న్నా వాటిని సరైన పద్ధతిలో ముందుకు తీసుకెళ్లి అక్రమ వ్యాపారులకు శిక్షలు వేయించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నట్టు తెలుస్తోంది.

గుంటూరు జిల్లా అన్నిరకాల వస్తువుల నకిలీలకు, కల్తీలకు అడ్డాగా మారిందా? ఇక వ్యవసాయ రంగానికి సంబంధించైతే నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, బయోలు ఇలా కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా విచ్చలవిడి తయారీతో వీటికి రాజధానిలా గుంటూరు జిల్లా తయారైంది.అందుకు నిదర్శనమే . గత కొంత కాలం నుండి ఈ తంతు సాగుతూనే ఉంది ఈ మధ్యకాలంలో ఇక్కడ వెలుగు చూస్తున్న డూప్లికేట్ అగ్రికల్చర్ ప్రొడక్ట్స్. గత కొంతకాలంగా జిల్లాలో నకిలీ పురుగు మందులను పెద్ద ఎత్తున రంగంలోకి దించిన వ్యాపారులు అక్రమార్గంలో కుబేరులుగా మారుతున్నారు..ఇక్కడ కొంతమంది వ్యాపారులు ప్రముఖ కంపెనీ లోగోలు, డబ్బాలు, ఖాళీ కవర్లు తో పాటు గడువు ముగిసిన మందులను భారీ సంఖ్యలో విక్రయిస్తూ గతంలో పట్టుబడ్డారు. అధికారులు వాటిని సీజ్ చేశారు. నంద్యాల కేంద్రంగా బళ్లారి నుంచి గుంటూరు దాకా ఈ రాకెట్ నడుస్తున్నట్లు తెలుస్తోంది.. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులకు పక్కా సమాచారం ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి ఏమి చేయలేక నిన్న కుండి పోతున్నారు. గతంలో ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లా లోని కొన్ని ప్రాంతాల్లో..విజిలెన్స్ అధికారులు అప్పట్లో పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసిన అవి ఎంతవరకు వచ్చాయో తెలియని పరిస్థితి ఉంది.

**గడువు ముగిసిన మందులు విక్రయం :** గుంటూరు కేంద్రంగా పలు పార్సిల్ కేంద్రాలు నకిలీ పురుగు మందులను చేరవేయటంలో అడ్డాలుగా మారాయి.వివిధ పార్సిల్ కార్యాలయాల్లో గడువు ముగిసిన మందులను తెచ్చి వాటితో ఈ మందులు తయారు చేస్తున్నారని తెలుస్తోంది.. నంద్యాల నుంచే ప్రముఖ కంపెనీలకు చెందిన ఖాళీ కవర్లను తెచ్చినట్లు కల్తీ మందుల వ్యాపారులు గతంలో పోలీసులకు చెప్పడం, విస్తు పోవాల్సి వస్తోంది.ఈ స్థావరంలో యూపీఎల్, బేయర్, మరికొన్ని ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ ఎరువులను ఇప్పుడు కూడా తయారు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ట్రేసర్ - 75 ఎంఎల్, నెటీవో అనే పురుగు మందుల ఖాళీ కవర్లు, మందుతో నింపి రహస్యంగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో అధికారులు. ఇక్కడ ఇలాంటి సీసాలను సీజ్ చేసినా వాళ్ల మీద సీరియస్ యాక్షన్ లేకపోవడంతో మళ్లీ నకిలీలకు తెర లేపినట్లు తెలుస్తోంది.. కల్తీ ఎరువుల వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వారి లైసెన్సులు మాత్రం క్యాన్సిల్ ఎందుకు చేయటం లేదో అధికారులకే తెలియాలి. లైసెన్సులు రద్దు చేయకపోవడంతో. అక్రమార్కులు యదేచ్ఛగా చెలరేగిపోతున్నారు. దీంతో తాము ఎంతో ఖరీదు వెచ్చించి కొనుగోలు చేస్తున్న ప్రముఖ కంపెనీల పురుగుమందులు నకిలీవని తెలుసుకున్న రైతులు నిర్ఘాంతపోతున్నారు. తమ జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ నకిలీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నకిలీలు విస్తరిస్తోందిలా :** అసలు ఈ నకిలీ దందా సాగుతున్న తీరు పరిశీలిస్తే జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టుల వద్ద ఏదోవిధంగా మేనేజ్ జేసి ఇతర రాష్ట్రాల నుండి నకిలీ ఉత్పత్తుల ముడిపదార్థాలను ముందుగా జిల్లాలోకి చేర వేస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. అయితే వివిధ పార్శిల్ కార్యాలయాల్లో గడువు ముగిసిన మందులను తెచ్చి వాటితో ఈ మందులు తయారు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ తరువాత వాటిని తీసుకొచ్చి వివిధ ప్రముఖ కంపెనీల పేర్లతో ప్యాకింగ్ చేసి కొందరు డీలర్లకు ఆకర్షణీయమైన కమీషన్ ఆశచూపి వారి ద్వారా పెద్దఎత్తున విక్రయాలు సాగిస్తున్నారు. అందిన సమాచారం మేరకు ఇప్పటికే జిల్లాలో పలు మండలాల్లో ఆయా మందులు భారీ సంఖ్యలో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీని వెనుక కొంతమంది వ్యవసాయ శాఖ అధికారుల పాత్ర పై కూడా రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అయితే గతంలో ఇలాంటి నకిలీలను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారే తప్ప వ్యవసాయాధికారులు మాత్రం వాటిని గుర్తించలేకపోవటం అనుమానాలకు తావిస్తోంది. అసలు ఒరిజినల్ కంపెనీ ఉత్పత్తులకు ఖచ్చితంగా బార్ కోడ్ ఉంటుంది. అయితే కొందరు డీలర్లు విక్రయించే ఉత్పత్తులకు బార్ కోడ్ పరిశీలించగా ఉండటంలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక ప్రాంతమని కాకుండా మాచర్ల, తెనాలి, రేపల్లె, వినుకొండ, నకిరేకల్లు ప్రాంతాలు ఈ నకిలీలకు అడ్డాలుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న అక్రమార్కులు రాజకీయ పలుకుబడితో, అధికారుల అండదండలతో ఇలా నకిలీలను పెద్ద ఎత్తున తయారు చేస్తూ యథేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారు.

**తీవ్రంగా నష్టపోతున్న రైతులు :** ఇక ఈ నకిలీ పురుగు మందుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ మందులు పిచికారీ చేసినా ఎలాంటి ఫలితం ఉండట్లేదని వాపోతున్నారు. జిల్లాలో ప్రధాన పంటలైన వరి, పత్తి, మిర్చి, కంది తదితర పంటల్లో గత ఏడాది నుంచి తెగుళ్ల ప్రభావం బాగా పెరుగుతోంది. ఈ ఏడాది కూడా పలు రకాల తెగుళ్లు పంటలకు సోకే అవకాశం ఉందని రైతులు గా భారా పడిపోతున్నారు.దీంతో రైతుల గుండెల్లో కుంపటి పెట్టినట్లు అవుతోంది. దీంతో ఇదే ఆదనుగా ఈ పరిస్థితిని సొమ్ము చేసుకునేందుకు నకిలీ,కల్తీ మందుల తయారీదారులు ఈ ఏడాది కూడా మళ్లీ సిద్ధమైనట్లు సమాచారం

ఈ ఏడాది తక్కువగా పత్తి పంటను సాగు చేయగా గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్నేళ్లతో పోల్చితే గత ఏడాది పత్తిపంటపై గులాబీ పురుగు ప్రభావం అధికంగా ఉందని చెప్పొచ్చు. జిల్లాలో సుమారు 15 మండలాల వరకూ దీని ప్రభావం కనిపించింది.. పురుగు ఉధృతి తగ్గించటానికి రైతులు పురుగుమందులు వాడుతున్నా పెద్దగా ఫలితం ఉండకపోకపోవటంతో దిగుబడి తగ్గటం, గుడ్డిపత్తి గా మారటం జరిగి గత ఏడాది ధర లేక రైతులు పలు ఇక్కట్లు అనుభవించామని. పత్తి రైతులు వాపోతున్నారు. మరోవైపు మిర్చి పంట విస్తీర్ణం కూడా ఈ ఏడాది తక్కువగానే ఉండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

ఉన్న పంటను కాపాడుకునేందుకు రైతులు వేలరూపాయల విలువ చేసే మందులు వాడతారు. దీంతో నకిలీ మందుల బ్రోకర్లు మార్కెట్లో విస్తృతంగా విక్రయాలు జరిపేందుకు ఇప్పటికే సరుకు సిద్ధం చేసుకొని ఉంటారని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**వ్యవసాయశాఖ అధికారుల వాదన.. ఇలా ఉంది**

అయితే వ్యవసాయ అధికారుల సహకారం వల్లనే ఈ కల్తీ,నకిలీల జోరు పెరిగిందనేది స్థానిక రైతుల ఆరోపణ.ఇక్కడి వ్యవసాయశాఖలో కింది స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ చూసీ చూడనట్లు వదిలేయటం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ అధికారుల సహకారం లేకుండా నకిలీల తయారీదారుల ఆటలు సాగవనే కుండబద్దలు కొడుతున్నారు. పైగా ఖరీఫ్ పంటలకు సంబంధించి పురుగుమందుల పిచికారీకి కీలకమైన సమయంలో వ్యవసాయ శాఖ ఉద్దేశ్యపూర్యకంగానే దాడులు తగ్గించిందని ఆరోపిస్తున్నారు. అయితే వ్యవసాయ అధికారులు మాత్రం తాము సమర్ధవంతంగానే పని చేస్తున్నామంటున్నారు. ఆ ప్రాంతపు వ్యవసాయ అధికారులతో కాకుండా అంతర్గత బృందాలతో తనిఖీలు చేయించడం, స్థానిక అధికారులను వారి డివిజన్లకు కాకుండా వేరే డివిజన్లకు కేటాయించడం వంటి చర్యలు తీసుకొని మరీ తనిఖీలు చేయిస్తున్నామని అంటున్నారు. అయితే తమ తనిఖీల్లో ఇటీవలికాలంలో ఎక్కడా నకిలీలు పట్టుబడలేదని, ఎరువుల్లో కల్తీలు లేవని చెబుతున్నారు. తాము జరిపిన తనిఖీలకు సంబంధించి నివేదికలను ఉన్నతాధికారులకూ అందచేస్తామంటున్నారు.

# నర్సింగ్ కోర్సు ప్రవేశాల్లో సంస్కరణలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ ఆగస్టు 25 ప్రతిభ కలిగిన విద్యార్థులకు పెద్దపీట వేయడంతోపాటు, నాలుగేళ్ల వ్యవధితో కూడిన బియస్సీ నర్సింగ్ కోర్సు ప్రవేశాల్లో అవకతవకలకు తావులేకుండా చూసేందుకు కూటమి ప్రభుత్వం సంస్కరణలు ప్రవేశపెట్టింది. 2025-26 విద్యా సంవత్సరంలో జరిగే ప్రవేశాలతో ఈ సంస్కరణలు అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు బియస్సీ (నర్సింగ్) కోర్సులో ప్రవేశాలకు సంబంధించి 1998లో జారీ అయిన జీఓ నంబరు 145 మరియు 2023లో జారీ అయిన జీఓ నంబరు 41ల్లో తగు మార్పులు చేయడానికి వైద్యారోగ్య శాఖామంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఈ విషయానికి సంబంధించి ఉన్నతాధికారులతో పలు అంశాలను సమీక్షించి మంత్రి ఆమోదం తెలిపారు.

**నూతన సంస్కరణలు :** ఇప్పటి వరకు నాలుగేళ్ల బియస్సీ(నర్సింగ్) కోర్సులో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగాను, ఇంటర్మీడియేట్ మార్కుల ప్రాతిపదికన ప్రవేశాలు జరిగాయి. మొదటిసారిగా గత ఏడాది జులైలో బియస్సీ(నర్సింగ్)లో ప్రవేశాల కోసం ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కామన్ ఎగ్జామినేషన్ టెస్టు(ఏపిఎన్ సెట్) డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్వహించింది. ఈ పరీక్షలో వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలు జరుగుతాయి. ఇప్పటి వరకు ప్రైవేట్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో ప్రవేశాలను డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్ణయిస్తూ ఉండగా...మేనేజ్మెంట్ కోటాలో ప్రవేశాలను ఆయా కళాశాలల యాజమాన్యాలు నిర్ణయించేవి. తద్వారా ప్రతిభ తక్కువ కలిగిన విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల వారికి మేనేజ్మెంట్ కోటాలో ప్రవేశాలు లభించేవని ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో...ప్రభుత్వ, ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో ప్రవేశాలతో పాటు ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల్లోని మేనేజ్మెంట్ సీట్లకు కూడా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆన్లైన్ వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు చేపట్టనుంది. విశ్వవిద్యాలయం నియమించే సెలక్షన్ కమిటీ ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన విద్యార్థులనే మేనేజ్మెంట్ సీట్లలో చేర్చుకోవాల్సి ఉంటుంది. ఈ సంస్కరణతో ప్రతిభ కలిగిన విద్యార్థులకు నర్సింగ్ కోర్సులో ప్రవేశాలు లభిస్తాయని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**ప్రవేశానికి అర్హతలు :** నాలుగేళ్ల బియస్సీ(నర్సింగ్) కోర్సులో ప్రవేశం పొందడానికి...సాధారణ తరగతులకు(అన్ రిజర్వ్) చెందిన వారు ఎపిఎన్సెట్ పరీక్ష రాసిన వారిలో 50 పర్సంటైల్లో ఉండాలి(అనగా ఎపిఎన్సెట్ పరీక్ష రాసిన వారిలో 50 శాతం వారు పొందిన మార్కుల కంటే ఎక్కువ పొంది ఉండాలి). సాధారణ తరగతులకు చెందిన దివ్యాంగులు 45 పర్సంటైల్ లో ఉండాలి(45 శాతం వారు సాధించిన మార్కుల కంటే ఎక్కువ పొంది ఉండాలి). ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ తరగతులకు చెందిన వారు, ఈ తరగతులకు చెందిన దివ్యాంగులు 40 పర్సంటైల్ లో ఉండాలి.రాష్ట్రంలో బియస్సీ(నర్సింగ్) విద్యను అందించే కళాశాలల్లో మొత్తంగా 13,726 సీట్లుండగా...2024-25 విద్యా సంవత్సరంలో కన్వీనర్ కోటాలో 6,441 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకోగా, మేనేజ్మెంట్ కోటాలో 5,144 మంది ప్రవేశాలు పొందారు. 2,141 సీట్లు మిగిలిపోయాయి. కన్వీనర్ కోటా ప్రవేశాల్లో రిజర్వేషన్ నియమాలు వర్తిస్తాయి. మేనేజ్మెంట్ సీట్లలో రిజర్వేషన్లు ఉండవు.

# అక్రమాలకు చెక్ పెట్టేలా స్మార్ట్ రేషన్ కార్డులు

- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించామన్న మంత్రి
- టెక్నాలజీని ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న మొట్టమొదటి సీఎం చంద్రబాబునాయుడని పేర్కొన్న మంత్రి దుర్గేష్



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : రేషన్, సరకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ, రేషన్ వ్యవస్థను ప్రక్షాళనచేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గతంలో మాదిరి పెద్ద పుస్తకాల్లా కాకుండా ఏటీఎం కార్డు, ఆధార్ కార్డుల తరహాలో జేబులో ఇమిడిపోయే విధంగా రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచామన్నారు. కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయన్నారు. అంతేగాక రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించామని మంత్రి దుర్గేష్ వివరించారు. రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ పోస్ యంత్రాలనూ కూటమి ప్రభుత్వం ఆధునికీకరించిందని మంత్రి దుర్గేష్ వివరించారు. కార్డుల పంపిణీలో నిడదవోలు నంబర్ 1 స్థానంలో ఉండటం ఆనందంగా ఉంది: మంత్రి కందుల దుర్గేష్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి దుర్గేష్ న్నారు. నిడదవోలు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు రూరల్ మండలాల్లో మొత్తం రేషన్ కార్డులు 81,749 ఉంటే ఇందులో 713 మినహాయించి మిగతా 81,026 రేషన్ కార్డులు స్మార్ట్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్డుల పంపిణీలో తూర్పుగోదావరిలోనే నిడదవోలును నంబర్ 1 స్థానంలో నిలబెట్టినందుకు అధికార యంత్రాంగాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులపై ప్రత్యేక శ్రద్ధ వహించలేదన్నారు. ప్రజలకు అందించే బియ్యం, పంచదార, ఇతరత్రా రేషన్ సరకుల పంపిణీ విషయంలో సరైన రీతిలో పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జాతీయ ఆహార భద్రతా చట్టం అనుసరించి పేద ప్రజానీకానికి సక్రమంగా రేషన్ సరకుల పంపిణీ చేస్తున్నా మన్నారు. ప్రజల కోరిక మేరకు ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి మళ్లీ రేషన్ డీలర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అంతేగాక గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులు, విభిన్న ప్రతిభా వంతులకు రేషన్ పంపిణీ ఇంటివద్దనే జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. 1-15వ తేదీ వరకు రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. తద్వారా ప్రజలు తమకు కుదిరిన సమయంలో రేషన్ తీసుకునే అవకాశాన్ని కల్పించామన్నారు.

**సూపర్ సిక్స్ సూపర్ హిట్ : మంత్రి కందుల దుర్గేష్**

గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లినా కూడా ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ఒక్కో హామీని నెరవేరుస్తుందని వివరించారు. తొలుత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 2024లో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను రూ.4000 కు పెంచి అందించామన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలు కలిపి జులై 2024లో వృద్ధులకు రూ. 7000 పెన్షన్ ఇచ్చామని గుర్తుచేశారు. దివ్యాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికిచ్చే పెన్షన్ ను రూ.3,000 నుండి రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పెన్షన్ రూ.6,000 ను రూ.15,000కు పెంచి ఒకటో తేదీనే ఇంటివద్ద అందిస్తున్నా మన్నారు. కుల, మత, పార్టీ, ప్రాంత, వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శక విధానంలో సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఒకవేళ పొరపాటున అర్హులెవరికైనా పెన్షన్ తొలగిస్తే మళ్లీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. దీపం-2 పథకం ద్వారా ఇప్పటికే రెండు విడతల్లో ఉచితగ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. తద్వారా గృహిణుల ముఖాల్లో ఆనందం చూశామన్నారు. 5 కేటగిరి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని 2019లో చెప్పిన నాటి ప్రభుత్వం కుటుంబంలో ఒక్కరికే పరిమితం చేసిందన్నారు. ప్రజలను దారుణంగా మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం క్రింద కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి లబ్ధి చేకూర్చామని తెలిపారు.ప్రజాసేవకే టెక్నాలజీ వినియోగిస్తున్న తొలి సీఎం చంద్రబాబునాయుడు : మంత్రి కందుల దుర్గేష్

దేశంలో టెక్నాలజీని ఒడిసి పట్టుకొని ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మెచ్చుకున్నారని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టారని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ మంత్రి దుర్గేష్ సత్వరమే స్పందించి కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అభినందనలు తెలిపారు. కొత్త టెక్నాలజీతో రూపొందిన స్మార్ట్ రైస్ కార్డులు లబ్ధిదారు ఫోటోతో రూపొందించామన్నారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్కాన్ చేసి బయోమెట్రిక్, ఐరిష్ గుర్తింపుతో సరకులు పంపిణీ చేసే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వం ఒక్కో కిలోపై దాదాపు రూ.46 ఖర్చు చేస్తుందన్నారు. లబ్ధిదారు బయట మార్కెట్లో కేవలం రూ.10కే అమ్ముతూ మోసపోతున్నారని తెలిపారు.

# చేనేతకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెస్తాం



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఇండియన్ హ్యాండ్ మేడ్ తో తయారైన చేనేత మరియు హస్తకళలకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారు సుచిత్ర ఎల్ల తెలిపారు. "గాంధీ బునకర్ మేళా"ను (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన 2025) ను విజయవాడ శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో సోమవారం గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల, చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి, 8 వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి లతో కలిసి ప్రారంభించారు. జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025 ను ప్రారంభించిన అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చేనేత వస్త్ర ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలకు చెందిన స్టాల్స్ ను ఆసక్తిగా గమనించారు. అంతేకాకుండా ఒక్కో చీర తయారీకు ఎన్ని రోజులు పడుతుంది, ఎంత మంది చీర తయారీలో పాల్గొంటారు అని స్టాల్స్ నిర్వాకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల హాజరై మాట్లాడుతూ చేనేత మరియు హస్తకళల ప్రొడక్ట్స్ ను జాతీయ, అంతర్జాతీయంగా మార్కెట్ చేసేందుకు బాధ్యత తీసుకుని పనిచేస్తామన్నారు. మన వస్తువులకు బ్రాండింగ్ ఎలా చేయాలో వాటికి ఇంకా ఆదరణ ఎలా చేయాలో అనే విషయాలపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు.

# మహితాత్ముడు మట్టి గణపతి



## గో గ్రీన్ గణేశ....క్యాంపెయిన్ వేగవంతం

## చిన్నారులు సైతం మట్టి విగ్రహాల తయారీకి ఆసక్తి

**సాంప్రదాయ పరంగా కూడా మట్టి వినాయకుడికి విశిష్టత ఉంది. మన పూర్వీకులు ఎప్పటినుంచో మట్టితోనే వినాయక విగ్రహాలను మలిచి, పూజించి, నిమజ్జనం చేసే ఆచారాన్ని కొనసాగించారు. ఆ మట్టి తిరిగి భూమిలో కలిసిపోవడం ద్వారా సహజ పర్యావరణ చక్రానికి సహకరిస్తుంది. ఇలాంటి ఆచారాలు మన సంస్కృతిలోని సహజతను, ప్రకృతి పట్ల గౌరవాన్ని తెలియజేస్తాయి. మట్టి వినాయకుడి పూజ ఆర్థికపరంగానూ ప్రయోజనకరం. స్థానిక కళాకారులు మట్టి విగ్రహాలను తయారు చేసి అమ్మడం వలన వారి జీవనోపాధికి మద్దతు లభిస్తుంది. ఈ విగ్రహాలను కొనుగోలు చేయడం ద్వారా మనం పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా, స్థానిక కళాకారులకు ఆర్థిక సహకారం అందించే అవకాశం మనకి దక్కుతుంది.**

పండుగల్లోకెల్లా వినాయక చవితి పండుగ సంబరమైంది. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ప్రజలు కలిసి మెలసి చవితి ఉత్సవాలను ఆనందంగా జరుపుకుంటారు. ఈనెల 27వ తేదీ నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అన్ని ప్రాంతాల్లో ఉత్సవాల ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. వినాయక చవితిని జరుపుకోవాలంటే ప్రధానంగా కావాల్సింది గణపయ్య విగ్రహం. అయితే చాలా మంది మార్కెట్లో సులువుగా దొరికే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పీఓపీ)తో తయారు చేసిన రంగురంగుల బొజ్జ గణపయ్యలను తెచ్చుకొని పూజిస్తారు. అయితే రసాయనాలతో తయారు చేసిన ఈ విగ్రహాల కంటే మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణానికి ఎంతో శ్రేయస్కరమని విద్యావంతులు చెబుతున్నారు. అలాగే సహజ సిద్ధంగా ప్రకృతిలో దొరికే ముడిసరుకుతో చేసే వినాయక ప్రతిమలనే పూజించాలని పురాణాలు కూడా చెబుతున్నాయి.

ఆకాశం నుంచి వాయువు, వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి నీరు ఏర్పడ్డాయి. నీటి నుంచి భూమి ఏర్పడింది. భూమి జడపదార్థం. నీరు ప్రాణాధార శక్తి. ఈ రెండు పదార్థాలు కలవటం వల్ల అంటే.. జడపదార్థమైన భూమి చైతన్యం కలిగిన నీళ్లతో చేరినప్పుడు ప్రాణశక్తి కలుగుతుంది. తద్వారా ఆహార పదార్థాలు, ఓషధులను మనకు అందిస్తుంది. ఈ విధంగా ప్రాణాధార, జడశక్తుల కలయికతో సృష్టి సాగుతున్నదని చెప్పడానికి సంకేతంగా గణపతి విగ్రహాన్ని మట్టి, నీరు కలిపి తయారుచేసి, ఆ మృణ్మయ మూర్తిని పూజించే విధానం ఏర్పడింది.

### గో గ్రీన్

***చాలా ఏండ్ల నుంచి ...గో గ్రీన్ గణేశ....క్యాంపెయిన్ నడుస్తోంది. అందుకు, ఈమధ్య మట్టి వినాయకుడిని పూజిస్తున్నారు. అలానే ఆ మట్టి గణపయ్యను ఉంచే పీఠాన్ని కూడా చక్కగా గ్రీన్‌తో నిరూపేయాలి. ఇనోడోర్ ప్లాంట్స్ తో గణపతి పీఠాన్ని చక్కగా తీర్చిదిద్దోచ్చు. ప్లేస్ ను బట్టి మెటల్ ప్లాంట్స్, చిన్న చిన్న మొక్కలతో డెకరేట్ చేయొచ్చు.***

### రసాయనాల కాలుష్యం

సహజసిద్ధమైన ప్రకృతి ఒడిలో రసాయనాల కాలుష్యం రోజురోజుకు ఎక్కువ అవుతుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్రమాదకర వాయువులతో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. వినాయక చవితి అంటే ప్రతీ ఇంటా బొజ్జ గణపయ్య ప్రతిమలు ప్రతిష్ఠించడం ఆనవాయితీ. పూర్వకాలంలో మట్టి విగ్రహాలనే ఎక్కువగా పూజించేవారు. ఆధునిక పోకడలు పెరిగిపోవడం, రంగులను చూసి ఆకర్షణకు గురవుతూ, ఆర్భాటాలకు వెళ్తూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారు. భవిష్యత్ తరాలను ఆలోచిస్తున్న పర్యావరణ వేత్తలు మట్టి విగ్రహాల ఆవశ్యకతను తెలియజేస్తూ, అటు తయారీదారులు, మరోవైపు ప్రజలను చైతన్య పరిచేవిధంగా ప్రయత్నిస్తున్నారు.



### మట్టితో మనిషికి విడదీయరాని బంధం

మట్టికి, మనిషికి విడదీయరాని బంధం ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే మానవ మనుగడ ప్రకృతితో ముడిపడి వుంది. ప్రకృతి ఆరాధనతో మొదలైన పూజలు ఇప్పుడు విగ్రహ ఆరాధన వరకు వచ్చాయి. సాధారణంగా మిగతా దేవతా మూర్తుల విగ్రహాలను కళాకారులు రాయితో మలుచుతారు. అయితే వినాయక చవితి ఉత్సవాల అనంతరం స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేయాల్సి వున్నందున కళాకారులు సులువుగా విగ్రహాలను తయారు చేసేందుకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్తో గణపయ్య విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇటీవల కాలంలో విగ్రహాల ఏర్పాటు సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. జిల్లాలో వేల సంఖ్యల్లో పెద్ద విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు సంభవించే ప్రమాదముందని విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు.

### యోగశాస్త్ర రహస్యాలు

మట్టి గణపతిని పూజించటంలో యోగశాస్త్ర రహస్యాలు కూడా ఉన్నాయి. మానవ శరీరంలో ఉండే షట్చక్రాల్లో మొదటిది మూలాధార చక్రం. ఇది వెన్నుపూస ప్రారంభంలో ఉంటుంది. యోగశాస్త్రం ప్రకారం మూలాధార చక్రానికి అధిష్ఠాన దేవత గణపతి. మూలాధారం పృథ్వీ తత్త్వం కలిగి ఉంటుంది. పృథ్వి అంటే భూమి. కాబట్టి, భూమికి సంకేతంగా మట్టితో విగ్రహం చేసి, మూలాధారానికి అధిదేవత అయిన గణపతిని అర్చించాలి. దీనివల్ల గణపతి అనుగ్రహం సత్వరమే కలుగుతుంది.

### కొంతలో కొంత మార్పు..

గతంలో కంటే ప్రస్తుతం కొంత మార్పు వచ్చిందనే చెప్పాలి. వినాయక చవితి సందర్భంగా ఇళ్లల్లో కొలువుదీర్చే గణపయ్యలను ముఖ్యంగా విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు మట్టితో చేసిన విగ్రహాలనే కొలువుదీర్చి పూజలు చేస్తున్నారు. అందువల్ల జిల్లాలో వివిధ ప్రాంతాల్లో కళాకారులు మట్టితో చిన్న విగ్రహాలను తయారు చేస్తున్నారు. ప్రస్తుతం వినాయక చవితి పండుగకు అతి తక్కువ సమయం ఉండటంతో వ్యాపారులు మట్టితో తయారు చేసిన విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. మట్టితో తయారు చేసే విగ్రహాలకు మంచి డిమాండ్ కూడా ఉంది. అయితే వీధుల్లో, గ్రామాల్లో ఏర్పాటు చేసే భారీ గణపయ్యలను కూడా మట్టితో చేసే విగ్రహాలనే ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

**వాల్ డెకరేషన్:** పండుగ అనగానే ఇంటినిపూలతో అలంకరిస్తారు. కానీ, ఈసారి కొంచెం డిఫరెంట్ గా పూలతో కాకుండా ఎక్కువ రోజులు ఉండేలా పెయింటింగ్స్, వాల్ ఫ్రేమ్స్ డెకరేట్ చేసుకోవచ్చు. మార్కెట్లో రకరకాల ఫ్రేమ్స్, హ్యాంగింగ్స్ దొరుకుతున్నాయి. వాటితో గోడలను అలంకరించుకుంటే బాగుంటుంది.

**చూడచక్కని పీట:** గణపయ్యను పెట్టేందుకుతీసుకునే పీట కలర్ ఫుల్ గా ఉండాలి. మంచి మంచి డిజైన్లు, రంగులతో పీటలు దొరుకుతున్నాయి. కాబట్టి వినాయకుడి విగ్రహం పెట్టే చోటు, గోడలకు ఉన్న రంగులను బట్టి పీటను సెలెక్ట్ చేసుకోవాలి. దాంతో పాటు దానిపైన వేసే మ్యాట్ కూడా కలర్ ఫుల్ గా ఉండాలి.


**పూలతో చక్కగా:** ఏ పండుగైనా. ..పూజైనా పూలు లేనిది పూర్తికాదు. వినాయకుడిని రకరకాల, రంగు రంగుల పూలతో అలంకరిస్తే భలే అందంగా ఉంటుంది. అందుకే, రంగు రంగుల పూలను సెలెక్ట్ చేసుకుంటే బాగుంటుంది. వాటితో చక్కటి మాలను అల్లి వినాయకుడికి వేయొచ్చు. పీఠాన్ని అలంకరించొచ్చు. ఇంటి ముందు, పూజగది, పీఠం ఎదుట పూలతో డిజైన్లు, ముగ్గులు వేయొచ్చు.

**లైట్లు, క్యాండిల్స్:** డెకరేషన్స్ అన్నింటికీ లైట్లు,క్యాండిల్స్ అదనపు హంగులు ఇస్తాయి. దానికోసం దీపాలు, క్యాండిల్స్, స్ట్రింగ్ లైట్స్ వాడొచ్చు. పూల ముగ్గును కూడా దీపాలతో అలంకరించొచ్చు.

**బి.వి. రమణ**
**94407 40015**



### ఇంట్లో గణేష్ విగ్రహాన్ని ఎలా తయారు చేయాలి?



మన ఇంట్లోనే మట్టి గణపతి విగ్రహాన్ని మట్టితో 5 నిమిషాల్లో ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.

గణపతిని ఎలా తయారు చేసుకోవాలో ఇక్కడ కొన్ని సాధారణ దశలు ఉన్నాయి. గణేష్ విగ్రహాన్ని తయారు చేయడానికి మీకు అవసరమైన పదార్థాలు తెలుసుకుందాం. సహజ బంకమట్టిని ఎంచుకోండి. కత్తి, చెక్క గరిటె, సరిపడ నీరు, సహజ రంగులు, కొన్ని చిన్న పెయింట్ బ్రష్లు, విగ్రహానికి డెకరేషన్ ఐటెమ్స్ వంటి వాటిని సిద్ధం చేసుకోవాలి.

1. ఎక్కడైతే విగ్రహాన్ని తయారు చేయాలి అనుకుంటున్నారో అక్కడ న్యూస్ పేపర్లతో పరచండి. తర్వాత బంకమట్టిని నునుపుగా చేసి.. దగ్గర్లో నీటిని ఓ గిన్నెలో ఉంచుకోండి.
2. విగ్రహం కోసం బంకమట్టిని చిన్న, గుండ్రని బేస్గా ఆకృతి చేయడం ద్వారా ప్రారంభించండి. ఇది గణేశుడి పాదాలుగా ఉపయోగపడుతుంది.
3. మొండెం తయారీ.. మొండెం కోసం కొంచెం పెద్ద, ఓవల్ క్లే బాల్ను ఆకృతి చేసి, దానిని బేస్కు అతికించండి. అంచులను సజావుగా కలపడానికి మీ వేళ్లు, గరిటెలాంటిని ఉపయోగించండి.
4. తల అవయవాల కోసం చిన్నని, గుండ్రని ఆకారాన్ని మట్టితో ఏర్పరుచుకొని.. దానికి మొండెం కలపాలి. చేతులు, కాళ్ల కోసం సన్నని పొడవైన ఆకారాలను తయారు చేసి వాటిని అనుగుణంగా కలిపి అతికించండి.
5. కళ్లు, ముక్కు, నోరు స్పష్టంగా కనిపించే విధంగా రూపును గీయండి.
6. లోపాలను సరిచేయండి: మీ వేళ్లను నీటిలో ముంచి, విగ్రహంపై సున్నితంగా రుద్దండి. తద్వారా ఏవైనా ఎత్తు పల్లాలు, లోపాలు సరిచేసుకోవచ్చు.
7. దానిని ఆరనివ్వండి: మీ గణేష్ విగ్రహాన్ని కనీసం 24-48 గంటలు గాలిలో ఆరనివ్వండి. తదుపరి దశకు వెళ్లే ముందు అది పూర్తిగా పొడిగా ఉండేలా చూసుకోండి.
8. మీ విగ్రహం ఆరిన తర్వాత పెయింట్ చేయడానికి పోస్టర్ రంగులు లేదా సహజ వర్ణద్రవ్యాలను ఉపయోగించండి. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ వంటి సాంప్రదాయ రంగులకు వెళ్లండి లేదా మీ స్వంత రంగు పథకంతో సృజనాత్మకంగా విగ్రహాన్ని మార్చండి.
9. అలంకరణ: మీరు కోరుకుంటే మీ విగ్రహం అందాన్ని పెంచడానికి మీరు పూసలు, సీక్విన్స్ లేదా మెరుపు వంటి అలంకార వస్తువులను అతికించవచ్చు. దీంతో వినాయకుని విగ్రహం రెడీ అయినట్టే.
10. మీరు తయారు చేసిన విగ్రహాన్ని పూజించి.. పిండి వంటలు, పువ్వులు, మిఠాయిలు పెట్టి గణేశుడిని భక్తి శ్రద్ధలతో పూజించండి.
11. నవరాత్రుల పూజలందుకున్న తర్వాత గణపయ్యను ఊరేగింపుగా తీసుకెళ్తూ.. మన ఊర్లలోని నీటి వనరులు లేదా ఓ బకెట్ నీటిలో పర్యావరణ అనుకూల పద్ధతిలో నిమజ్జనం చేయండి.

**గణేష్ విగ్రహ తయారీ చిట్కాలు:**

మీరు మొదటిసారి గణేష్ విగ్రహాన్ని తయారు చేస్తుంటే, సింపుల్ డిజైన్తో ప్రారంభించడం మంచిది.

ప్రారంభించడానికి మీకు సహాయపడటానికి మీరు ఆన్లైన్లో అనేక టెంప్లేట్లు, శాంపిల్ వీడియోలు చూడండి.

కొంచెం తెలివి ఉపయోగిస్తే.. వినాయకుని విగ్రహం ఎంతో అందంగా తయారవుతుంది.



### మట్టి విగ్రహాలతో కలిగే ప్రయోజనాలు ఇవీ

? సహజ సిద్ధంగా లభించే బంకమట్టితో చేసే విగ్రహాలు త్వరగా నీటిలో కరిగిపోతాయి.
మట్టి విగ్రహాలను నిమజ్జనం చేసినా నీటి వనరులకు ఎలాంటి నష్టంఉండదు.
కాలుష్యానికి ఎలాంటి హాని చేయదు. అందువల్ల స్వచ్ఛమైన గాలి, వాతావరణాన్ని ఆస్వాదించవచ్చు.

### రసాయన విగ్రహాల వల్ల కలిగే అనర్థాలు

? ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారు చేసే విగ్రహాలు త్వరగా నీటిలో కరగవు. ఈ విగ్రహాల్లో జిప్సం, మెగ్నీషియం, పాదరసం, సీసం, కాడ్మియం, కార్బన్ వంటి అవశేషాలు ఉంటాయి.
ఇలాంటి విగ్రహాలు నీటిని కలుషితం చేస్తాయి. ఈ నీటిని తాగితే జీర్ణకోశవ్యాధులు సంక్రమిస్తాయి.
నీటిలో ఉండే చేపలు వంటి జీవరాసులు కూడా రోగాల బారిన పడతాయి.
రసాయనాలు కలిసిన నీటి మూలంగా శరీరంలో నరాలపై ప్రభావం చూపికేన్సర్ వ్యాధికి దారితీస్తుంది. అలాగే చర్మవ్యాధులు సోకుతాయి.
రసాయనిక రంగులు కలిసిన నీరు పంట పొలాలకు చేరితే దిగుబడులు తగ్గిపోతాయి. అలాగే ఆహార ఉత్పత్తులను కలుషితం చేస్తుంది. అందుకే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు వద్దు.. మట్టి గణపతే ముద్దు

# 16మ్యాచ్‌ల్లోనే 100వికెట్లు

## 129ఏళ్లుగా ఎవ్వరూ బద్దలు కొట్టలేని రికార్డ్



క్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుత రికార్డులు నమోదయ్యాయి. కానీ వాటిలో కొన్ని మాత్రం ఎప్పటికీ చెరిగిపోని విధంగా ఉంటాయి. ప్రస్తుత రోజుల్లో బలమైన ఫిట్‌నెస్, ఆధునిక టెక్నాలజీ, ఫ్లాట్ పిచ్‌లు ఉన్నా కూడా చెరగని పాత రికార్డులు కొన్ని ఉన్నాయి. అటువంటి అన్‌బ్రేకబుల్ రికార్డులలో ఒకటి కేవలం 16 మ్యాచ్‌ల్లోనే 100 వికెట్లు తీసిన బౌలర్. ఈ రికార్డ్ 129 ఏళ్ల క్రితం నమోదైంది. ఇప్పటికీ అది ఎవరి చేతిలోనూ బ్రేక్ కాలేదు. అప్పట్లో క్రికెట్ ఇంకా అభివృద్ధి దశలో ఉంది. పిచ్‌లు కూడా ఈ రోజుల్లోలాగా బ్యాటర్కు అనుకూలంగా కాకుండా, బౌలర్లకు సహకరించేలా ఉండేవి. కానీ ఆ కాలంలోనూ ఒక బౌలర్ తన బౌలింగ్ తో రికార్డులు బ్లాస్ట్ చేశాడు. ఎవరు ఎదురైనా ఆయన బంతిని ఆడటం అసాధ్యమని అప్పటి బ్యాటర్స్ చెప్పేవారు.

అంతే కాకుండా స్వింగ్, స్పీడ్, అక్యూరసీ.. అంటూ ప్రత్యర్థి జట్టుకి ఊపిరి సలపనివ్వకుండా చేసేవారు. పిచ్ పరిస్థితులు ఎలా ఉన్నా, సూర్యుడు మండిపోతున్నా, చలికాలమా అన్నది పెద్దగా ప్రభావం చూపేది కాదు. ఒకసారి అతని చేతికి బంతి వస్తే వికెట్లు కూలిపోవడం ఖాయం. ముఖ్యంగా ఆ కాలంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి జట్లను వరుసగా దెబ్బతీయడం అతని బౌలింగ్ ప్రత్యేకత. ఇక అతను ఎవరు అనే వివరాల్లోకి వెళితే

**జార్జ్ లోహ్మాన్ :** ఈ రికార్డును సాధించిన ఆటగాడు ఇంగ్లాండ్ లెజెండరీ ఫాస్ట్ బౌలర్ జార్జ్ లోహ్మాన్. అతను 19వ శతాబ్దంలోనే అత్యంత పవర్ఫుల్ బౌలర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆ కాలంలో ప్రధానంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లతో టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన లోహ్మాన్ తన స్వింగ్, అద్భుతమైన అక్యూరసీతో ఎదుటి బ్యాట్స్‌మెన్‌కు చుక్కలు చూపించేవారు. 1896లో లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆడిన తన చివరి మ్యాచ్ వరకు అతని ఆటలో అదుపు తప్పకుండా బౌలింగ్ చేశారు. జట్టులో ఎవరు ఎలా ఉన్నా అతను మాత్రం పట్టు కోల్పోకుండా గెలిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జట్టు ఓడిపోయే పరిస్థితిలో కూడా తన బౌలింగ్ తో ఒక్కసారిగా మ్యాచ్ ను మలుపు తిప్పేవాడు.

**కేవలం 16 మ్యాచ్‌ల్లోనే 100 వికెట్లు**

జార్జ్ లోహ్మాన్ టెస్ట్ కెరీర్ మొత్తం 18 మ్యాచ్‌లే ఆడారు. కానీ ఆ తక్కువ కాలంలోనే 100 వికెట్లను కేవలం 16వ మ్యాచ్‌కే చేరుకున్నారు. ఆయన బౌలింగ్ రికార్డులు వింటే ఇప్పటికీ ఆశ్చర్యం కలుగుతుంది. 18 టెస్టుల్లో 112 వికెట్లు పడగొట్టారు. ఆయన ఎకనామీ రేట్ 1.88 మాత్రమే. అంటే ప్రతి ఓవర్‌లో రెండుకంటే తక్కువ పరుగులు మాత్రమే ఇచ్చేవారు. అంతే కాకుండా 9 సార్లు ఫైవ్ వికెట్ హాల్, 5 సార్లు టెన్ వికెట్ హాల్ అందుకున్నారు.

**బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్ :** అతడి కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ బౌలింగ్ 9/28. అంటే ఒక ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కేవలం 28 పరుగులకు తీసేశారు. ఇక ఒక టెస్ట్ మ్యాచ్‌లో బెస్ట్ ఫిగర్స్ 15/45. అంటే రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 15 వికెట్లు తీశారు. ఇవి నిజంగా పవర్ఫుల్ రికార్డులు. బ్యాటర్స్ ఎలాంటి పిచ్‌లోనైనా అతని బంతిని ఎదుర్కొలేకపోయారు

**129 ఏళ్లుగా అన్‌బ్రేకబుల్ రికార్డ్**

1896లో నమోదు అయిన ఈ రికార్డు నేటికీ చెరిగిపోలేదు. ఆధునిక యుగంలో బౌలర్లు ఎక్కువ ఫిట్‌గా ఉన్నా, టెక్నీకల్ గా శిక్షణ పొందినా, ఫ్లాట్ పిచ్‌లు, బ్యాట్స్‌మెన్ ప్రాధాన్యం కారణంగా ఇలాంటి రికార్డు అందుకోలేకపోతున్నారు. ఇప్పటివరకు ఎవ్వరూ 16 మ్యాచ్‌ల్లో 100 వికెట్ల రికార్డ్ ను చేరుకోలేకపోయారు. అందుకే ఇది క్రికెట్ చరిత్రలో అన్‌బ్రేకబుల్ రికార్డుగా నిలిచిపోయింది.

# సౌరభ్ గంగూలీకి ప్రమోషన్!

### హెడ్ కోచ్గా 'దాదా'కు అవకాశం



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ20 జట్టు ప్రిటోరియా క్యాపిటల్స్కు ప్రధాన కోచ్గా నియమితులయ్యారు. 2026 సీజన్కు ముందు ఆయనను హెడ్ కోచ్గా నియమించింది యాజమాన్యం. ఇన్నాళ్లు ప్రిటోరియా క్యాపిటల్స్కు ప్రధాన కోచ్గా ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ జొనాథన్ ట్రాట్ ఉన్నారు. అయితే ఆయన శనివారం హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో బీసీసీఐ మాజీ చీఫ్ గంగూలీని ఆ జట్టు హెడ్ కోచ్గా నియమిస్తూ సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ నిర్ణయం తీసుకుంది. "ప్రిటోరియా క్యాపిటల్స్ శిబిరానికి రాజకీర్తిని తీసుకురావడానికి ప్రిన్స్ సిద్ధంగా ఉన్నారు. సౌరవ్ గంగూలీని మా కొత్త ప్రధాన కోచ్గా ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము" అని సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ తన ఇన్స్టాగ్రామ్లో పోస్టు పెట్టింది.

**ఇదే ఫస్ట్ టైమ్ :** ఓ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్గా వ్యవహరించడం గంగూలీకి ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2018 నుంచి 2019 మధ్య గంగూలీ ఐపీఎల్ జట్టు దిల్లీ క్యాపిటల్స్కు డైరెక్టర్గా ఉన్నారు. బీసీసీఐ అధ్యక్షుడైన తరువాత, ఆ డైరెక్టర్ పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి దిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అయిన జేఎస్డబ్ల్యూ స్పోర్ట్స్ యాజమాన్యంలోనే ప్రిటోరియా క్యాపిటల్స్ కూడా ఉంది. గతేడాది గంగూలీ జేఎస్డబ్ల్యూ క్రికెడ్ డైరెక్టర్గా నియమితులయ్యారు.

**జట్టును గంగూలీ విజయపథంలోకి తీసుకుర్గలరా?** :ఎస్ఏ20- 2025 సీజన్కు ముందు ట్రాట్ను ప్రిటోరియా క్యాపిటల్స్ ప్రధాన కోచ్గా నియమించారు. అయితే ఆ సీజన్లో ఆడిన 10 గ్రూప్ మ్యాచుల్లో 8 మ్యాచులు ఓడిపోయి, నాకౌట్కు చేరుకోలేకపోయింది. ఆరు జట్ల టీ20 లీగ్ పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఆయన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 'జొనాథన్ ట్రాట్ మీ నాయకత్వం, జట్టు పట్ల అచంచలమైన మీ అంకితభావానికి ఎప్పటికీ కృతజ్ఞులం. మీ తదుపరి సాహసానికి బెస్ట్ విషెస్ చెబుతున్నాం' అని ప్రిటోరియా క్యాపిటల్స్ తన సోషల్ మీడియాలో రాసింది. దీంతో ఆయన స్థానంలో బంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీని తీసుకున్నారు. మరి ఆ జట్టును సౌరవ్ విజయపథంలోకి తీసుకురాగలరా అనేది చూడాలి.

**గ్రేట్ కెప్టెన్ :** టీమ్ఇండియా ఆటగాడిగా, కెప్టెన్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో చెరగని ముద్ర సౌరభ్ గంగూలీ సొంతం. తన 16 ఏళ్ల కెరీర్లో వేసిన గంగూలీ జట్టుకు ఎన్నో విజయాలు అందించారు. కష్ట కాలంలో ఉన్న సమయంలో కెప్టెన్సీ చేపట్టి జట్టు గతినే మార్చేశారు. కెప్టెన్ గా జట్టును అద్భుతంగా నడిపించడంతోపాటు అనేక విజయాలు అందించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా భారత జట్టుకు సేవలందించారు. ఇప్పుడు మొదటిసారిగా ఓ జట్టుకు హెడ్ కోచ్గా బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌లో ఎన్నోసార్లు హాఫ్ సెంచరీలు (80లు, 70లు) చేశాక, వాటిని సెంచరీలుగా మార్చలేకపోయిన అనుభవాన్ని పంచుకున్నారు. కొన్ని సందర్భాల్లో 80-90ల్లో విఫలమైన ఇన్నింగ్స్ ఉన్నాయని, వాటిని సరైన సెంచరీలుగా మలిస్తే 50 సెంచరీల మైలురాయిని దాటేవాడినని అన్నారు. ఇంటర్నేషనల్ క్రికెట్లో 38 అద్భుతమైన సెంచరీలు సాధించినప్పటికీ, ఏదో తెలియని లోటు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికీ తనకు తన పాత ఇన్నింగ్స్ చూడడమంటే చాలా ఇష్టమని చెప్పారు.

# టీమిండియాకు కొత్త స్పాన్సర్




ప్రమోషన్ బిల్లు రెగ్యులేషన్ ఆఫ్ ఆన్ లైన్ గేమింగ్ బిల్లు 2025 అమలులోకి వచ్చిన నేపథ్యంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తమ జట్లకు జెర్సీ స్పాన్సర్ గా ఉన్న ప్రధాన గేమింగ్ ప్లాట్ ఫామ్ డ్రీమ్ 11తో ఒప్పందాన్ని ఉన్నపళంగా రద్దు చేసుకుంది. దీంతో ప్రస్తుతానికి భారత క్రికెట్ జట్ల జెర్సీలకు అధికారిక స్పాన్సర్ లేకుండా పోయారు. త్వరలో ప్రారంభం కానున్న ఆసియా కప్ లో కూడా టీమిండియా జెర్సీ స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగవచ్చు. ఈలోపు కొత్త జెర్సీ స్పాన్సర్ దొరికితే వారి లోగోతో ఉన్న జెర్సీలతో టీమిండియా ఆటగాళ్లు బరిలోకి దిగుతారు. డ్రీమ్ 11 స్థానంలో టీమిండియా జెర్సీని స్పాన్సర్ చేసేందుకు టొయోటా మోటార్ కార్పొరేషన్ ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**టొయోటాతో ఒప్పందం..** మరోవైపు టొయోటాతో పాటు ఓ ఫిన్ టెక్ స్టార్టప్, టాటా గ్రూప్, రిలియన్స్, అదానీ గ్రూప్ వంటి సంస్థలు కూడా బీసీసీఐకి తమ ఆసక్తిని తెలిపాయని సమాచారం. జెర్సీ స్పాన్సర్ షిప్ ను అధికారిక టెండర్ ప్రక్రియ ద్వారా నిర్ణయిస్తారు. ఇది ఇంకా ప్రారంభం కాలేదు. బీసీసీఐ త్వరలో కొత్త స్పాన్సర్ కోసం టెండర్లను ఆహ్వానించింది. ఇక 2023లో రూ.358 కోట్లతో మూడేళ్ల కాలానికి బీసీసీఐతో డ్రీమ్ 11 ఒప్పందం కుదుర్చుకుంది. ఎడ్ -టెక్ దిగ్గజం బైజూస్ స్థానాన్ని డ్రీమ్ 11 భర్తీ చేసింది. తాజాగా భారత ప్రభుత్వం నిర్ణయంతో డ్రీమ్ 11 బీసీసీఐ అగ్రిమెంట్ మధ్యలోనే రద్దు అయింది. మరోవైపు సోషల్ మీడియాలో విమల్ పాన్ మసాలా ఫొటోలు కూడా దర్శనమివ్వడంతో అసలు ఇంతకు టీమిండియా స్పాన్సర్ షిప్ ఉందా..? లేదా..? అనే కామెంట్స్ చేస్తున్నారు.

విమల్ పాన్ మసాలా టీమిండియా కి 2028 వరకు స్పాన్సర్ వ్యవహరించనున్నట్టు సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ కావడం విశేషం. మరోవైపు డ్రీమ్ 11తో స్పాన్సర్ షిప్ ఒప్పందం రద్దు చేసుకున్నట్టు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా వెల్లడించారు."ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్ లైన్ గేమింగ్ చట్టం అమలులోకి వచ్చాక డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు చేసుకున్నాం. ఇకపై భవిష్యత్ లో అలాంటి సంస్థలతో బీసీసీఐ ఎలాంటి ఒప్పందాలు చేసుకోదు" అని స్పష్టం చేశారు. దీంతో ఆసియా కప్ లో టీమిండియా మెయిన్ స్పాన్సర్ లేకుండానే ఆడే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక తరుణంలోనే విమల్ పాన్ మసాలా టీమిండియా కి స్పాన్సర్ గా వ్యవహరించనున్నట్టు సోషల్ మీడియాలో రూమర్స్ వినిపించడం విశేషం.మరోవైపు ఆసియా కప్ ముందు భారత జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలిందని వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఈసారి ఆసియా కప్ టోర్నీలో భారత జట్టు ఆటగాళ్లు ఎలాంటి జెర్సీ స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనున్నట్టు తెలుస్తోంది

## 2వ సౌత్ జోన్ టైటిల్ విజేతలుగా
# మహిపాల్ సింగ్ - సుమతి నల్లబింటూ




హైదరాబాద్ 2వ సౌత్ జోన్ టెన్ ఫిన్ బౌలింగ్ టోర్న మెంట్ లో మహిపాల్ సింగ్ (తమిళనాడు), సుమతి నల్లబంటు (ఆంధ్రప్రదేశ్) అద్భుత ప్రదర్శ నలతో టైటిళ్లు గెలుచుకున్నారు

ఈ టోర్న మింట్ ను టెన్ పిన్ బౌలింగ్ అసోసియేషన్ (తెలంగాణ) ఆధ్వర్యం లో గేమ్ ఎక్స్ ట్రీమ్ బౌలింగ్ సెంటర్, హైదరాబాద్ లో నిర్వహించారు. పురుషుల విభాగం ఫైనల్ లో టాప్ సీడ్ మహిపాల్ సింగ్ తన సహచరుడు, 7వ సీడ్ గణేష్ ఎన్పి (తమిళనాడు)ను 2 గేమ్ లో సమిష్టి పిన్ ఫాల్ ఆధారంగా 52 పిన్ ల తేడాతో (405ు353) ఓడించి టైటిల్ గెలుచుకున్నాడు. సెమీ ఫైనల్ లో గణేష్ ఎన్‌టి (387) లలిత్ కుమార్ జి (తెలంగాణ) (347), 2వ సీడ్ కిషన్ ఆర్ (కర్ణాటక) (323) పై విజయం సాధించి ఫైనల్ కు చేరుకున్నారు..

మహిళల విభాగం ఫైనల్ లో

నేషనల్ చాంపియన్ సుమతి నల్లబంటు (ఆంధ్రప్రదేశ్ ) కఠిన పోరులో కేవలం 3 పిన్ ల తేడాతో విజయం సాధించారు. ఆమె 298 పిన్లతో హితాషా సిసోడియా(కర్ణాటక) (295), సబీనా అథికా (తమిళనాడు) (280) పై గెలచి టైటిల్ కైవసం చేసుకున్నా రు.

వారం పాటు జరిగిన టోర్న మెంట్ లో 5 రాష్ట్రాల నుంచి (ఆంధ్రప్రదేశ్, కర్నాటక , కేరళ, తమిళనాడు, తెలంగాణ) 94మింది బౌలర్లు (82 మంది పురుషులు, 12 మంది మహిళలు) పాల్గొన్నారు. ప్రత్యేక అతిథి బయోఫోర్ ఇండియాఫార్మా స్యుటికల్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ జగదీష్ బాబు రంగిశెట్టి విజేతల కు బహుమతులు అందజేశారు.

ప్రత్యేక బహుమతులు

6 గేమ్ లలో గరిష్ఠ పిన్ ఫా ల్ (పురుషులు): కిషన్ ఆర్ (కర్నాటక) %- 1220


18 గేమ్ లలో గరిష్ఠ పిన్ ఫా ల్ (పురుషులు): మహిపాల్ సింగ్ (తమిళనాడు) %- 3586

12 గేమ్ లలో గరిష్ఠ పిన్ ఫా ల్ (మహిళలు): సుమతి నల్ల బంటు (ఆంధ్రప్రదేశ్) 2124

# రిటైర్మెంట్ పై డేన్ వాన్ నీకెర్క్ యూటర్న్

**దేశం కోసం ఆడటం ఎంతగానో మిస్ అయ్యా - కొత్త శక్తి, ఏకాగ్రతతో తిరిగి వస్తున్నాను**

**దక్షిణాఫ్రికా సన్నాహక శిబిరంలో డేన్ వాన్ నీకెర్క్**




అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలకడం, ఆ తర్వాత కొద్ది రోజులకే యూటర్న్ తీసుకోవడం ఇటీవల సర్వసాధారణం అయింది. షాహిద్ అఫ్రిది, ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్, మహమ్మద్ ఆమీర్, బెన్ స్టోక్స్, తమీమ్ ఇక్బాల్, మొయిన్ అలీ.. లాంటి వారు రిటైర్మెంట్ నుంచి యూటర్న్ తీసుకున్నారు. తాజాగా ఈ జాబితాలో దక్షిణాఫ్రికా మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ డేన్వాన్ నీకెర్క్ చేరారు. తాజాగా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా ఓ ప్రకటన చేశారు.

'నేను రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నందుకు సంతోషంగా ఉంది. దేశం కోసం ఆడటం నేను ఎంతగానో మిస్ అయ్యాను. ఇప్పుడు నేను ఆట పట్ల పూర్తి అంకితభావంతో ఉన్నాను. మరలా మైదానంలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను. నా రిటైర్మెంట్ నిర్ణయం పట్ల క్రికెట్ దక్షిణాఫ్రికాకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నా. అంతర్జాతీయ వేదికపై నా ప్రతిభను మళ్లీ ప్రదర్శించే అవకాశం లభించినందుకు నేను కృతజ్ఞురాలిని. దక్షిణాఫ్రికా జట్టు, మహిళల క్రికెట్ స్థాయి నిరంతరం పెరుగుతోంది. నేను కష్టపడడానికి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాను. కొత్త శక్తి, ఏకాగ్రతతో తిరిగి వస్తున్నాను. నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని డేన్వాన్ నీకెర్క్ ఇన్స్టాగ్రామ్లో రాసుకొచ్చారు.

డేన్వాన్ నీకెర్క్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ను సెప్టెంబర్ 2021లో ఆడారు. చీలమండ గాయం కారణంగా 2022 ప్రపంచకప్లో ఆడలేదు. ఫిట్నెస్ లేకపోవడం, గాయాల బారిన పడుతుండటంతో సెలెక్టర్లు ఆమెను మెగా టోర్నీకి ఎంపిక చేయలేదు. దాంతో 2023లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చారు. రిటైర్మెంట్ విషయంలో తొందరపడ్డానని తెలుసుకున్న డేన్వాన్.. యూటర్న్ తీసుకున్నారు. బోర్డుకు క్షమాపణలు కూడా చెప్పారు. వన్డే ప్రపంచకప్ 2025ను దృష్టిలో ఉంచుకొని సెలెక్టర్లు ఆమెకు 20 మంది బృందంలో అవకాశం ఇచ్చారు. దక్షిణాఫ్రికా సన్నాహక శిబిరంలో సత్తాచాటి.. పాకిస్థాన్తో మూడు వన్డేల సిరీస్కు ఎంపికై, ఆపై మెగా టోర్నీలో చోటు సంపాదించడమే లక్ష్యంగా ఉన్నారు. ప్రస్తుతం 32వ పడిలో ఉన్న డేన్వాన్.. దక్షిణాఫ్రికా మహిళల జట్టు తరపున 1 టెస్ట్, 107 వన్డేలు, 86 టీ20 మ్యాచ్లు ఆడారు.

**దక్షిణాఫ్రికా మహిళల ట్రైనింగ్ స్క్వాడ్:** అన్నెకె బాష్, తంజిమ్ బ్రిట్స్, నడినె డి క్లెర్క్, అన్నెరీ డెర్క్సెన్, లారా గుడ్‌ఆల్, అయంద హ్లుబీ, సినాలో జఫ్తా, అయబొంగ ఖాక, మసబత క్లాస్, సునే లుస్, ఎలింజ్ మరీ మార్క్స్, కరబొ మెసో, నాన్కులెల్కో మలబా, సేశ్నీ నాయుడు, లుయంద జుజా, తుమి సెఖుఖునె, నాండుమిసో షంగసే, మియనే స్మిత్, ఫయే టన్నిక్లిఫె, డానే వాన్ నీకెర్క్.

# రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడానికే ఈ టెస్ట్

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇటీవల క్రికెటర్ల ఫిట్‌నెస్ కోసం బ్రోంకో టెస్ట్ అనే కొత్త పద్ధతిని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా గాయాలతో బాధ పడుతున్న ఫాస్ట్ బౌలర్ల కోసం ఈ కొత్త ఫిట్‌నెస్ టెస్ట్‌ను తీసుకొచ్చారు. అయితే, దీనిపై భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఆశ్చర్యపరిచే వ్యాఖ్యలు చేశారు.: భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) ఇటీవల ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను పరీక్షించడానికి బ్రోంకో టెస్ట్ అనే కొత్త పద్ధతిని ప్రారంభించింది. ఈ కొత్త పరీక్ష పద్ధతి ముఖ్యంగా ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఫాస్ట్ బౌలర్ల కోసం తీసుకువచ్చింది. ఆటగాళ్ల ఫిట్‌నెస్, స్టామినాను మెరుగుపరచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. అయితే, ఈ కొత్త టెస్ట్ విధానం పై మాజీ భారత క్రికెటర్ మనోజ్ తివారీ ఒక సంచలన వ్యాఖ్య చేశారు. ఈ టెస్ట్ రోహిత్ శర్మను వన్డే క్రికెట్ నుంచి రిటైర్ అయ్యేలా చేయడానికే తీసుకువచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు.

క్రిక్ ట్రాకర్?తో మాట్లాడిన మనోజ్ తివారీ.. "అందరూ రోహిత్ శర్మను అత్యంత ఫిట్ క్రికెటర్లలో ఒకరిగా భావించరు, కానీ అతని ప్రదర్శన కారణంగా అతన్ని ఎవరూ బెంచ్‌పై కూర్చోబెట్టలేరు . విరాట్ కోహ్లిని 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్ నుంచి తప్పించడం కష్టం అని నేను అనుకుంటున్నాను. అయితే, రోహిత్ శర్మను వరల్డ్ కప్ ప్లాన్‌లో ఉంచుతారని నేను అనుకోవడం లేదు. భారత క్రికెట్‌లో జరుగుతున్న విషయాలను నేను చాలా దగ్గరగా గమనిస్తున్నాను. కొన్ని రోజుల క్రితం తీసుకువచ్చిన ఈ బ్రోంకో టెస్ట్, రోహిత్ శర్మ లేదా అతని లాంటి ఆటగాళ్లు తమ కెరీర్‌ను కొనసాగించకుండా చూడాలనే ఉద్దేశ్యంతోనే తీసుకువచ్చారని నేను భావిస్తున్నాను. రోహిత్ భవిష్యత్తులో జట్టులో ఉండకూడదని ఎవరో కోరుకుంటున్నారు. అందుకే బ్రోంకో టెస్ట్ తీసుకువచ్చారు" అని అన్నారు.మనోజ్ తివారీ బ్రోంకో టెస్ట్‌ను ఎవరు తీసుకువచ్చారో తనకు తెలియదని చెప్పారు. తన అభిప్రాయం ప్రకారం.. రోహిత్ శర్మ ఈ ఫిట్‌నెస్ టెస్ట్‌లో పాస్ కావడం చాలా కష్టం అని అన్నారు.

**ఏమిటి ఈ బ్రోంకో టెస్ట్?**

కొన్ని రోజులుగా బ్రోంకో టెస్ట్ అనే పదం బాగా వినిపిస్తోంది. ఇంతకీ ఈ బ్రోంకో టెస్ట్ అంటే ఏమిటి? బ్రోంకో టెస్ట్ అనేది పరిగెత్తడం ఆధారంగా ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను పరీక్షిస్తుంది. ఇది ఆటగాళ్ల స్టామినా, మానసిక బలం, హార్ట్ బీట్ ను కంట్రోల్ చేయడంలో సహాయపడుతుంది.

ఈ టెస్ట్‌లో 20 మీటర్లు, 40 మీటర్లు, 60 మీటర్ల శతల్ రన్‌లు ఉంటాయి. ఆటగాళ్లకు దీని మధ్య ఎలాంటి విరామం ఉండదు. ఇది యో-యో టెస్ట్‌కు భిన్నంగా ఉంటుంది. ఈ టెస్ట్‌లో ఆటగాళ్లు మొత్తం 1200 మీటర్ల దూరాన్ని 6 నిమిషాల్లో పూర్తి చేయాలి.



# 'సుందరకాండ' చూస్తున్నంతసేపు ఆడియన్స్ ముఖంలో నవ్వు



హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సుందరకాండ భైరవం కంటే ముందే స్టార్ట్ అయిందా?**

నిజానికి కం బ్యాక్ సుందరకాండతోనే చేయాలి. 2022 లోనే ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ స్టార్ట్ చేశాము. డైరెక్టర్ వెంకటేష్ ఈ ఐడియా చెప్పినప్పుడు కంగారు పడ్డాను. ఆడియన్స్ ఎలా తీసుకుంటారో అనిపించింది. ఐతే అదే సమయంలో వచ్చిన బ్రో డాడీ సినిమా ఒక విండో ఓపెన్ చేసింది. ఆక్వార్డ్‌గా ఉండే పాయింట్ అందంగా డీల్ చేసిన సినిమా అది. ఆ స్టైల్‌లో చేస్తే వర్క్ అవుతుందనిపించింది. వెంకటేష్ ఒక 30 సీన్స్ రాసుకుని వచ్చాడు. నాకు చాలా నచ్చాయి. అలా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాం. ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆడియన్స్ ఫేస్‌లో ఒక స్మైల్ ఉంటుంది. లైటర్ వెన్‌లో చాలా లైవ్లీగా మంచి ఫన్ తో ఉంటుంది.

**మీరు ఈ మధ్యకాలంలో కొన్ని సీరియస్ పాత్రలు చేశారు.. ఇప్పుడు మళ్లీ నవ్వించే ఒక క్యారెక్టర్ చేస్తున్నారు ఎలా అనిపిస్తోంది?**

డైరెక్టర్ వెంకటేష్ నాతో ఐదేళ్లుగా ట్రావెల్ అవుతున్నాడు. మేము ఈ సినిమా కోసం చాలా డిస్కస్ చేశాము. అవన్నీ కూడా మాకు చాలా హెల్ప్ అయ్యాయి. ఈ జనరేషన్‌కి ఇది చాలా కొత్త కథ. క్యారెక్టర్ లో కొత్త ఎగ్జిట్ ఉంది. ఈ క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేశాను. సుందరకాండ చాలా క్లీన్ ఫిలిం. సీన్స్ ట్రీట్మెంట్ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా. ఇందులో నా క్యారెక్టర్ కి కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. 30 దాటినా కూడా కావలసిన క్వాలిటీస్ ఉన్న అమ్మాయి కోసం వెతకడం అనేది చాలా ఇంట్రెస్టింగ్. కాంప్లికేటెడ్ క్యారెక్టర్. ఆ కాంప్లికేషన్ నుంచే ఫన్ క్రియేట్ అవుతుంది. ఈ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. ఈ సినిమా ఎలా ఉండబోతుందో నాకు డే వన్ నుంచి క్లారిటీ ఉంది. క్యారెక్టర్ ఆర్క్ లో ఉండి చేయడం అనేది డెఫినెట్‌గా వెరీ చాలెంజింగ్.

**ఇది ఏజ్ గ్యాప్ లవ్ స్టోరీ నా?**

ఈ ప్రేమ కథలో ఉన్న కాన్ఫ్లిక్ట్ ఇప్పుడే చెప్పలేను. ఇందులో హీరో కావలసిన ఫైవ్ క్వాలిటీస్ అనేవి చాలా పెక్యులర్. అవి మీరు స్క్రీన్ మీద చూడాలి. ఇందులో హీరో పడే సిచువేషన్ నుంచి సినిమా కామెడీ జనరేట్ అవుతుంది.

**డైరెక్టర్ వెంకటేష్ గురించి ?**

వెంకటేష్ ఏ కథ అయితే అనుకున్నాడో ఆ కథని అద్భుతంగా స్క్రీన్ మీద ట్రాన్స్లేట్ చేశాడు. యూనిక్ కథని రాసుకున్నాడు. తను చాలా సెన్సిబుల్ డైరెక్టర్.

**ఈ సినిమా ప్రొడక్షన్లో పార్ట్నర్ గా ఉన్నారు కదా.. మీ ఫ్రెండ్స్ చేస్తున్నారని జాయిన్ అయ్యారా?**

ఈ సినిమా నా ప్రొడక్షన్‌లోనే స్టార్ట్ చేశాను. సంతోష్ నా కజిన్. తను ఎప్పటి నుంచి ఒక మంచి ప్రాజెక్ట్ చేయాలనుకుంటున్నారు. ఈ ప్రాజెక్టుకు జాయిన్ అయ్యారు. గౌతమ్ రాకేష్.. వెంకీ చెప్పిన కథ నచ్చి జాయిన్ అయ్యారు. స్టోరీ కారణంగానే నలుగురం జాయిన్ అయ్యాం.

# 'ఘాటి' ఫుల్ ఆన్ కమర్షియల్ యాక్షన్ డ్రామా



క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపధ్యంలో నిర్మాత రాజీవ్ రెడ్డి విలేకరులు సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

ఘాటీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది ?

ఒక ఫిమేల్ సూపర్ స్టార్ తో కమర్షియల్ యాక్షన్ మూవీ చేయాలనేది మెయిన్ ఐడియా. కర్తవ్యం తర్వాత ఆ స్కేల్లో మళ్ళీ సినిమా రాలేదు. ఇప్పుడున్న స్టార్స్ లో అనుష్క గారికి అలాంటి స్టార్డం ఉంది. క్రిష్ గారు అనుష్క గారితో ఒక ప్రాజెక్టు చేయాలనుకున్నప్పుడు ఘాటి స్టార్ట్ అయింది. అరుకు, గాంజా బ్యాక్ డ్రాప్ లో ఒక కథ చేయాలనుకున్నాం. అయితే అది సినిమాగా చేయాలా వెబ్ సిరిస్ గా చేయాలని డిస్కషన్ వుండేది. ఫైనల్ గా అనుష్క గారితో సబ్జెక్టుని అనుకున్న తర్వాత మూవీ వర్క్ చేయడం మొదలుపెట్టాం.

ఈ సినిమాకి ఇన్స్పిరేషన్ ఉందా?

లేదండి. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్ స్టోరీ. దీనికి ఎలాంటి రియల్ లైఫ్ ఇన్స్పిరేషన్ లేదు. ఆంధ్ర ఒరిస్సా బోర్డర్స్ లో ఎక్కువగా షూట్ చేశాం. ఒరిస్సాలో షూట్ చేసినప్పుడు అక్కడ లోకల్ పీపుల్స్ చాలా సపోర్ట్ చేశారు.

విక్రమ్ ప్రభు గారి ఛాయిస్ ఎవరిది?

క్రిష్ గారేదే. తమిళ్ లో కూడా రిలీజ్ చేస్తున్నాం కాబట్టి అక్కడ కూడా ప్లస్ అవుతుంది. ఆయన అద్భుతంగా పెర్ఫాం చేశారు.

అనుష్కగారి క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?

టీజర్ ట్రైలర్ లో ఎంత ఇంటెన్సిటీ చూసారో సినిమాలో కూడా అంతే ఇంటెన్స్ గా ఉంటుంది. ఇది ఫుల్ యాక్షన్ సినిమా. క్రిష్ మార్క్ డ్రామా ఉంటుంది. అనుష్క గారి పెర్ఫార్మన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. ఒరిస్సాలో ఒక బార్డర్ ఏరియాలో మేము షూట్ చేశాము. షూట్ కి వెళ్ళేటప్పుడు దాదాపు వేలాదిజనం అనుష్క చూడ్డానికి వచ్చేవారు. క్రౌడ్ ని కంట్రోల్ చేయడానికి రెండు మూడుసార్లు లాఠీ చార్జ్ కూడా అయింది. అనుష్క గారికి దేశవ్యాప్తంగా ఆ స్థాయి ప్రేక్షకాదరణ ఉంది. ఘాటిలో విజువల్స్ అవుట్ స్టాండింగ్ గా ఉంటాయి. ఆడియన్స్ కి విజువల్ ట్రీట్ ఉంటుంది.

ఘాటికి పార్ట్ 2 వుందా?

ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు. ఆడియన్స్ అందరూ కలిసి పెద్ద హిట్ చేస్తే అప్పుడు పార్ట్ 2 ఆలోచిస్తాం. అయితే ఈ కథకి పార్ట్ 2 చేసే స్కోప్ ఉంది.

క్రిష్ అనుష్క కాంబినేషన్లో వచ్చిన వేదం చాలా పెద్ద హిట్. మరి ఆ అంచనాల్ని ఘాటి అందుకుంటుందా?

ఆ అంచనాలని అందుకోవాలని ఘాటిని తీసాం. కచ్చితంగా ఈ సినిమా దానికి రీచ్ అవుతుందనే నమ్మకం మాకుంది.

సినిమా ఫైనల్ అవుట్ చూసాక మీకు ఎలా అనిపించింది?

మేం చాలా హ్యాపీగా ఉన్నాము. మేము ఏదైతే అనుకున్నామో అది స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది.

# మెగా పక్కా ప్లానింగ్



మెగాస్టార్ చిరంజీవి. రీసెంట్‌గానే 70వ పుట్టిన రోజు జరుపుకున్నారు. ఈ ఏజ్‌లో కూడా ఆయన సిని మాలు చేస్తున్న స్పీడు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. అయితే భోళా శంకర్ సినిమాతో డిజాస్టర్ అందుకున్న మెగాస్టార్ ఆ తర్వాతి సినిమా కోసం చాలా గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. ఒక ఫ్లాప్ వచ్చిందని మరీ ఇంత లేటు చేస్తే ఎలా అని మెగా ఫ్యాన్స్ ఆ సమయంలో ఫీలయ్యారు కూడా. నెక్ట్స్ సమ్మర్ కు విశ్వంభర కానీ చిరూ ఆ గ్యాప్ ను మ్యానేజ్ చేస్తూ తర్వాత వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. ముందుగా వశిష్ట దర్శకత్వంలో విశ్వంభరను లైన్ లో పెట్టిన చిరంజీవి, ఆ సినిమాను ఆల్రెడీ పూర్తి చేశారు. ప్రస్తుతం విశ్వంభరకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. వాస్తవానికి ఇప్పటికే రావాల్సిన ఈ సిని మా వీఎఫ్ఎక్స్ వర్క్స్ ఆలస్యం అవడం వల్ల నెక్ట్స్ ఇయర్ సమ్మర్‌కు వాయిదా పడింది. సంక్రాంతికి మన శంకరవరప్రసాద్ విశ్వంభరను ఇప్పటికే ఫినిష్ చేసిన చిరూ ప్రస్తుతం అనిల్ రావిపూడితో మన శంకరవరప్రసాద్ సినిమాను చేస్తున్నారు. అనిల్‌తో షూటింగ్ అంటే ఎలా ఉంటుందో తెలిసిందే. షూటింగ్‌ను సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్‌లా పరిగెత్తిస్తారు. మరో నెలలో ఈ షూటింగ్‌లో వెంకటేష్ కూడా జాయినవు తారు. ఎట్టి పరిస్థితుల్లో 2026 సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయడం పక్కా. వచ్చే ఏడాది చిరూ నుంచి మూడు సినిమాలు సో జనవరి నుంచి చిరంజీవి ఎలాగూ ఫ్రీ అయిపోతారు కాబట్టి ఆ తర్వాత వెంటనే బాబీతో కలిసి మెగా 158ను సెట్స్ పైకి తీసుకెళ్తారు. గత ఆరేడు నెలలుగా బాబీ ఈ ప్రాజెక్టుపైనే వర్క్ చేస్తున్నారు. అంటే విశ్వంభర రిలీజ్ నాటికి దాదాపు బాబీ సినిమా పూర్తయ్యే దశకు వస్తుంది. ఈ లోపు ఎలాగో ప్యారడైజ్ రిలీజైపోయి శ్రీకాంత్ ఫ్రీ అవుతాడు కాబట్టి మెగా159 సెట్స్ పైకి తీసుకెళ్లొచ్చు.

# 'మదరాసి' పవర్ ఫుల్ ట్రైలర్

అమరన్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత శివకార్తికేయన్ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మదరాసి'తో రాబోతున్నారు. ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టైటిల్ టీజర్ రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'నీలాగే ఇతరులను ప్రేమించు. అందరూ నీ కుటుంబమే అనుకో. అదే అన్ని రిలీజియన్స్ అందరూ దేవుళ్ళు చెప్పేది' అనే హీరోయిన్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమౌతుంది. అక్కడి నుంచి కథ వేగంగా మలుపు తిరుగుతుంది. సిటీ వైపు ఆరు ట్రక్కుల్లో అక్రమంగా తయారు చేసిన గన్స్ బయలుదేరుతాయి. వీటిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలో దిగుతారు. అన్నింటికీ సెంట్రల్ పాయింట్‌గా వుండే శివకార్తికేయన్ పాత్ర అరుదైన మానసిక స్థితి కలిగిన వ్యక్తిగా పరిచయం కావడం, తన స్థితి ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీయడం క్యురియాసిటీని మరింత పెంచుతుంది. తన గర్ల్‌ఫ్రెండ్‌ని రక్షించడానికి జీవితాన్నే మార్చేసే నిర్ణయం తీసుకుంటాడు. ఏఆర్ మురుగదాస్ మాస్, ఎమోషన్ కలిపిన ఒక యూనిక్ కథని ప్రజెంట్ చేశారు. సుదీప్ ఎలమోన్ కెమెరా వర్క్ గ్రాండ్ విజువల్స్ అందించింది. అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ థ్రిల్ పెంచేస్తుంది. శ్రీలక్ష్మీ మూవీస్ ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా, థియేట్రికల్ ఫీల్ ఇస్తున్నాయి.



# డిఫరెంట్ కంటెంట్‌తో తెరకెక్కించిన 'త్రిబాణధారి బార్బరిక్'

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ మూవీలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ సినిమా ఆగస్ట్ 29న ఆడియెన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈ మేరకు నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..



'త్రిబాణధారి బార్బరిక్' ప్రయాణం ఎలా మొదలైంది?

నేను నా వ్యాపారాలతో బిజీగా ఉండేవాడిని. ఓ సారి ఈ కథను విన్నాను. మోహన్ గారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ముందుగా చిన్న బడ్జెట్‌తో మూవీని తీయాలని అనుకున్నాం. ఆ తరువాత మారుతి గారిని కలిశాను. తీస్తే సినిమా బాగా తీయండి.. లేదంటే లేదు అని ఆయన అన్నారు. దీంతో భారీ ఎత్తున ఈ మూవీని తీయాలని ఫిక్స్ అయ్యాను.

'త్రిబాణధారి బార్బరిక్' కథ ఎలా ఉంటుంది?

ఇది కొత్త రకమైన కథ. చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. మలయాళంలో తీసినట్టుగా చాలా సహజంగా తీశాం. తెలుగు ఆడియెన్స్‌కు కావాల్సిన కమర్షియల్ అంశాల్ని కూడా జోడించాం. ముందుగా ఈ కథను చిన్న స్థాయిలో తీయాలని అనుకున్నా కూడా కథ డిమాండ్ మేరకు భారీగా నిర్మించాం.

'త్రిబాణధారి బార్బరిక్' ప్రీమియర్లకు ఎలాంటి స్పందన వచ్చింది?

ఈ కథను మైథలాజికల్ జానర్‌ను యాడ్ చేసి చెప్పడమే కొత్తగా ఉంటుంది. వరంగల్, విజయవాడలో ప్రీమియర్లు వేశాం. అక్కడ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమాను చూసిన వారిలో చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్నారు. మూవీ అద్భుతంగా ఉందని అందరూ పొగిడారు. మాకు అదే చాలా సంతృప్తినిచ్చింది.

టెక్నికల్ పరంగా 'త్రిబాణధారి బార్బరిక్' ఎలా ఉంటుంది?

ఆడియెన్స్ ప్రస్తుతం కొత్త కంటెంట్, డిఫరెంట్ కాన్సెప్ట్‌లనే ఆదరిస్తున్నారు. నేను ఈ ఇండస్ట్రీకి కొత్త. మాకు మారుతి గారు అండగా నిలిచారు. కథతో పాటు టెక్నికల్ పరంగానూ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో ఇన్ ఫ్యూజన్ బ్యాండ్‌ను తీసుకొచ్చాం. వారు ఇచ్చిన పాటలు, ఆర్ఆర్ అద్భుతంగా వచ్చింది. కెమెరామెన్ కుశేందర్ రమేష్ రెడ్డి గారి విజువల్స్ వర్క్ అందరినీ ఆకట్టుకుంటుంది.

# 'కన్యా కుమారి' బ్యూటీఫుల్ స్క్రీన్ ప్లే -నిర్మాత బన్నీవాసు

ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ.. డైరెక్టర్ సృజన్ ఈ సినిమా చూడమని చాలా



రోజులుగా అడిగారు. తర్వాత మధు శాలిని గారు ఈ సినిమా గురించి చెప్పారు. మధు శాలిని గారు సినిమాలో సంపాదించి మళ్లీ సినిమాల్లోనే ఇన్వెస్ట్ చేయడం అనేది చాలా గొప్ప విషయం. కచ్చితంగా ఇలాంటి ఒక మంచి టీం కి సపోర్ట్ చేయాలని అనిపించింది. ఈ సినిమా చూశాను. చాలా హానెస్ట్ సినిమా. మంచి స్క్రీన్ ప్లే తో లైటర్ వెయిన్ ట్రీట్మెంట్ తో డైరెక్టర్ గారు చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పంట పొలాలతో ఒక ప్రేమ కథని ముడి పెడుతూ చెప్పడం అనేది నాకు చాలా నచ్చింది. సినిమా స్క్రీన్ ప్లే చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. గీత్ సైని చాలా అద్భుతంగా నటించింది. తన క్యారెక్టర్ గుర్తుండిపోతుంది. గీత్ సైని, శ్రీచరణ్ చాలా క్యూట్ గా కనిపించారు. ఈ మధ్యకాలంలో నేను చూసిన బెస్ట్ పెయిర్ ఇది. ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి థియేటర్లో రిలీజ్ చేస్తానని చెప్పడానికి మెయిన్ రీజన్ ఈ సినిమా నాకు చాలా నచ్చింది. చాలా హార్డ్ వర్క్ తో చేసిన సినిమా. సృజన్ ఈ సినిమా కోసం చాలా ఇన్వెస్ట్ చేశారు. ఇలాంటి సినిమాని సపోర్ట్ చేస్తున్న మధుగారికి థాంక్యూ. చాలా ఈ సినిమా నాకు నచ్చింది. ఇంత మంచి సినిమాకి హెల్ప్ చేయాలని సపోర్ట్ చేయాలని ముందుకు వచ్చాను. గత నాలుగు రోజులుగా ఈ సినిమాకి ఈ సినిమాని చూసి నాకు చాలా మంది ఫిలిం మేకర్స్ చాలా బాగుందని చెప్తున్నారు. వారందరికీ థాంక్యూ.

# "కపుల్ ఫ్రెండ్లీ" లిరికల్ సాంగ్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ గా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెరకెక్కుతోంది. త్వరలో ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా నుంచి 'నాలో నేను' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ ఆదిత్య రవీంద్రన్ కొత్త స్టైల్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించగా..సంజిత్ హెగ్డే పాడారు. 'నాలో నేను' పాట ఎలా ఉందో చూస్తే - నాలో నేను, తనలో తాను, కలిసే ఉన్నాం విడిగా, కాలమా కాలమా ఈవేళని తెల్లవారి నీకమ్మా, దూరమా దూరమా రెప్పపాటులో మాయమై పోమ్మా, ఇందాక చేరుకుంది ఇందుకేనా, ఇంతేనా కాలమంతా మౌనమేనా..అంటూ మెలొడియస్ గా సాగుతుందీ పాట.



# "1990'S" ట్రైలర్, సాంగ్స్ లాంచ్

అరుణ్ రాయదుర్గం, రాణి వరదా హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా "1990'S". ఈ చిత్రాన్ని మనసు మల్లిగే బ్యానర్ పై చంద్రశేఖర్.బి.ఎస్. నిర్మిస్తున్నారు. నందకుమార్. సి.ఎం. దర్శకత్వం వహిస్తున్నారు. 1990'%ూ% సినిమా త్వరలో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్, సాంగ్స్ లాంఛ్ ఈవెంట్ ను డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ చేతుల మీదుగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ చంద్రశేఖర్ బి.ఎస్. మాట్లాడుతూ - సినిమా అంటే లెక్కలు వేసుకుని చేస్తారు. కానీ మేము 1990'%ూ% చిత్రాన్ని లెక్కలు వేసుకుని చేయలేదు. ఒక ప్యాషన్ తో చేశాం. ప్యాషనేట్ టీమ్ ఈ సినిమాకు పనిచేసింది. నేను తెలుగువాడినే. ఐటీ రంగంలో కర్ణాటకలో సెటిల్ అయ్యాను. 1990'%ూ% సినిమా చాలా రూటెడ్ గా ఉంటుంది. మన మూలాలు కలిగిన కథా కథనాలతో సాగుతుంది. తెలంగాణతో పాటు శ్రీరంగపట్నం, మైసూర్ లో షూటింగ్ చేశాం. కంటెంట్ ఉన్న మూవీస్ కు ఆదరణ దక్కుతున్న ట్రెండ్ చూస్తున్నాం. మేమూ 1990'%ూ% చిత్రంలో అలాంటి మంచి కంటెంట్ తో వస్తున్నాం. మీ అందరి ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు. డైరెక్టర్ నందకుమార్ సి.ఎం. మాట్లాడుతూ - మా మూవీ ట్రైలర్, సాంగ్స్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన పెద్దలు అందరికీ థ్యాంక్స్. సినిమా బాగుంటే



తప్పకుండా తెలుగు ఆడియెన్స్ ఆదరిస్తారనే నమ్మకంతోనే 1990'%ూ% చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. మీరు సపోర్ట్ చేస్తేనే కొత్త వాళ్లమైన మేము ఇండస్ట్రీలో నిలబడగలం. మా మూవీ ట్రైలర్, సాంగ్స్ మిమ్మల్ని ఆకట్టుకున్నాయని ఆశిస్తున్నాం. అలాగే సినిమా కూడా కొత్త తరహాలో సాగుతూ మిమ్మల్ని మెప్పిస్తుంది. అన్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**